ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం
: fb.com/vaartha Digital
Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
10-4-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 68 పేజీలు: 12 వెల: 6.50

**విక్టరీ పెరేడ్‌కు రావాలని మోడీకి పుతిన్ ఆహ్వానం**

**బెంగాల్‌లో వక్ఫ్‌చట్టం అమలు చేయబోం: సిఎం మమత**

5లో

## మోడీ ఏదో రోజు దేశాన్ని అమ్మేస్తారు



### మతతత్వ విధానంతో నాడు వలసపాలకులు నేడు సంఘ్ పాలకులకు లబ్ది
### దేశసార్వభౌమాధికార సాధనకు రెండో స్వాతంత్ర్య ఉద్యమం చేపట్టాలి
### బ్యాలెట్‌తో ఎన్నికలు జరపాలి, గోల్‌మాల్ ఇవిఎంలు ఇక మనకొద్దు
### అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే

**హైదరాబాద్, ఏప్రిల్ 9,ప్రభాతవార్త:** దేశంలో కార్పొరేట్ సంస్థల గుత్తాధిపత్యంతో సామాన్యుల సంపద ధనికుల జేబుల్లోకి వెళ్ళుతుందని ఇలాగే కొనసాగితే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశాన్ని ఏదో ఒకరోజు అమ్మేస్తారని అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం గుజరాత్‌లోని సర్దార్ వల్ల భాయ్ పటేల్ నేషనల్ మెమోరియల్ వద్ద నిర్వహించిన సిడబ్ల్యుసి సమావేశంలో ఆయన పాల్గొని ప్రధానమంత్రి నరేంద్రమోడి విధానాలపై కాంగ్రెస్ అధ్యక్షుడు మలికార్జున్ ఖర్గే తీవ్రస్తాయిలో ధ్వజమెత్తారు. దేశంలోని సామాన్య ప్రజల సొమ్మును కొందరు సంపన్న స్నేహితులకు మోడీ ప్రభుత్వం దోచిపెడుతోందని ఆరోపించారు. ఏకఛత్రాధిపత్యంతో నడిచే వ్యాపార సామ్రాజ్యాలను నిర్మించి పేదలను మరింత పేదలుగా చేయిస్తున్నారని దుయ్యబట్టారు. దేశంలోని పలు ప్రభుత్వరంగ సంస్థలను నరేంద్రమోడీ ఇష్టారాజ్యంగా స్నేహితులకు కట్టబెట్టడాన్ని అందరూ కళ్లారా చూస్తున్నారని అన్నారు.
ఈ దేశాన్ని కుల్లగుత్తాగా అమ్మేసేరోజు మరెంతో దూరంలో లేదని ఆయన >>2

## పన్ను ఎగవేతకు ఎఐతో చెక్

### సొంత రాబడులు పెరిగితేనే రాష్ట్ర వృద్ధి
### ఆదాయశాఖల సమీక్షలో చంద్రబాబు



**విజయవాడ, ఏప్రిల్ 9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేలా సొంతంగా ఆదాయం పెంచుకునేలా పూర్తి స్థాయి కార్యచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. పన్నుల వసూళ్ల పెరిగేలా ఆదాయార్జన శాఖలన్నీ పనిచేయాలన్నారు. మరిన్ని ఆదాయ మార్గాలను వెతకడంతో పాటు, ఎక్కడ ఆదాయం తక్కువగా నమోదవుతుందో దానికి గల కారణాలను వెతికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. పన్నుల చెల్లింపుల దగ్గర నుంచి రశీదులు, నోటీసులు జారీ ప్రక్రియ అంతా ఆన్‌లైన్‌లో జరగాలని చెప్పారు. బుధవారం సచివాలయంలో ఆదాయార్జన శాఖల అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆర్థిక విధ్వంసం సృష్టించింది. ఫలితంగా మనం అధికారంలోకి వచ్చినప్పుడు తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని చూసాం, నిర్మాణాత్మకంగా అడుగులు వేస్తూ ఈ 10నెలల్లో ఆర్థిక పరిస్థితిని గాడిలో పెట్టామన్నారు. తల్లికి వందనం, రైతులకు పెట్టుబడిసాయం ఇతర సంక్షేమ పథకాల అమలుకు సిద్ధమవుతున్నామన్నారు. పాలన వ్యవస్థలో అనేక మార్పులు తీసుకుని వస్తున్నామన్నారు. ఈ క్రమంలో రాష్ట్రానికి ఆర్థిక అర్జన పెంచుకోవాలన్నారు.

**పన్నుఎగవేతలు ఉండకూడదు**

మున్సిపల్ శాఖ ఇచ్చిన ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ల ద్వారా రాష్ట్రంలో వెయ్యి మందికి పైగా బిల్డర్లు అసలు రిజిస్టర్ కాలేదని ఏఐ గుర్తించింది. అయితే, తప్పనిసరిగా జీఎస్టీ రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికే ప్రభుత్వం ఎటువంటి ఆమోదాలైనా తెలపాలని ముఖ్యమంత్రి అధికారులకు చెప్పారు. పన్ను ఎగవేతదారులను పసిగట్టేందుకు ఎఐని వినియోగించుకోవాలని చెప్పారు. అన్ని ఆదాయార్జన శాఖల్లోనూ ఇదే తరహా ప్రక్రియ అమలు చేసి పకడ్బందీగా పన్ను వసూళ్ల చేయాలన్నారు. టెక్నాలజీని వినియోగించుకోవడం ద్వారా వ్యాపారులకు పన్ను చెల్లింపులు, అనుమతులు వంటివి సులభతరం అవుతున్నాయనే విషయాన్ని వారికి తెలియజేయాలన్నారు. గత ప్రభుత్వంలా వ్యాపారులను వేధించడం కూటమి ప్రభుత్వ విధానం కాదని... వారితో సమన్వయం చేసుకుంటూ నిబంధనల ప్రకారం రావాల్సిన పన్నులన్నీ చెల్లించేలాచూడాలని ముఖ్యమంత్రి అన్నారు. పన్నుచెల్లింపుదారులు, జిఎస్టీ పోర్టల్, ఏపీ రాష్ట్ర డేటా సెంటర్, ఎపిసిటిడి... ఇలా మొత్తం శాఖల సమాచారాన్ని ఎఐతో అనుసంధానించాలని ముఖ్యమంత్రి చెప్పారు. పన్ను చెల్లింపుదారులకు నోటీసుల జారీకి, గ్రీవెన్స్‌లు స్వీకరించడానికి ఎఐని వినియోగించి ప్రభుత్వ యంత్రాంగంలో మరింత వేగం పెంచవచ్చని సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న రాష్ట్ర సొంత ఆదాయ లక్ష్యం రూ.1,37,412 కోట్లను 100 శాతం ఆర్జించేలా అన్ని శాఖలు కృషి చేయాలని చెప్పారు.

**రాష్ట్ర సొంత ఆదాయంలో 2.2 శాతం వృద్ధి**

2023-24 ఆర్థిక సంవత్సరంతో పోల్చుకుంటే 2024-25కి గాను రాష్ట్రానికి సొంతంగా ఆదాయంలో 2.2శాతం వృద్ధి నమోదైంది. రాష్ట్ర ప్రభుత్వానికి పన్నుల రూపంలో వచ్చే ఆదాయంలో వృద్ధి 4.1 శాతం పెరగ్గా, పన్నేతర ఆదాయం మాత్రం ఆశించిన స్థాయిలో లేదు. జిఎస్టీలో 4.9 శాతం వృద్ధి, ప్రొఫెషనల్ ట్యాక్స్‌లో 15.2శాతం వృద్ధి, ఎక్సైజ్ ఆదాయంలో 24.3 శాతం వృద్ధి నమోదైంది. మనం సమర్ధవంతంగా అడుగులు వేస్తే మంచి ఆదాయం సాధించ వచ్చు నన్నారు. పన్నేతర ఆదాయ వర్గాల్లో మనం సరైన దృష్టిని పెట్టనందు వల్లనే అనుకున్న లక్ష్యాలను సాధించలేదన్నారు. ఈ విషయంలో మనం >>2




## ప్రజలవద్దకే పోస్‌పోర్టు సేవలు

**విజయవాడ ఏప్రిల్ 9 ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మొబైల్ పాస్‌పోర్టు సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఇందుకు అధికారులు నలుగురు సిబ్బందితో కూడిన పాస్‌పోర్టు సేవా మొబైల్ వ్యాన్ సిద్దం చేశారు. కార్యాలయానికి వెళ్లలేని వారు మారుమూల ప్రాంత ప్రజలు ఊరిలోనే ఉండి ఈ వ్యాన్ సాయంతో పాస్‌పోర్టు పొందొచ్చు. వ్యాన్ ఎప్పుడు, ఎక్కడికి వస్తుందో అధికారులు సంబంధిత వెబ్‌సైట్‌లో ముందుగానే పేర్కొంటారు. పాస్‌పోర్టు తీసుకోవాల్సిన వారు ఆన్‌లైన్‌లో స్లాట్ బుక్ చేసుకొని, వ్యాన్ వద్దకు వెళ్తే సరి. అక్కడ సర్టిఫికెట్లు పరిశీలించి వేలిముద్రలు ఫోటోలు తీసుకుని ప్రక్రియ పూర్తి చేస్తారు. వెరిఫికేషన్ పూర్తయ్యాక పాస్‌పోర్టు పోస్టులో ఇంటికే పంపిస్తారు. ఈ వాహనాన్ని మంగళవారం విజయవాడ ప్రాంతీయ పాస్‌పోర్టు కార్యాలయం ప్రారంభం సందర్భంగా పరిచయం చేశారు. త్వరలో పూర్తిస్థాయి సేవలు అందుబాటులోకి తేనున్నట్లు అధికారులు తెలిపారు.

## మహిళలపై నేరాలను అరికట్టాలి

### గంజాయి నియంత్రణపై ఉక్కుపాదం
### హోం మంత్రి అనిత ఆదేశాలు

**శ్రీకాకుళం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:** మహిళలు, బాలికలు భద్రతకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ, జరుగుతున్న అఘాయిత్యాలను పూర్తిస్థాయిలో అరికట్టాలని విశాఖపట్నం రేంజ్ పరిధిలో గల పోలీస్ అధికారులను రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత సూచించారు. రాష్ట్ర హోం శాఖామంత్రి వంగలపూడి అనిత శ్రీకాకుళం జిల్లాకు విచ్చేసిన సందర్భంగా బుధవారం ఉదయం జిల్లా పోలీస్ కార్యాలయాన్ని సందర్శించి ముందుగా పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం విశాఖపట్నం రేంజ్ డిఐజి గోపినాధ్ జట్టి, జిల్లా ఎస్పీ కెవి.మహేశ్వరరెడ్డి, విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, పార్వతీపురం మన్యం జిల్లా ఎఎస్పీ అంకిత సురాన రాష్ట్ర హోం శాఖమంత్రి వంగలపూడి అనిత పర్యటన నేపథ్యంలో జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన జానపద కళాకారుల చేసిన తప్పెటగుళ్ల నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయం సమీక్ష సమావేశ మందిరంలో విశాఖపట్నం రేంజ్ పరిధిలో శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల పోలీసు అధికారులతో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కెవి.మహేశ్వరరెడ్డి శ్రీకాకుళం జిల్లాలో మహిళలు, బాలికలు సంబంధించిన నేరాలు, ఫోక్సో, గంజాయి వంటి మాదక ద్రవ్యాలు కేసులు, గ్రేవ్ ప్రాపర్టీ కేసులు నమోదు, నేర నియంత్రణ చర్యలు, కేసులు దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, సిసి కెమెరాలు ఏర్పాటు, డ్రోన్ కెమెరాల నిఘా, పర్యవేక్షణ, శక్తి పెట్రోలింగ్ బృందాల పనితీరు, సిబ్బంది వారి సంక్షేమ కార్యక్రమాలు తదితర ముఖ్యమైన అంశాలపై హోమ్ మినిస్టర్‌కు జిల్లా ఎస్పీ శ్రీకాకుళం జిల్లా సంబంధించిన నేర గణంకాలు తెలియజేశారు.
విశాఖపట్నం రేంజ్ పరిధిలో నేర నియంత్రణ చర్యల్లో భాగంగా గడచిన 10 నెలల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత అంశాలలో మహిళలు, బాలికలు సంబంధించిన నేరాలు, గంజాయి నిర్మూలన, రోడ్డు ప్రమాదాలు నివారణ, సైబర్ కేసులు నమోదు, నేరగాళ్ల నేర ప్రవృత్తి గురించి క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తూ నేరాలు అరికట్టేందుకు జిల్లా ఎస్పీలతో పాటు, ఇతర పోలీసు అధికారులు సిబ్బంది కష్టపడి పని చేస్తున్నారని రేంజ్ డీఐజీ గోపీనాధ్ జట్టి తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర హోం శాఖామంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ పోలీసు ప్రతిష్ట పెంచేలా ప్రతి అధికారి సిబ్బంది సమన్వయంతో కలిసి విధులు నిర్వర్తించాలని స్పష్టం చేశారు. ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించేందుకు దశల వారీగా పోలీసు శాఖకు మౌలిక వసతులు కల్పిస్తామని ఈ క్రమంలో పోలీసు వాహనాలు, ఫింగర్ ప్రింట్ పరికరాలు, సిసి కెమెరాలు, డ్రోన్ కెమెరాలను అందిస్తామని పేర్కొన్నారు. శిక్షలు శాతం పెంచేందుకు మరింత కేసులు దర్యాప్తు చేయాలని సూచించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులకు శక్తి బృందాలు ద్వారా సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణ తరగతులు నిర్వహించాలని, ప్రత్యేక కార్యాచరణతో డ్రాప్ బాక్స్‌లను ఏర్పాటు చేయించాలని ఆమె అన్నారు.
పురుష విద్యార్థులకు చట్టాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ప్రతి జిల్లాకు ప్రత్యేక ఒక సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానంపై నైపుణ్యం కలిగి ఉన్న సిబ్బందిని నియమించి సైబర్‌కేసులు త్వరితగతిన చేధిం >>2


బుధవారం మీడియాతో మాట్లాడుతున్న హోమంత్రి అనిత

## సొంతింటి నిర్మాణానికి సిఎం చంద్రబాబు శంకుస్థాపన

**విజయవాడ, ఏప్రిల్9, ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి రాజధాని అమరావతిలో సొంతింటి నిర్మాణానికి సిఎం చంద్రబాబు శంకుస్థాపన చేశారు. చంద్రబాబు, భువనేశ్వరి, లోకేశ్, బ్రాహ్మణి, దేవాన్ష్‌లు పూజా కార్యక్రమం నిర్వహించారు. వెలగపూడి సచివాలయం వెనక నం.9 రహదారి పక్కనే ఇంటి నిర్మాణం చేపట్టారు.
స్థలంలో నైరుతి మూలన శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఎక్కువ భాగం పచ్చదనం, మొక్కల కోసం కేటాయించారు. నిర్మాణ బాధ్యతను ఎస్ఆర్ఆర్ కన్‌స్ట్రక్షన్ కంపెనీకి అప్పగించారు. తాత్కాలిక హైకోర్టు, సచివాలయం మధ్యన ఉన్న ఈ స్థలానికి నాలుగు వైపులా రోడ్లు ఉండడం విశేషం. తూర్పున ఎన్10 రోడ్డు, ఉత్తరం వైపు ఇ6 రహదారులు ఉన్నాయి. పశ్చిమం, దక్షిణాన లేఅవుట్‌లోని అంతర్గత రోడ్లు వెళ్తాయి. ఈ ప్లాట్‌కు అనుకుని రోడ్డు ఉంది. దీని పక్కనే ఉన్న వెయ్యి చదరపు గజాల ప్లాట్‌ను మల్కాపురం గ్రామానికి చెందిన రైతు నుంచి కొనుగోలు చేసినట్లు తెలిసింది.
గతేడాది డిసెంబరులో వెలగపూడి రెవెన్యూ పరిధిలో 5 ఎకరాల విస్తీర్ణంలోని నివాస ప్లాట్‌ను అదే గ్రామానికి చెందిన రైతు కుటుంబం నుంచి సిఎం చంద్రబాబు కుటుంబ >>2

## 23 వరకు వంశీ రిమాండ్ పొడిగింపు

**విజయవాడ,ఏప్రిల్9,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి దెబ్బ మీద దెబ్బ తగులుతోంది. గన్నవరం టిడిపి కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో ఆయన రిమాండ్‌ను మరోసారి సిఐడి న్యాయస్థానం పొడిగించింది. ఏప్రిల్ 23 వరకు రిమాండ్ విధిస్తూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసులో వంశీతో పాటు రిమాండ్ ఖైదీలుగా ఉన్న మరో తొమ్మిది మందిని బుధవారం నాడు సిఐడి అధికారులు న్యాయస్థానంలో హాజరు పరిచారు. అటు, సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో ఆయనకు న్యాయస్థానం మంగళవారం నాడు రిమాండ్‌ను పొడిగించింది. ఈ నెల 22 వరకు రిమాండ్ పొడిగిస్తూ విజయవాడ ఎస్సీ, ఎస్టీ కోర్టు ఆదేశాలు జారీ చేసింది.

## గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వేకు గ్రీన్ సిగ్నల్

### రూ. 1332 కోట్లతో తిరుపతి కాట్పాడి డబ్లింగ్ పనులు

**విజయవాడ ఏప్రిల్ 9 ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని అంశాలు కొలిక్కి వస్తున్నాయి. విభజన చట్టంలోని అపరిష్కృత అంశాలపై కేంద్రం దృష్టి సారించింది. ఇందులో భాగంగా అమరావతి హైదరాబాద్ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే పట్టాలెక్కనుంది. సమగ్ర ప్రాజెక్టు నివేదిక రూపకల్పనకు రోడ్లు, ఉపరితల రవాణా సత్వర చర్యలను ప్రారంభించాలని కేంద్ర హోం శాఖ ఆదేశించింది .దీంతో తొందర్లోనే అమరావతి రింగ్ రోడ్డు, హైదరాబాద్ రీజినల్ రింగ్ ఉత్తర భాగం అనుమతులురానుండగా ప్రక్రియ ప్రారంభం కానుంది. ప్రభుత్వ ఉన్నతాధికారులతో గత నెల 3న జరిగిన కేంద్ర హోంశాఖ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. చట్టంలోని లేని ఇరు రాష్ట్రాలకు చెందిన ముఖ్యమైన అంశాలపైనా పురోగతి లభించింది. ఫిబ్రవరి 3న కేంద్ర హోంశాఖ కార్యదర్శి నేతృత్వంలో జరిగిన సమావేశానికి వివిధ కేంద్ర మంత్రిత్వ శాఖల ఉన్నతాధికారులు ఆంధ్రప్రదేశ్ తెలంగాణా రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

**తిరుపతి - కాట్పాడి డబ్లింగ్ పనులకు కేంద్ర కేబినెట్ ఆమోదం**

తిరుపతి నుంచి కాట్పాడి వరకు రూ.1,332 కోట్లతో డబ్లింగ్ పనులకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇందుకు సంబంధించిన వివరాలను కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ఈ ప్రాజెక్టు ద్వారా తిరుపతి, శ్రీకాళహస్తి, చంద్రగిరి కోట క్షేత్రాలకు లక్షల్లో భక్తులు తరలి వస్తారని చెప్పారు. తిరుపతి, వెల్లూరు ప్రాంతాలు వైద్య, విద్య హబ్‌లుగా ఉన్నాయని అన్నారు. దీనితో రాయలసీమ రీజియన్‌కు లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు. ఎలక్ట్రానిక్స్, సిమెంట్, స్టీల్ తయారీ కంపెనీలకు కూడా లబ్ధి పొందుతాయని ఆయన వివరించారు ఈ ప్రాజెక్టు ద్వారా చిత్తూరు, తిరుపతి, వెల్లూరు జిల్లాకు లబ్ధి చేకూరుతుందని అశ్వినీ వైష్ణవ్ వివరించారు. ఇందులో భాగంగా 17 మేజర్, 327 మైనర్ వంతెనలువస్తున్నాయని చెప్పారు. అదేవిధంగా 7 పైవంతెనలు, 30 అండర్ >>2

## ఎపి భవన్ పౌరసరఫరాల శాఖ దుకాణంలో మంత్రి నాదెండ్ల తనిఖీలు


బుధవారం ఎపిభవన్‌లోని పౌరసరఫరాల శాఖ దుకాణంలో తనిఖీలు నిర్వహిస్తున్న మంత్రి నాదెండ్ల

**విజయవాడ,ఏప్రిల్9,ప్రభాతవార్తప్రతినిధి:** ఢిల్లీలో ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పర్యటిస్తున్నారు. ఈ క్రమంలో ప్రజా ఫిర్యాదు మేరకు ఎపి భవన్‌లోని పౌరసరఫరాల శాఖ దుకాణంలో బుధవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. షాపులో బియ్యం నాణ్యతను మంత్రి నాదెండ్ల, పౌరసరఫరాల శాఖ కార్యదర్శి సౌరబ్ గౌర్ , ఎపి భవన్ రెసిడెంట్ కమిషనర్ లవ్ అగర్వాల్ పరిశీలించారు. బియ్యంలో నూకల శాతం ఎక్కువగా ఉందని గమనించారు. అలాగే బియ్యం బస్తా తూకంలో తేడా రావడంతో సిబ్బందిపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.
పౌర సరఫరాల శాఖ పేరుతో ఇక్కడ బియ్యం షాపు నడిపిస్తున్నారని.. వెంటనే షాపును సీజ్ చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అమ్మే బియ్యంలో నాణ్యత లేదని.. 26 కేజీల బియ్యం బస్తా 25 కేజీలు మాత్రమే ఉందని తెలిపారు. వేయింగ్ మిషన్ కూడా సరిగా పనిచేయడం లేన్నారు. 26 కేజీల బియ్యం బస్తాను చెక్ చేయగా.. అందులో నూకల >>2

## బంగాళాఖాతంలో అల్పపీడనం


### కోస్తాంధ్ర జిల్లాల్లో విస్తారంగా వర్షాలు
### పలు చోట్ల పిడుగులు పడే అవకాశం

**విజయవాడ,ఏప్రిల్9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో రానున్న 24 గంటల్లో ఉరుములతో కూడిన వర్షాలుకురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండి) హెచ్చరించింది. నైరుతి, పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా ఉత్తర, దక్షిణ కోస్తాంధ్ర ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. విశాఖపట్నంలో భారీ వర్షం కురిసే అవకాశం ఉండటంతో కోస్తాంధ్రకు ఎల్లోఅలర్ట్ జారీచేశారు. రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్ బుధ, గురువారాల్లో పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఏప్రిల్ 11న తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వెల్లడించారు.
పిడుగులు పడే అవకాశం ఉన్నందున, ప్రజలు చెట్ల కింద నిలబడవద్దని సూచించారు. ప్రస్తుతం ఏపీలో పగటి ఉష్ణోగ్రతలు అధికంగానే ఉంటున్నాయి. అయితే గత మూడు రోజులుగా సాయంత్రం సమయంలో ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో వడగళ్ళ వానలు పడుతున్నాయి.

## గంజాయి నిర్మూలనకు ఈగల్ టీంలు

### బెల్టుషాపుకు మద్యంసరఫరాచేస్తే కఠిన చర్యలు: మంత్రి కొల్లు రవీంద్ర

**తిరుపతి, ఏప్రిల్ 9ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌ను సారా రహిత రాష్ట్రంగా మార్చడమే లక్ష్యంగా నవోదయం-2ను అమలుచేసేందుకు చర్యలు తీసుకుంటు న్నామని రాష్ట్రగనులు, ఎక్సైజ్‌శాఖల మంత్రి కొల్లురవీంద్ర ప్రకటించారు. గంజాయి నిర్మూలనకు హోమ్‌శాఖతో సమన్వయం చేసుకుంటూ ప్రత్యేకంగా ఈగల్ టీంలను ఏర్పాటు చేసుకున్నామన్నారు. రాష్ట్రంలో ఎక్కడైనా బెల్టు షాపులు నడుస్తూ, వారికి మద్యం సరఫరా చేసేవారిపై చట్టప్రకారం కేసు నమోదు చేసి, కఠిన చర్యలుతీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. రాష్ట్రంలోని ఎక్సైజ్ అధికారులకు ఆదేశాలిచ్చామన్నారు. బుధవారం ఉదయం తిరుపతిలోని సావేరీ అతిధిగృహంలో రాష్ట్ర ఎక్సైజ్ అధికారులతో సమీక్షాసమావేశం నిర్వహించారు. 2019-24 మధ్యకాలంలో ఐదేళ్ళు ఎక్సైజ్ వ్యవస్థను అప్పటి వైసిపి ప్రభుత్వం నాశనం చేసిందన్నారు. మద్యనిషేధం హామీతో జగన్ అధికారంలోకి వచ్చి మద్యం వ్యాపారాన్ని చేతుల్లోకి తీసుకున్నారన్నారు. కొత్తపాలసీ పేరుతో వ్యవస్థను విచ్చిన్నం చేసిందన్నారు. రాష్ట్రంలోని డిస్టలరీలనుండి మద్యం షాపుల వరకు వైసిపి నేతలు తమ ఆధీనంలోకి తీసుకుని చలాయించా రన్నారు. 2024లో టిడిపి కూటమి అధికారంలోకి రాగానే కొత్తమద్యం పాలసీని తీసుకువచ్చి అమలుచేశామన్నారు. గతంలో జె బ్రాండ్ మద్యం మాత్రమే విక్రయించారని ఇప్పుడు 6రాష్ట్రాల్లో అమలవుతున్న మద్యం పాలసీని శ్రీకారం చుట్టామన్నారు. అత్యంత పారదర్శకంగా డిప్ నిర్వహించి మద్యం షాపులను కేటాయించామన్నారు. పారదర్శక లైసెన్స్‌లు కేటాయింపుల్లో 1,800కోట్ల రూపాయలు ఆదాయం వచ్చిందన్నారు. టూరిజం పెంపుకు స్టార్ హోటళ్ళకు లైసెన్స్‌ఫీజు తగ్గించేలా నిర్ణయం తీసుకున్నామన్నారు. అన్ని దుకాణాల్లో డిజిటల్ పేమెంట్ విధానం అమలుచేసి మరింత పారదర్శకత తీసుకువచ్చామని మంత్రి తెలిపారు.





బుధవారం సొతింటి నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న సిఎం చంద్రబాబు కుటుంబ సభ్యులు

## సొంతిటి నిర్మాణానికి సిఎం చంద్రబాబు శంకుస్థాపన

>> సభ్యులు కొనుగోలు చేశారు. ఇటీవలే ప్లాట్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ కూడా పూర్తైంది. జీ ప్లస్ వన్ మోడల్‌లో సొంతింటి నిర్మాణానికి సిఎం శ్రీకారం చుట్టారు. ఏడాదిలోపే నిర్మాణం పూర్తి చేసి గృహప్రవేశం చేసేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇంటి నిర్మాణ ప్లాన్‌ను లోకేశ్ కుటుంబసభ్యులకు వివరించారు. ఈశాన్యంలో ఉండడంతో వాస్తు కోసం తీసుకున్నట్లు సమాచారం. దీన్ని సెక్యూరిటీ పోస్టు, సందర్శకుల వాహనాలు నిలిపేందుకు వినియోగించనున్నారు. వేడుక తిలకించేందుకు పెద్దఎత్తున అక్కడికి వచ్చిన రాజధాని రైతులు కార్యక్రమం ముగిసిన వెంటనే జై చంద్రబాబు, జై అమరావతి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. చంద్రబాబు, లోకేశ్‌లు కాన్వాయ్ ఆపి రైతులందరినీ ఆప్యాయంగా పలకరించారు. చంద్రబాబు, లోకేశ్‌లకు రైతులు శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కుటుంబానికి వెలగపూడి గ్రామస్థులు పట్టు వస్త్రాలు సమర్పించారు. సీఎం కుటుంబ సభ్యులు భూమి పూజ కార్యక్రమం పూర్తి చేసుకుని ఉండవల్లి వెళ్లారు.

## దేశాన్ని అమ్మేస్తారు

>> ఆవేదన చెందారు. పదకొండేళ్లుగా బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఏదో ఒక రీతిలో భారత రాజ్యాంగంపై దాడి చేస్తోందని సమాఖ్య స్ఫూర్తికి తూట్లు పొడుస్తున్నదని విమర్శించారు. రాజ్యాంగ సంస్థలు, సూత్రాలపై దాడి చేస్తోంది. వాటిని రక్షి ంచడానికి మనం పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. భారత్‌పై అమెరికా విధిస్తున్న 26 శాతం సుంకాలపై పార్లమెంటులో చర్చించాలని తాము పట్టుబట్టినా, వారు పట్టించుకోలేదన్నారు. భారతదేశం తటస్థ విధానంకు పూర్తిగా తిలోదాకాలు వదిలారని అమెరికాకు మోకరిల్లుతున్నారని దుయ్యబట్టారు. నిరుద్యోగం కారణంగా విదేశాలకు వెళ్తున్న యువతను బంధించి వెనక్కి పంపించడంపై ఆయన ఆందోళన వ్యక్తంచేశారు. ఈ విషయంపై ప్రధాని మోదీ మౌనంగా ఉండటాన్ని తప్పుబట్టారు. మతతత్వ విధానాలతో వలస వచ్చిన విదేశీ పాలకులు స్వతంత్రానికి పూర్వం లబ్ధిపొందే వారని ఇప్పుడు మన దేశంలోని మతతత్వం పునాదులపై రాజకీయాలు చేస్తూ ప్రజలను విభజించి సంఘపరివార్ శక్తులు ఎన్నికల్లో గెలిచి మన పాలకులే ఆ పనిని చేస్తున్నారని ఖర్గే దుయ్యబట్టారు. బ్యాలెట్ పేపర్‌తో దేశంలో ఎన్నికలను నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు.మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో విపక్షాలను మోసపూరితంగా ఓడించారని ఖర్గే వాపోయారు.యావత్ ప్రపంచం ఇవిఎంల నుంచి బ్యాలెట్ పేపర్ వైపుగా మారుతుంటే, ఇంకా దేశంలో ఇవిఎంలను వినియోగిస్తుండటం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ఇవిఎంలతో జరుగుతున్నదంతా మోసమేనని ఖర్గే ఆరోపించారు. యావత్ దేశంలోని యువతరం గళమెత్తి మాకు బ్యాలెట్ పేపర్‌తో ఎన్నికలు కావాలి అని తప్పకుండా అంటారని మల్లికార్జునఖర్గే జోస్యంచెప్పారు. ఇవిఎంల గురించి మేం ప్రశ్నిస్తే, వాళ్లు నిరూపించమని అడుగుతారని కానీ నానాటి నమ్మకం పోతున్నదని అన్నారు. అధికార పార్టీకి లబ్ధి చేకూరేలా, విపక్ష పార్టీలకు నష్టం జరిగేలా వాళ్లు ఇవిఎంలలో మార్పులు చేయించుకున్నారు. మహారాష్ట్ర లాగే హరియాణాలో జరిగింది ఇలాగే అని ఆయన కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపిపై విమర్శలు చేశారు. ఓటర్ల జాబితాలను తప్పులతడకగా ఇష్టానుసారంగా తయారు చేస్తున్నారు. మహారాష్ట్రలో బిజెపికి 90 శాతం అసెంబ్లీ సీట్లు రావడం వెనుక మతలబు ఇవిఎంలే అని ఆయన అన్నారు. గతంలో ఎన్నడూ ఆ పార్టీకి అన్ని సీట్లు రానే లేదని గుర్తుచేశారు. ఇదంతా మోసం వల్లే సాధ్యమైందని ఆరోపించారు వాళ్లు ప్రజాస్వామ్యాన్ని కాల రాస్తున్నారని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు విమర్శించారు. మేం తప్పకుండా నిజాన్ని బయటపెడతాం,దొంగ తప్ప కుండా దొరుకుతాడు,మా న్యాయవాదులు, నాయకులు దానిపై పనిచేస్తున్నారనని, ప్రస్తుతం మనం రెండో స్వాతంత్ర్య ఉద్యమం చేస్తున్నామని మల్లికార్జున ఖర్గే అన్నారు.

## దేశానికి గుర్తింపుకోసం జైనమతం విశేష కృషి: ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ:** భారత దేశానికి గుర్తింపు తీసుకురావడంలో.. జైన మతం వెలకట్టలేని పాత్రను పోషించిందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ప్రపంచానికి సవాళ్లుగా మారిన ఉగ్రవాదం, యుద్ధం, పర్యావరణ పరిరక్షణ లాంటి సమస్యలకు.. జైన మత విలువలు సమాధానం ఇవ్వగలవన్నారు. నవకర మహామంత్ర దివస్ సందర్భంగా ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ప్రాచీన మతానికి చెందిన సంప్రదాయాన్ని, వారసత్వాన్ని, ప్రబోధనలను రక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మోదీ తెలిపారు. పార్లమెంట్ బిల్డింగ్ లో జైన తీర్థంకరుల విగ్రహాలు ఉన్నట్లు చెప్పారు. జైన మతంలో ఉన్న అనేకాంతవాదం గురించి ఆయన ప్రస్తావించారు. నిజం అనేది అనేక రూపాల్లో వ్యక్తం అవుతుందన్నారు. జైన మతంలో ఒకరిపై ఒకరు ఆధారపడుతారన్న వాస్తవాన్ని గుర్తింపు ఉందని, అందుకే వాళ్లు స్వల్ప స్థాయిలో కూడా హింసను ఆమోదించరన్నారు. శాంతి, సామర్యం, పర్యావరణ పరిరక్షణలో ఇదే కీలకం అన్నారు. భారతీయ ఆధ్యాత్మిక వైభవానికి జైన సాహిత్యం వెన్నుముకగా నిలుస్తుందన్నారు.

## అమరావతి రాజధాని ప్రాంతంలో క్రడా కొత్త భవనం

**విజయవాడ,ఏప్రిల్9,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (సిఆర్డీఎ) నూతన కార్యాలయాన్ని అమరావతి ప్రాంతంలోకి మారుస్తున్నారు.ఇందుకోసం ప్రత్యేక భవన సముదాయాన్ని నిర్మిస్తున్నారు.. సిఆర్డీఎ (క్రడా)ప్రధాన కార్యాలయాన్ని విజయవాడ నుంచి అమరావతిలోని రాయపూడి ప్రాంతానికి మార్చనున్నారు. సీడ్ యాక్సెస్ రోడ్డు పక్కన సిఆర్డీఎ ప్రాజెక్టు కార్యాలయ నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. నిర్మాణం మరో రెండు నెలల్లో పూర్తవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ ప్రాంగణానికి మారితే రాజధాని పనుల పర్యవేక్షణ మరింత సులభతరంగా ఉంటుంది. ప్రాజెక్టు ఆఫీసుకు ఎదురుగా ఉన్న స్థలంలో ప్రీఫ్యాబ్రికేటెడ్ తరహాలో మూడు నిర్మాణాలు చేపడుతున్నారు. రాజధాని పనులు మొదలుకానున్న నేపథ్యంలో ఉద్యోగుల సంఖ్య కూడా భారీగా పెరగనుంది. పలువురిని డిప్యుటేషన్‌పై తీసుకుంటున్నారు. వీటిని వీలైనంత త్వరగా పూర్తి చేస్తే పురపాలక శాఖ అనుబంధ విభాగాలైన టిడ్కో, మెప్మా, తదితర వాటిని ఇందులోకి మార్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. అన్నీ ఒకేచోట ఉంటే మెరుగైన పర్యవేక్షణ ఉంటుందని యోచిస్తున్నారు. గత ఏడాది అమరావతి పునర్నిర్మాణ పనులకు సీఎం చంద్రబాబు ఇక్కడి నుంచే శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా భవన నిర్మాణాన్ని చూసి మార్పులు సూచించారు. ఈ మేరకు ఇటీవల సిఆర్డీఎ అధికారులు పలు నమూనాలు రూపొందించి ప్రజల ఓటింగ్ ద్వారా ఒకదానిని ఎంపిక చేసి, దాని ప్రకారం నిర్మిస్తున్నారు. గ్రౌండ్‌ఫ్లోర్‌లో ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయనున్నారు. ఇక్కడి నుంచి రాజధాని నగరంలో పారిశుద్ధం, వరదలు, ట్రాఫిక్, భద్రత, వాతావరణం, తదితర వాటిని పర్యవేక్షిస్తారు.భవిష్యత్తు అవసరాలకు సరిపోయేలా గత టిడిపి ప్రభుత్వ హయాంలో సీడ్ యాక్సెస్ రోడ్డు పక్కన రాయపూడి వద్ద రూ.69 కోట్లతో పనులు ప్రారంభించారు. మొత్తం 3.62 ఎకరాల్లో ఏడు అంతస్తులతో డిజైన్ చేశారు. కార్యాలయంలో మొత్తం బిల్టప్ ఏరియా 2.42 లక్షల చదరపు అడుగులు. 2.51 ఎకరాలలో ఉద్యానవనాన్ని అభివృద్ధి చేయాలన్నది ప్రణాళిక. రాజధాని ప్రాంతం సీఆర్డీఏకు కీలకం కావడంతో అమరావతిలోనే ఉండాలన్నది చంద్రబాబు ఆలోచన. దీనికి తగ్గట్లు స్మార్ట్‌సిటీ నిధులతో నిర్మాణాన్ని ప్రారంభించారు. అయితే 2019లో వైఎస్సార్సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత నిలిచిపోయింది. 2,3,4 అంతస్తులు సిఆర్డీఎ వినియోగించుకోనుంది. 5, 6 అంతస్తులు ఏడీసీఎల్‌కు ఉద్దేశించారు. ఏడో అంతస్తులో పురపాలక మంత్రి పేషీ, ఆ శాఖ ముఖ్య కార్యదర్శి, డిటిసిపి కార్యాలయాలు ఉంటాయి. ప్రస్తుతం గ్లాస్ బిగింపు, ఎలివేషన్ పనులు సాగుతున్నాయి. లోపల ఉద్యోగులు, అధికారుల ఛాంబర్లు సిద్ధమవుతున్నాయి. కార్యాలయం వెనక వైపు యుటిలిటీ బ్లాక్ పనులు కూడా వేగంగా సాగుతున్నాయి.

## పన్ను ఎగవేతకు ఎఐతో చెక్

>> గట్టిగా దృష్టి పెట్టాలన్నారు.ఎలా ఇవి రాబట్టాలో ఒక మంచి ఆలోచన చేయాలన్నారు.

**నూతన ఎక్సైజ్ పాలసీ సక్సెస్**

కొత్త ఎక్సైజ్ పాలసీ ప్రకటించిన దగ్గర నుంచి ఆదాయాన్ని పరిశీలిస్తే ప్రభుత్వానికి వచ్చే ఆదాయం గతం కన్నా మెరుగుపడింది. అక్టోబర్ 2024 నుంచి మార్చి 2025 వరకు రూ. 4,330 కోట్ల ఆదాయం రాగా, దాదాపు 33 శాతం ఎక్సైజ్ ఆదాయం పెరిగింది. అలాగే, మున్సిపల్ శాఖలో 202324 కంటే 2024 25లో రూ.500 కోట్లకు పైగా ఆదాయం అదనంగా వచ్చింది. పన్నులకు సంబంధించి ఇంకా సుమారు రూ.2,500 కోట్ల బకాయిలు ఉన్నాయి. వీటిలో అత్యధికంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆస్తులకు సంబంధించిన పన్నులు, అలాగే, ఖాళీ స్థలాల పన్నులు అధికంగా వసూలు కావాల్సి ఉన్నాయి. మార్చి నెలలో ప్రకటించిన 50 శాతం వడ్డీ రాయితీ ప్రకటించడంతో కేవలం 6 రోజుల్లోనే మొత్తం ఆస్తిపన్నులు రూ.240 కోట్లు వసూలయ్యాయని అధికారులు చెప్పారు. మనం నాణ్యమైన మద్యాన్ని వినియోగదారునికి అందస్తున్నామన్నారు.,ఎక్కడా బెల్టు దుకాణాలు లేకుండా చర్యలు చేపట్టామన్నారు.నిబంధనలను పక్కనపెట్టి మద్యం ధరలు పెంచి అమ్మినా,బెల్టు షాపులు నిర్వహించిన నిర్మోమ్మాటంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

## నేరాలను అరికట్టాలి

>> చాలని సూచించారు. సరిహద్దు ప్రాంతాల్లో చెక్‌పోస్టులు వద్ద నిరంతరం వాహన తనిఖీలు నిర్వహించి గంజాయి వంటి మాదక ద్రవ్యాలు అక్రమ రవాణా అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యాలయాలు, గృహ సముదాయాలు, గ్రామీణ ప్రాంతాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయించాలని తద్వారా నేరాలు నియంత్రణతో పాటు నేరాలు ఛేధించేందుకు అధికారులు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్‌లకు వచ్చే మహిళలు ఫిర్యాదుదారులు పట్ల పోలీస్ సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించి వారు సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి త్వరితగతిన పరిష్కార చర్యలు చేపట్టాలని సూచించారు. నేర నియంత్రణలో సాంకేతికతను, సిసి కెమెరాలను, డ్రోన్స్ వినియోగించాలన్నారు. నేర నియంత్రణలో సిసి కెమెరాల ఏర్పాటుకు ఎక్కువ ప్రాధాన్యత కల్పించాలని, ముఖ్య కూడళ్లు, ప్రాంతాలు, రద్దీ ప్రదేశాల్లో సిసి కెమెరాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీని ఆదేశించారు. హోంశాఖామంత్రి అనితకు శ్రీకాకుళం జిల్లా పోలీస్ శాఖ తరపున దుశ్శాలువతో సన్మానించి జ్ఞాపికలను రేంజ్ డిఐజి గోపీనాథ్ జట్టి, జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి, ఇతర పోలీసు అధికారులు అందజేశారు. ఈ సమీక్ష సమావేశంలో రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి, శ్రీకాకుళం జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి,విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ అంకిత సురాన, అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, అదనపు ఎస్పీ పి.శ్రీనివాసరావు, డీఎస్పీలు సి.హెచ్.వివేకానంద, వివి అప్పారావు, శేషాద్రి, రాంబాబు, భవ్యరెడ్డి, రాఘవులు, శ్రీనివాసరావు, ఎస్బీ సీఐ ఇమ్మాన్యుయెల్ రాజు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బంగ్లా యూనస్ సర్కారుకు భారత్ షాక్!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 9:** భారత్‌కు సముద్ర ప్రాంతం లేదని అందువల్ల బంగాళాఖాతంపై సమగ్రపర్యవేక్షణఅధికారాలు బంగ్లాదేశ్‌కే ఉన్నాయంటూ ఆదేశ కేర్‌టేకర్‌చీఫ్ మహ్మద్ యూనస్‌చేసిన వ్యాఖ్యలపై భారత్ భారీ షాక్ ఇచ్చింది. బంగ్లా ఎగుమతులకోసం 2020లో ఇచ్చిన ట్రాన్షిప్‌మెంట్ సదుపాయం రద్దుచేస్తూ కేంద్ర పరోక్ష పన్నులబోర్డు కస్టమ్స్ శాఖ ఉత్తర్వులు జారీచేసింది. 2020 జూన్ 29న ఇచ్చిన సర్క్యులర్‌ను తక్షణమే రద్దుచేయాలనినిర్ణయించారు. అయితే భారత్‌లోకి ఇప్పటికే ప్రవేశించిన కార్గో రవాణాకు అనుమతి ఉంటుందని వెల్లడించింది. 2020 ఉత్తర్వులప్రకారం బంగ్లాదేశ్‌కు చెందినెగుమతులు భారత్‌మీదుగా భూ,జల,వాయుమార్గాల్లో నేపాల్‌భూటాన్, మైన్మార్ వెళ్లేందుకు అనుమతి ఉంది. ఇపుడు దీనిని రద్దుచేయడం వల్ల బంగ్లాకు గట్టిషాక్ ఇచ్చినట్లయిందని నిపుణులు చెపుతున్నారు. టెక్స్‌టైల్స్, పాదరక్షలు, రత్నాలు, ఆభరణాల ఎగుమతిదారులు ఈ రద్దు ఎంతో మేలుచేస్తుందని అంచనా వేస్తున్నారు. ఇక యూనస్ వ్యాఖ్యలపై విదేశాంగమంత్రి జైశంకర్ కౌంటర్ ఇచ్చారు. బంగాళాఖాతలో భారత్‌కు పొడవైన తీరరేఖ ఉందన్నారు. చైనాలో పర్యటించిన తాత్కాలిక సారధి యూనస్ మాట్లాడుతూ భారత్‌లోని ఈశాన్యరాష్ట్రాలు పూర్తిగా భూపరివేష్టితమై ఉన్నందున బంగాళా ఖాతానికి మేమే సంరక్షకులమని ఇదొక పెద్దప్రయోజనాలకు అవకాశం కల్పిస్తోందని, అందుకే మా దేశంలో పెట్టుబడులుప ఎట్టండని యూనస్‌చైనాను ఆహ్వానిస్తూవ్యాఖ్యలుచేసిన సంగతి తెలిసిందే. తదనంతరం బిమ్‌స్టెక్ సదస్సు సందర్భంగా థాయిలాండ్ వచ్చిన యూనస్‌ప్రధానిమోడీతో భేటీ కావడం అక్రమ వలసలు, మైనార్టీలపై దాడులు, హసీనా అప్పగింతవంటి అంశాలు చర్చకు వచ్చాయి.

## నాదెండ్ల తనిఖీలు

>> శాతం ఎక్కువగా ఉందని గమనించారు. కాకినాడకు చెందిన ఈశ్వర్ రెడ్డి అనే వ్యక్తికి 2021లో షాపు కేటాయించినట్లు తెలుస్తుంది. బియ్యంలో నాణ్యత లేదని వెంటనే షాప్ సీజ్ చేయాలనిమంత్రి నాదెండ్ల ఆదేశించారు. మరో నెల రోజుల్లోగా ఏపీ పౌర సరఫరాల శాఖ తరపున రేషన్ స్టోర్‌ను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. నాణ్యమైన బియ్యంతో పాటు ఇతర సరులకును అందిస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. మంత్రి నాదెండ్ల ఆదేశాల మేరకు ఎపి భవన్‌లోని పౌరసరఫరాల శాఖ దుకాణాన్ని అధికారులు సీజ్ చేసారు.దుకాణదారుపై కేసు నమోదు చేసారు.

## గ్రీన్ సిగ్నల్

>> పాస్ బ్రిడ్జులు రానున్నట్లు తెలిపారు. 104 కి.మీ మార్గం రోడ్డుకు బదులు రైలు మార్గానికి రద్దీ మళ్లుతుందన్నారు. తద్వారా 20 కోట్ల కిలోల కార్బన్‌డయాక్సైడ్ తగ్గుతుందని తెలిపారు. అదేవిధంగా 4 కోట్ల లీటర్ల డీజిల్ పొదుపు అవుతుందని వెల్లడించారు.

## తెలంగాణ సిఎ రేవంత్‌పై మంత్రి సత్యకుమార్ తీవ్ర ఆగ్రహం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్9:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్రంగా స్పందించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని రేవంత్ రెడ్డి గాడ్సేతో పోల్చుతూ చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. రేవంత్‌రెడ్డి తన ఎన్నికల హామీలను నెరవేర్చలేని అసమర్థ ముఖ్యమంత్రి అని విమర్శించారు. తన చేతకానితనాన్ని కప్పిపుచ్చుకునేందుకే ఆయన మోడీని గాడ్సేతో పోల్చారని అన్నారు. తుమ్మితే ఊడిపోయే పదవిని కాపాడుకోవడం కోసం ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు.ఇలాంటి వ్యాఖ్యలతో ప్రజల దృష్టిని మరల్చడం రేవంత్‌కు అలవాటుగా మారిందన్నారు.సిఎంపదవిని కాపాడుకోవడం కోసం ఆయన స్థాయికి మించి అర్థంపర్థం లేని మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. బిజెపిని అడ్డుకోవడం నెహ్రూ, ఇందిరా, రాజీవ్,సోనియా,రాహుల్ గాంధీ కుటుంబానికే సాధ్యం కాలేదని, ఇక గాంధీ కుటుంబం మోచేతి నీళ్ల తాగే రేవంత్ వల్ల ఏమవుతుందని ఎద్దేవా చేశారు.

## వారం - వర్జ్యం

తేది : 10-04-2025, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, శుక్లపక్షం,
శుక్ల త్రయోదశి రా1.02
పూర్వఫల్గుణి మ.12.26
వర్జ్యం రా.8.27 - రా.10.14
దు.ఉ.10.05-10.55, 2) మ.3.03-3.53
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం:** మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. విందు, వినోదాలు, శుభ కార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

**వృషభం:** ముఖ్యుల నుండి కీలక సమాచారం అందుకుంటారు. సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది.

**మిథునం:** అనుకోని ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి. వృత్తివ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ధనలాభం

**కర్కాటకం :** బంధువులతో కలిసి సంతోషంగా గడుపుతారు. కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం.

**సింహం:** పనులు సకాలంలో పూర్తి చేస్తారు. దూరప్రాంతాల నుండి శుభ వార్తలు అందుకుంటారు. నూతన వస్తులాభాలు.

**కన్య :** ముఖ్యమైన వ్యవహారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**తుల :** చిన్ననాటి మిత్రులను కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు. విందు, వినోదాలలో పాల్గొంటారు. వస్తులాభం

**వృశ్చికం:** ఋణబాధలు ఎదురై చికాకులు పెడతాయి. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు.

**ధనుస్సు:** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు. శ్రమకు తగ్గిన ఫలితం కష్టమే.

**మకరం:** ఆర్థిక లావాదేవీలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు. వాహనసౌఖ్యం.

**కుంభం:** అనుకోని అతిథులనుండి శుభవార్తలు అందుకుంటారు. ప్రయాణాలు లాభిస్తాయి. వస్తు సేకరణ.

**మీనం:** ఉద్యోగాలలో మార్పులు వుంటాయి. కీలక నిర్ణయాలలో జాప్యం జరిగినా నిదానంగా తీసుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



పోర్చుగల్ రాజధాని లిస్బన్‌లోని రాధాకృష్ణ మందిరంలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న రాష్ట్రపతి ముర్ము

## ఢిల్లీలో ఆ వాహనాలపై ఇక నిషేధమే..!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 9:** వాహనదారుల గుండె ఝల్లుమ భారీ షాకిచ్చింది ప్రభుత్వం. పెట్రోల్, డీజిల్‌తో నడిచే ద్విచక్ర వాహనాలు, సీఎన్‌జీతో నడిచే ఆటోలపై నిషేధం విధిస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. త్వరలోనే అనగా వచ్చే ఏడాది(2026) ఆగస్టు 15 నుంచి ఈ నిర్ణయం అమల్లోకి రానుంది. ఇంతకు ఈ నిషేధం ఎక్కడ అమలు కానుంది అంటే దేశ రాజధాని ఢిల్లీలో. వాయు కాలుష్యంతో తీవ్రంగా ఇబ్బందిపడుతున్న నగరాల్లో ఢిల్లీ ప్రథమ స్థానంలో ఉంది. చలికాలంలో అయితే ఈ సమస్య మరింత పెరుగుతుంది. వాయు కాలుష్య సమస్య పరిష్కారం కోసం ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని పెంచేందుకు అనేక చర్యలు తీసుకుంటుంది. త్వరలోనే ఎలక్ట్రిక్ వెహికల్ పాలసీ 2.0ని అమలు చేసేందుకు రెడీ అవుతోంది. దానిలో భాగంగా కీలక నిర్ణయం తీసుకుంది.

దీని ప్రకారం.. ఆగస్టు 15 , 2026 నుంచి ఢిల్లీలో కొత్త సీఎన్‌జీ ఆటోరిక్షాలను రిజిస్టర్ చేయవద్దని ఢిల్లీ ఇంటిగ్రేటెడ్ మల్టీ మోడల్ ట్రాన్సిస్ట్ సిస్టమ్(డీఐఎంటీఎస్), ఢిల్లీ ట్రాన్స్పోర్ట్ కార్పొరేషన్(డీటీసీ) ఆదేశాలు జారీ చేసింది. అలానే ఇప్పటికే ఉన్న సీఎన్‌జీ ఆటోరిక్షాల పర్మిట్లను రెన్యూవల్ చేయవద్దని ఆదేశించింది. అంతేకాక పదేళ్లు దాటిన సీఎన్‌జీ ఆటోరిక్షాలను బ్యాటరీతో నడిచే వాహనాలుగా మార్చాలని సూచించింది. ఆగస్టు 15 తర్వాత కేవలం ఎలక్ట్రిక్ ఆటోరిక్షాలకు మాత్రమే అనుమతి ఉందని ఢిల్లీ ప్రభుత్వం స్పష్టం చేసింది.

అలానే పెట్రోల్, డిజీల్, సీఎన్‌జీతో నడిచే టూవీలర్స్‌పై కూడా నిషేధం విధిస్తూ డీఐఎంటీఎస్, డీటీఎస్ నిర్ణయం తీసుకుంది. 2026, ఆగస్టు 15 నుంచి ఈ నిర్ణయం అమల్లోకి రానుంది. అంతేకాక 2026, ఆగస్టు 15 తర్వాత సరుకు రవాణా కోసం వినియోగించే పెట్రోల్, డిజీల్, సీఎన్‌జీతో నడిచే టూవీలర్స్‌కు సంబంధించి కొత్త రిజిస్ట్రేషన్‌లు చేయడానికి అవకాశం లేదని స్పష్టం చేసింది. ఢిల్లీలో వాయు కాలుష్య నివారణ చర్యల్లో భాగంగానే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని అధికారులు తెలిపారు. కొత్తగా వాహనాలు కొనుగోలు చేద్దామని భావించే వారు ప్రభుత్వ నిర్ణయాల గురించి తెలుసుకుని.. నిర్ణయం తీసుకోవడం ఉత్తమం అంటున్నారు.

## వైద్యుల పర్యవేక్షణలోనే పవన్ చిన్న కుమారుడు



**విజయవాడ ఏప్రిల్ 9 ప్రభాతవార్తప్రతినిధి:** డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్‌కి సింగపూర్‌లో చికిత్స కొనసాగుతోంది. మంగళవారం అక్కడ జరిగిన అగ్నిప్రమాదంలో బాలుడి కాళ్లు, చేతులకు గాయాలు కావడం ఊపిరితిత్తుల్లోకి పొగ వెళ్లిన విషయంతెలిసిందే. ఈ నేపథ్యంలో సింగపూర్ వెళ్లిన పవన్ ఆస్పత్రికి చేరుకున్నారు. మార్క్ శంకర్‌ను చూసిన అనంతరం వైద్యులతో ఆయన మాట్లాడారు. మార్క్ కోలుకుంటున్నాడని ఊపిరితిత్తుల్లో పొగ పట్టేయడం మూలంగా తలెత్తే ఆరోగ్య పరమైన ఇబ్బందులపై పరీక్షలు చేస్తున్నామని వైద్యులు పవన్‌కు తెలిపారు. మార్క్ శంకర్‌కు తొలుత అత్యవసర వార్డులో చికిత్స అందించిన వైద్యులు బుధవారం ఉదయం గదికి మార్చారు. మరో మూడు రోజులపాటు పర్యవేక్షణలో ఉంచి పలు పరీక్షలు చేయాల్సి ఉందని వైద్యులు తెలిపారు.

**పవన్ కుమారుడు త్వరగా కోలుకోవాలని జనసేన పూజలు....**

డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని విజయనగరం జిల్లా రాజాంలోని జనసేన నాయకులు ఆకాంక్షించారు. ఈ మేరకు శ్రీ పోలిపల్లి పైడితల్లి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జనసేన రాష్ట్ర ప్రచార కార్యదర్శి పొగిరి సురేష్‌బాబు ఆధ్వర్యంలో ఈ పూజలు చేశారు. సింగపూర్‌లో మంగళవారం జరిగిన అగ్నిప్రమాదంలో పవన్ కుమారుడు మార్క్ శంకర్ గాయపడిన విషయం తెలిసిందే.

## సొంతమైదానంలో చెలరేగిన గుజరాత్ టైటాన్స్

### 58పరుగుల తేడాతో రాజస్థాన్ రాయల్స్‌ఓటమి



**అహ్మదాబాద్, ఏప్రిల్ 9:** ఐపిఎల్ 2025లో 23వ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ సునాయాసంగా విజయం సాధించింది. రాజస్థాన్ రాయల్స్‌పై 58 పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌చేసిన నిర్ణీత 20 ఓవర్లలో 217 పరుగులుచేసి ప్రత్యర్థికి 218 పరుగుల టారెగట్ ఇచ్చింది. తర్వాత బ్యాటింగ్‌కు వచ్చిన రాజస్థాన్ రాయల్స్ 19.2 ఓవర్లలో 159 పరుగులకే ఆలౌట్ అయింది. గుజరాత్ జట్టుకు వరుసగా ఇది నాలుగో విజయం కావడంతో జట్టు సంబరాల్లో మునిగిపోయింది. దీనితో ముందుగా గుజరాత్ టైటాన్స్ టేబుల్ టాపర్‌గా నిలిచింది. నాలుగు మ్యాచ్‌ల్లో గుజరాత్ ఆరుపాయింట్లతో ఉంటే ఈ మ్యాచ్‌గెలిచి టేబుల్‌టాపర్‌గా నిలిచింది. రాజస్థాన్ రాయల్స్ 4 మ్యాచ్‌ల్లో 4 పాయింట్లుసాధించగా సంజుసామ్‌సన్‌కెప్టెన్సీలోని జట్టు గడచిన రెండుమ్యాచ్‌ల్లో విజయం సాధించి నాలుగుపాయింట్లు సాధించింది. మంచుప్రభావం ఉంటుందన్న కారణంతోకెప్టెన్ సంజూ శాంసన్ బౌలింగ్‌నిర్ణయించాడు. ఇక గుజరాత్ ఇన్నింగ్స్‌లో సాయిసుదర్శన్ 53 బంతుల్లో 8 ఫోర్లు, మూడు సిక్సరలతో 82 పరుగులుచేసి అద్భుతం సృష్టించాడు. మరోవైపు జోస్‌బట్లర్ 36 పరుగులతో ఆకట్టుకున్నాడు.షారుఖ్‌ఖాన్ 20 బంతుల్లో 36 పరుగులుచేయగా రాహుల్ తేవాటియా చివరిలో 12 బంతుల్లో24పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. రషీద్‌ఖాన్ 4 బంతుల్లో 12 పరుగులుచేసాడు. మొత్తంగా గుజరాత్ టాప్ ఆర్డర్, మిడిలార్డర్ బ్యాటర్లు మంచి ప్రదర్శనతో మ్యాచ్‌సులువుగా గెలిచింది. ఇక బౌలింగ్‌ఫరంగా రాజస్థాన్ బౌలర్ తుషార్ దేశ్‌పాండే 4 ఓవర్లలో 53 పరుగులిచ్చి 2 వికెట్లుతసాడు. మహీశ్ తీక్షణ కూడా 54పరుగులు ఇచ్చి రెండు వికెట్లుతీసారు. జోఫ్రా ఆర్చర్ ఒక వికెట్‌తీసి కట్టుదట్టింగా బౌలింగ్‌చేసాడు.సంధీప్‌శర్మకు ఒక వికెట్ దక్కింది. రాజస్థాన్ బౌలింగ్ విభాగం ఎక్కువ విసిరిన వౌడ్‌బాల్‌లకు17 వైడ్స్‌సహా మొత్తం 18 ఎక్స్‌ట్రాలవరకూ ఉన్నాయి. ఆరార్‌పరిస్థితినిచూస్తే గుజరాత్‌కు బాగా కలిసివచ్చింది.

# ఆతిథ్య రంగంలో పెట్టుబడులకు ఎపి సరైన వేదిక

## - దక్షిణాసియా 20వ హోటల్ ఇన్వెస్ట్ మెంట్ కాన్ఫరెన్స్ వర్క్ షాప్ లో మంత్రి కందుల దుర్గేష్

## - తొలి రోజు దాదాపు 20కి పైగా ప్రముఖ సంస్థలతో భేటీలు.. ఎపికి రమ్మని ఆహ్వానాలు ఇన్వెస్టర్లకు పూర్తి భరోసా కల్పిస్తామని హామీ



20వ హోటల్ ఇన్వెస్ట్ మెంట్ కాన్ఫరెన్స్‌లో పెట్టుబడిదారులతో మాట్లాడుతున్న మంత్రి కందుల దుర్గేష్

**విజయవాడ,ఏప్రిల్9,ప్రభాతవార్తప్రతినిధి:** ఆతిథ్య రంగంలో పెట్టుబడులే లక్ష్యంగా ముంబయి పర్యటనకు వెళ్లిన మంత్రి కందుల దుర్గేష్ బృందం బుధవారం దాదాపు 20కి పైగా ప్రఖ్యాత హోటల్స్, ట్రావెల్స్ సంస్థల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ముంబయిలోని ది వెస్టిన్ ముంబయి పోవై లేక్ లో ఏప్రిల్ 810 వరకు జరుగుతున్న దక్షిణాసియా 20వ హోటల్ ఇన్వెస్ట్ మెంట్ కాన్ఫరెన్స్ వర్క్ షాప్ లో భాగంగా మారియట్, ఐహెచ్ జీ, ఐహెచ్ సీఎల్, అకార్, చాలెట్, ఇమాజికా వరల్డ్ ఎంటర్ టైన్ మెంట్ లిమిటెడ్, హామా, బీఎన్ కే గ్రూప్, వెంటివ్ హాస్పిటాలిటీ, పార్క్ హోటల్స్, లెమన్ ట్రీ, వెస్టిన్, బ్లాక్‌స్టోన్, హిల్టన్,సుబా హోటల్స్, ది బీచ్ ఎహెచ్ఎస్, అంబుజా నోటియా, ఎస్ఆర్ టీ హోటల్స్, రాయల్ ఆర్కిడ్ వంటి జాతీయ, అంతర్జాతీయ ప్రఖ్యాత సంస్థలతో భేటీ అయ్యారు. అదే విధంగా ఆతిథ్య రంగంలోని కీలక వాటాదారులు, పరిశ్రమ నాయకులు, హోటల్ పెట్టుబడిదారులు, డెవలపర్లు, ఆపరేటర్లు మరియు దక్షిణాసియా అంతటా ఉన్న ఇతర నిపుణులను కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధి చెందుతోందని, కేంద్ర ప్రభుత్వ సహకారం తమకు మెండుగా ఉందని తెలుపుతూ పర్యాటకులకు గమ్యస్థానాలుగా ఉన్న విశాఖపట్నం, తిరుపతి,అమరావతి,రాజమండ్రి వంటి ప్రధాన నగరాల్లో లగ్జరీ రిసార్ట్స్ , హోటల్స్ నెలకొల్పాలని ఆహ్వానించారు. ఈ క్రమంలో పర్యాటక రంగంలో పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ సరైన వేదిక అని, పెట్టుబడులు పెట్టేందుకు ఇదే సరైన సమయమని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ వారికి వెల్లడించారు. ప్రభుత్వం తరపున కల్పించే మెరుగైన రాయితీలను వివరించారు. పరిశ్రమలకు ఇచ్చే అన్ని రాయితీలను పర్యాటక రంగంలో పెట్టుబడులు పెట్టేవారికి కల్పిస్తామని స్పష్టంగా వివరించారు. భేటీ అనంతరం పలువురు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు తమ ఆసక్తిని కనబరిచారు. మంత్రి కందుల దుర్గేష్ తో పాటు పర్యాటక శాఖ సెక్రటరీ అజయ్ జైన్, టూరిజం ఎండీ ఆమ్రపాలి కాట, ఏపీ టూరిజం అథారిటీ ఇన్వెస్ట్ మెంట్ ప్రమోషన్ నోడల్ ఆఫీసర్ సత్యప్రభ తదితరులు పాల్గొన్నారు.



విలేకర్లతో మాట్లాడుతున్న మంత్రి పయ్యావుల కేశవ్

# రాష్ట్రంలో చంద్రబాబు పోలీసులకు స్వేచ్ఛను ఇచ్చారు

## - పోలీసులపై జగన్ చేసిన వ్యాఖ్యలు అత్యంత దారుణం - మంత్రి పయ్యావుల కేశవ్

**అనంతపురం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త బ్యూరో** రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం పోలీసులకు పూర్తి స్వేచ్ఛన ఇచ్చాంని చట్టపరంగా చర్యలు తీసుకునేందుకు అవకాశాలు కల్పించారని, రాష్ట్ర రెవెన్యూ మంత్రి పయ్యావుల కేశవ్ వ్యాఖ్యానించారు. వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సత్యసాయి జిల్లా పర్యటనలో పోలీసుల మీద చేసిన వ్యాఖ్యలు అత్యంత దారుణమని, ఆ విధమైన భాషను ఓ మాజీ ముఖ్యమంత్రి మాట్లాడటం ఆయన సంస్కారం ఏమిటన్నది అర్థం చేసుకోవచ్చని ఆయన వెల్లడించారు. అనంతపురం జిల్లా విడపనకల్లులో బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. ప్రశాంతంగా ఉన్న జిల్లాలో కులాల మధ్య, మతాల మధ్య ఫ్యాక్షన్ చిచ్చు రేపుందుకు వైసిపి యత్నిస్తోందని ఆయన విమర్శించారు. ఈ విషయంలో ప్రజలు అప్రమత్తంగా మెలగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఒక గ్రామంలో జరిగిన సంఘటనను ఆధారంగా చేసుకుని రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోందని వైఎస్.జగన్ ఆరోపించడం శోచనీయమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాజకీయ కక్ష సాధింపు చర్యలు లేకుండా రాజ్యాంగ పరిపాలన అందిస్తున్నారన్నారు. తప్పు చేసిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటున్నారని, తప్పు చేసిన వారిని జైళ్లకు కూడా పంపుతున్నామని, అలాంటి వారికి బెయిల్ కూడా రావడం లేదని ఆయన వెల్లడించారు.

# 270 కేజీల గంజాయి స్వాధీనం లారీ డ్రైవర్ అరెస్ట్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 9.(ప్రభాతవార్త)** ఏజెన్సీ ప్రాంతం నుండి 270 కేజీలు గంజాయి తరలిస్తుండగా బొమ్మూరు పోలీసులు పట్టుకున్నారు. వీటి విలువ రూ. 13 లక్షల 50 వేలు ఉంటుందన్నారు. దీనిపై జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ డి. నరసింహ కిషోర్ విలేకరులకు తెలిపిన వివరాలు. గంజాయి తరలిస్తున్నారని సమాచారం రావడంతో దివాన్ చెరువు జాతీయ రహదారి జీరో పాయింట్ సమీపంలో తనిఖీలు చేపట్టగా 270 కేజీల గంజాయి ఒక కంటైనర్ లారీలో ఉన్నట్లు గుర్తించారు. గంజాయి, లారీ సీజ్ చేసి డ్రైవర్‌ను అరెస్టు చేసి విచారించారు. నర్సీపట్నం ఏజెన్సీ ప్రాతం నుండి హర్యానాకు గంజాయి రవాణా చేస్తున్నారని చెప్పారు. అయితే లారీలో మరో వ్యక్తి ఉన్నాడని అతను పరారీలో ఉన్నాడన్నారు. గంజాయి సుమారుగా విలువ రూ. 13 లక్షల 50 వేలు, కంటైనర్ లారీ రూ. 30 లక్షలు ఉంటుందని చెప్పారు. బొమ్మూరు సిఐ పి. కాశీ విశ్వనాథం పోలీసు సిబ్బందిని ఎస్సీ అభినందనలు.

# ముస్సిపల్ చైర్ పర్సన్ భానుప్రియపై వీగిన అవిశ్వాస తీర్మానం

## గైర్ హాజరైన ఆరు మంది వ్యతిరేక వర్గ కౌన్సిలర్లు



విజయ దుందుభి మోగించి అనంతరం విజయ సంకేతం చూపిస్తున్న ఎంపీ గురుమూర్తి రాంకుమార్ రెడ్డి, చైర్పర్సన్ భానుప్రియ

**వెంకటగిరి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త** మున్సిపల్ చైర్ పర్సన్ నక్క భానుప్రియ పై పెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయింది. చైర్పర్సన్‌కు అనుకూలంగా 19 మంది సమావేశానికి హాజరై మద్దతు తెలిపారు. చైర్ పర్సన్ పై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు ప్రత్యర్థివర్గం చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. మాజీ మున్సిపల్ చైర్పర్సన్, 15 వ వార్డు కౌన్సిలర్ అయిన దొంతు శారద నేతృత్వంలో చైర్ పర్సన్ పై అవిశ్వాస తీర్మానం పెట్టించాలని జిల్లా కలెక్టర్ కు 16 మందితో వినతి పత్రం అందజేయడం పాఠకులకు తెలిసిందే. అయితే 16 మంది కౌన్సిలర్లను దొంతు శారద చేయి జార్చుకున్నారు. నక్క భానుప్రియ అనుకూలంగా 19 మంది కౌన్సిలర్లు మద్దతు తెలిపారు. వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త నేదురుపల్లి రామ్ కుమార్ ఒడ్డి జోక్యం చేసుకొని 19 మంది కౌన్సిలర్లను కూడగట్టారు. మున్సిపాలిటీలో 25 మంది కౌన్సిలర్లు వైయస్సార్‌కాంగ్రెస్ పార్టీకి చెందినవారే. అయితే ముగ్గురు తెలుగుదేశం పార్టీలో చేరారు. మరో ముగ్గురు దంతు శారదకు మద్దతు తెలిపారు. అయితే చైర్ పర్సన్‌కు వ్యతిరేకంగా ఉన్న ఆరు మంది కౌన్సిలర్లు సమావేశానికి హాజరు కాలేదు. అవిశ్వాస తీర్మానం వీగిపోవడం ఆనందంగా ఉంది అనిచైర్పర్సన్ నక్క భానుప్రియ అన్నారు. నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి చొరవ వల్లనే నాకు మరల పదవి నిలిచింది అని ఆమె తెలిపారు. అవి శ్వాస తీర్మానం కార్యక్రమంలో ఎంపీ గురుమూర్తి, ఎమ్మెల్సీ మురళీధర్, పాల్గొన్నారు. చైర్పర్సన్ భానుప్రియ కు రాంకుమార్ రెడ్డి అభినందనలు తెలిపారు. మున్సిపల్ కార్యాల వద్ద ఎలాంటి సంగతులు రాకుండా డీఎస్పీ గీత, సీఐ ఏవి రమణ, ఎస్సైలు సుబ్బారావు, గోపి సిబ్బంది బందోబస్తు ఏర్పాటు చేశారు.

# నృసింహుని వసంతోత్సవాలకు వేదమంత్రాలతో అంకురార్పణ



**పెంచలకోన(రాపూరు),ఏప్రిల్9ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి వారి వసంతోత్సవాలకు మంగళవారం సాయంత్రంవేదమంత్రోచ్ఛరణలతో అంకురార్పణ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో బాగంగా సాయంత్రం 6 గంటలకు అనుజ్ఞ, విష్వక్సేనారాధన, పుణ్యాహావచనం, ఆగ్నిఆరాధన,రక్షాబంధనం, మృత్సంగ్రహణం నిర్వహించారు. అనంతరం స్వామి వారి ఉద్యానవనం నుండి పుట్టమన్ను తీసుకోని వచ్చి ఆలయ అర్చక స్వాములు,వేదపండితుల వేదమంత్రోచ్ఛరణల మధ్య వసంతోత్సవాలకు అంకురార్పణ కార్యక్రమం నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గోని స్వామివారిని దర్శించుకోని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, ఎఇ వినోద్, సిబ్బంది వెంకటసుబ్బయ్య,నరసింహా, హర్షా,ఆలయ ప్రధానార్చకులు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, అర్చక స్వాములు శశి స్వామి, మధు స్వామి, వినోద్ స్వామి, వెంకట బాలజీ స్వామి, వర్ధన్ స్వామి, నాగరాజు స్వామి, సాయి స్వామి తదితరులున్నారు.

# వాడి, వేడిగా జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశం

## మంత్రి కొండపల్లి , చైర్మన్ చిన్న శ్రీను మధ్య మాటల యుద్ధం

**విజయనగరం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త ప్రతినిధి :** ఇవాళ జరిగిన జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశంలో సరి కొత్త సంఘటన ఆవిష్కృతం అయింది... గత నాలుగేళ్ళుగా జరగని సన్నివేశాలు చోటు చేసుకున్నాయి.. మంత్రి కొండపల్లి,చైర్మన్ చిన్న శ్రీను మధ్య మాటలు తూటాల్లా పేలాయి..పెన్షన్ ల విషయంలో ఇరువురి మధ్య వాగ్వి వాదం జరిగింది. ఈ సమావేశంలో పెన్షన్లు, 15 వ ఆర్థిక సంఘం నిధులు విడుదల పై మంత్రి కొండపల్లి మాట్లాడుతూ వైసిపి హయంలోనే 10 లక్షల పెన్షన్లు తొలగించారని , జడ్పీ ఎలాంటి నిధులు కేటాయింపులు ఇవ్వలేదనిఅన్నారు. దీనిపై జెడ్పీ చైర్మన్ చిన్న శ్రీను ఎదురుదాడికి దిగారు. చైర్మన్ తో పాటు మిగిలిన సభ్యులంతా కూటమి ప్రభుత్వం పై దాడికి దిగారు.అసలు ప్రభుత్వం వచ్చి చేసిందేమిటని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు సూపర్ సిక్స్ ఎక్కడ అమలు చేశారో చెప్పాలంటూ డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ అంబేద్కర్ జోక్యం చేసుకుని ఇరు వర్గాలకు నచ్చచెప్పారు. కాగా సమావేశంలో తాగునీరు, పెన్షన్లు, విద్యుత్, సరఫరాల శాఖ, డి ఆర్ డి ఏ, డ్వామా, విద్యా శాఖ, హౌసింగ్ తదితర అంశాలపై చర్చ జరిగింది.

# 11 నుంచి శుకబ్రహ్మాశ్రమంలో వార్షికోత్సవాలు

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 9 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో స్వర్ణముఖి నదీ ఒడ్డున వెలసిన శుకబ్రహ్మాశ్రమం లో ఈ నెల 11 నుంచి 16 వరకు 27వ ఆరాధనోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆశ్రమ నిర్వాహకులు విద్యాస్వరూపానందగిరి స్వామి, పీఠాధిపతి పరిపూర్ణానందగిరి స్వామి వివరించారు. ఏడాది భక్తుల భాగస్వామ్యంతో నిర్వహిస్తున్న ఉత్సవాలకు ఉమ్మడి తెలుగురాష్ట్రాల నుంచే కాకుండా కర్నాటకలోని పలు ఆశ్రమాల నుంచి పాతికమంది పీఠాధిపతులు హాజరౌతున్నట్లు స్వామి వివరించారు. ఆశ్రమానికి విశేష స్పందన ఉందన్నారు. దేశ నలుమూలల నుంచి పేరెన్నిక గన్న పీఠాధిపతులు వస్తున్నారన్నారు. గురుదేవులు పూజ్య శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వామి 27వ పుణ్యారాధన, స్వామి 112 జన్మదినోత్సవం,75వ ఆశ్రమ వార్షికోత్సవం ఈ నెల 11 నుంచి 26 వరకు జరుగుతుందన్నారు.ఆశ్రమ వృద్ధ పీఠాధిపతి విద్యాస్వరూపానందగిరి సారథ్యంలో కార్యక్రమాలు నిర్వహించబడుతుందన్నారు. శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో ఆశ్రమంను విద్యాప్రకాశానందగిరి స్వామి ఏర్పాటు చేసి 74 వసంతాలు పూర్తి అయిన సందర్భంగా నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో కొన్ని కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు సంపూర్ణానందగిరిస్వామి వివరించారు. కాగా రాబోవు 75వ సంవత్సర కానుకగా నిర్వహించాల్సిన కార్యక్రమాలకు సంబంధించి ఈ వార్షికోత్సవ సభల్లో చర్చించటం జరుగుతుందన్నారు.ఇక ఆశ్రమం భక్తుల సేవల్లో తరిస్తుందన్నారు. వ్యవస్థాపకుల అభిమతం మేరకు చక్కటి కంటి ఆసుపత్రిని నిర్మించామన్నారు. ప్రతి నెల ఓ కుగ్రామంలోని గిరిజన కాలనీలో కంటి వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నామని స్వామి వివరించారు. ఈ ఏడాది వార్షికోత్సవానికి పీఠాధిపతులే కాకుండా ఆశ్రమ భక్తులు విశేష సంఖ్యలో పాల్గొంటారని వారికి అన్ని రకాల సదుపాయాలు కల్పించినట్లు స్వామివివరించారు.5న 25 మంది యతీశ్వరులకు పూజలతో కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రోజు వారి కార్యక్రమాలు: ఆశ్రమంలో రోజు వారి ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు స్వామి వివరించారు. ఉదయం సుప్రభాతం, ధ్యానంతో కార్యక్రమాలు ప్రారంభమౌతాయన్నారు. 6గంటల వరకు మంత్రజపం, 7,30గంటల వరకు గీతాపారాయణం, 9 నుంచి 11 గంటల మధ్యమహాత్ముల ప్రవచనాలు, 11 గంటల నుంచి 12గంటల వరకుపూజ, హారతి, మధ్యాహ్నం 3 నుంచి 4గంటల మధ్య భజన సంకీర్తన తరువాత సత్యసాయి సేవా సమితి చే భజనలు సంకీర్తనలు నిర్వహించబడుతుందని వివరించారు. విద్యాస్వరూపాందగిరి స్వామి పర్యవేక్షణలో కార్యక్రమాలను రూపొందించి అమలు చేస్తున్నామని వివరించారు.

# పెనుబర్తి అంగన్‌వాడీలో పోషణ్ ఫక్వాడా

**పెనుబర్తి(రాపూరు),ఏప్రిల్9ప్రభాతవార్త** రాపూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధి లోని గోనుపల్లి సెక్టార్ లోని పెనుబర్తి గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం పోషణ్ ఫక్వాడా కార్యక్రమం నిర్వహించారు. ప్రాజెక్ట్ అధికారిణి సునంధ ఆదేశాలతో సెక్టార్ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ చిన్నారులలో పోషణా లోపం లేకుండా వుండేందుకు ఈ పోషణ్ ఫక్వాడా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో పలువురు అంగన్ వాడీ కార్యకర్తలు,ఆయాలు, చిన్నారులు,వారి తల్లితండ్రులు తదితరులున్నారు.

# కండలేరులో47.372 టియంసిల నీటిమట్టం

**కండలేరుడ్యాం(రాపూరు),ఏప్రిల్9ప్రభాతవార్త**

మండలంలోని కండలేరు జళాశయంలో మంగళవారం ఉదయం 6 గంటలకు 47.372 టీయంసీల నిటిమట్టం నమొదు అయినట్లు కండలేరు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. జళశయంనుండి అవుట్‌ఫ్లోగా హెడ్ రెగ్యులేటర్ నుండి 1340 క్యూసెక్కులు,లో లెవల్ స్లూయిస్ ద్వారా 50 క్యూసెక్కులు,హైలెవల్ కెనాల్ ద్వారా 30 క్యూసెక్కుల చొప్పున మొత్తం 1420 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఎఇ తిరుమలయ్య తెలిపారు.

# సెల్లటూరులో పోషణ్ ఫక్వాడా ర్యాలీ



**సెల్లటూరు(రాపూరు),ఏప్రిల్9ప్రభాతవార్త** మండలలోని సెల్లటూరు అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం పోషణ్ ఫక్వాడా ర్యాలీ నిర్వహించారు. రాపూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి సునంధ ఆదేశాల మేరకు వేపినాపి సెక్టార్ సూపర్‌వైజర్ సౌజన్య కంభాలపల్లి సచివాలయం పరిధిలోని సెల్లటూరులో ఈ పోషణ్ ఫక్వాడా ర్యాలీ నిర్వహించారు. పోషకాహారం లోపం లేకుండా చూడటమే ఈ పోషణ్ ఫక్వాడా కార్యక్రమం ముఖ్య ఉద్ధేశమని ఆమె తెలిపారు. ప్రతి ఒక్కరు మంచి పోషకాహారం తీసుకోవాలి అన్న విషయాలను తెలియచెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, చిన్నారుల తల్లులు,గర్భవతులు, బాలింతలు వున్నారు.

# రేషన్ కార్డు ఇకేవైసీ స్టేటస్‌కు ఈ నెల 30వ తేదీ వరకే గడువు

**విజయవాడ,ఏప్రిల్9,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు రేషన్ కార్డే ప్రామాణికం, ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు అందులో వివరాలు నవీకరించాల్సి ఉంటుంది. చిన్న పిల్లలను చేర్చడం, చనిపోయిన వారి పేర్లను తొలగించాలి. అప్పుడే పథకాలకు ఎంత మంది అర్హులు వంటి విషయాలు తెలుస్తాయి. ఈకేవైసీ పెండింగ్ ఉన్న వారి జాబితా ఇప్పటికే రేషన్ డీలర్ల వద్ద ఉంది. వారి వద్దకు వెళితే వివరాలు నమోదు చేస్తున్నారు. చిరునామా మారిపోయిన వారి పేర్లు పెండింగ్‌లో ఉంటున్నాయి. ఇలాంటి వారు ఆన్‌లైన్లో ఈకేవైసీ స్టేటస్ సొంతంగా తెలుసుకోవచ్చని అధికారులు సూచిస్తున్నారు. రేషన్ డీలర్/ ఎండీయూ వాహనంలో ఈ పోస్ యంత్రం ఉంటుంది. దానిలో మీ రేషన్‌కార్డు వివరాలు నమోదు చేస్తే సభ్యుల వివరాలన్నీ వస్తాయి. ఎరుపు రంగు గడియలో పేర్లు ఉంటే ఈకేవైసీ పెండింగ్‌లో ఉన్నట్లు. ఆకుపచ్చ రంగులో ఉంటే వారిది ఈకేవైసీ పూర్తయినట్లే. ఎరుపు రంగు గడిలో పేరు ఉన్న వారు వేలిముద్ర వేస్తే వారి ఈకేవైసీ పూర్తవుతుంది.

# ఘాటుగా రైల్వే వినియోగదారుల సమావేశం





రైల్వే ప్రయాణికుల సమస్యలను యాజమాన్యంతో చర్చిస్తున్న ఎమ్మెల్యే జయరాం

**గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 9,ప్రభాతవార్త** సుదీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న రైల్వే ప్రయాణికుల సమస్యలను స్థానిక ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం రైల్వే యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లారు. దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ 156వ వినియోగదారుల సమావేశం బుధవారం డిఆర్ఎం కార్యాలయంలో జరిగింది. ఒపక్క వేసవి ఉష్ణోగ్రతలు హాట్‌హాట్‌గా ఉంటే మరోపక్క సమావేశంలో పాల్గొన్న సభ్యులు లేవనెత్తిన ప్రజా సమస్యలతో ఘాటుఘాటుగా సమావేశం సాగింది. వినియోగదారుల కమిటీ చైర్మన్/డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా, కార్యదర్శి సీనియర్ డిసిఎం మనోజ్‌లు పాల్గొన్న సమావేశంలో ముందుగా డివిజన్ నైసర్గిక స్వరూపాన్ని, డివిజన్ సాధిస్తున్న ప్రగతిని, అభివృద్ధి పనులను సమావేశానికి వివరించారు. మొత్తం 16మంది సభ్యులు పాల్గొన్న సమావేశంలో ఎంఎల్‌సి భూమిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డి స్థానిక ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం గుంతకల్లు నియోజకవర్గంలో దీర్ఘకాలంగా రైల్వే ప్రయాణికులు, ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలను సమావేశం దృష్టికి తీసుకొచ్చారు.

# ధైర్యంగా ఉండు లిటిల్ వారియర్ - జూనియర్ ఎన్టీఆర్

**విజయవాడ,ఏప్రిల్9,ప్రభాతవార్తప్రతినిధి:** ధైర్యంగా ఉండు లిటిల్ వారియర్ అని జూనియర్ ఎన్టీఆర్ బుధవారం పోస్టు పెట్టారు. అగ్నిప్రమాదంలో గాయాలైన పవన్ కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్‌కు ప్రస్తుతం సింగపూర్‌లో చికిత్స కొనసాగుతోంది. మార్క్ కోలుకోవాలని కోరుకుంటూ సినీనటుడు ఎన్టీఆర్ పోస్ట్ పెట్టారు. ” సింగపూర్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో మార్క్ చిక్కుకున్నాడని తెలిసింది.

# తిరుపతి పారిశుధ్యం మెరుగుపరచండి

**తిరుపతి,ఏప్రిల్ 9ప్రభాత వార్తప్రతి నిధి:** అంతర్జాతీ యస్థాయిలో తిరుపతి నగరం అభివృద్ధిచెందిందని, ప్రపంచ యాత్రాస్థలం కూడా కావడంతో ఇక్కడ స్వచ్ఛత, పారిశుధ్యానికి ప్రాధాన్యత నివ్వాలని లక్ష్యంతో గత టిటిడి పాలక మండలి కార్మికులను కేటాయించింది. 1,700మంది పారిశుధ్య కార్మికులను తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్‌కు పంపే విషయంలో గత టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి నిర్ణయం తీసుకుని ఆమోదించారు. తిరుపతి నగరం పారిశుధ్యం మెరుగుపరిచే ఉద్దేశ్యంతో తీసుకున్న నిర్ణయాలపై అప్పటి బిజెపి నేత, ప్రస్తుత టిటిడి బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి హైకోర్టు లో వేసిన కేసును వెనక్కుతీసుకోవాలని వైసిపి నేతలు ఆయన కాళ్ళు మొక్కి వినూత్న నిరసన తెలిపారు. బుధవారం ఉదయం తిరుపతి తిలక్‌రోడ్డులో బిజెపి భానుకాళ్ళను వైసిపి యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు ఉదయ్‌వంశీ, గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు మద్దాలి శేఖర్ రాయల్, రాష్ట్రమహిళ విభాగం.


**AMARAVATI DEVELOPMENT CORPORATION LIMITED (ADCL)**
(CIN Number: U93000AP2015SGC105535), Email: ccdmc.amaravati@gmail.com, Website: https://adcl.in
54-15-1, Venkateswara Nagar, Ring Road, Vijayawada, NTR Dist, Andhra Pradesh-520008.

**E-PROCUREMENT SHORT TENDER NOTICE No.04/HOD/UG&F/ADCL/2025-26, Dt. 09.04.2025**

**Name of the work:** Greenery Refurbishment works of AP Secretariat with one month Maintenance at Velagapudi, Amaravati. **ECV: Rs.97.25 Lakhs.** The above bid can be downloaded on "ap-eprocurement" portal from **10.04.2025 to 16.04.2025, 3.00 PM** and due date for submission of Bid on **16.04.2025 up to 3.30 PM**, bid opening is on **16.04.2025 @ 4.00 PM.** Please refer to **www.apeprocurement.gov.in** for details. For any further clarifications Contact: **Sri. V.S.Dharmaja**, Joint Director (i/c), ADCL Limited, Vijayawada, Mobile Number: **89777 50150.**

Sd/- Chairperson & Managing Director, ADCL, Vijayawada.

**ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY (APCRDA)**
Lenin Center, Governorpeta, Vijayawada-520002 (AP)

**E-PROCUREMENT TENDER NOTICE**

Tender invites the following bids which can be downloaded on AP e- Procurement portal as per the scheduled dates stated below.

| Sl.No | NIT NO | NAME OF THE WORK |
|---|---|---|
| 1 | 07/MAU61-ADMNOIS(INEU)/5/2025-IS,Dt:08.04.2025 | Supply & Installation of Trimble R980LT GNSS Rover Setup with Controller and Accessories (30 sets) for Lands Survey @ Amaravati" - Estimate Contract Value: Rs.3,41,25,000/-(Excl.of all taxes) |
| 2 | 08/CRDA-14023(34)/1/2025-ESM, Dt:08.04.2025 | Expression of Interest for Rejuvenation of waterbodies in Amaravati Capital City. |
| 3 | 09/CRDA-14023(41)/3/2018-AEO-LSE1-APCRDA, Dt:08.04.2025 | Expression of Interest for Engagement of Consultant for preparation of Detailed Project Report (DPR) for Establishment of Integrated solid Waste Management facility in Amaravati Capital City. |

The bids can be downloaded on AP e-procurement portal from **10.04.2025** to **25.04.2025** up to **14:00 Hrs**. Due date for submission of Bid 25.04.2025up to 15.00 Hrs, Technical bid opening **25-04-2025@16.00Hrs.** For further details Please refer to **www.apeprocurement.gov.in** and **www.crda.ap.gov.in**

Sd/- Commissioner, **APCRDA,** Vijayawada

**BEFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL**
Ground & 1st Floor, D.No. 31-31-21, Sri Narayana Bhavanam, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020

**O.A. 921/2023**

Between
Indusind Bank Limited
Rep by its Authorized Officer,
Sarpavaram Branch ...Applicant Bank
And
Sathi Adhinarayana Reddy JLG and 22 Others ...Defendants

**SUMMONS BY PAPER PUBLICATION FOR SHOWING CAUSE AS TO WHY THE RELIEFS PRAYED FOR SHOULD NOT BE GRANTED**

To
D21 Sathi Rajendra Reddy, S/o. Adhinarayana Reddy, Door No. 1-106, Pasalapudi Rayavaram Mandal, East Godavari District, Andhra Pradesh-533261.
D23 ORIGO COMMODITIES INDIA PRIVATE LIMITED, Registered Office at NO. 902, Kailash Building, 26 KG Marg, New Delhi-110001.

Whereas the applicant has instituted an application under section 19 of the Recovery of Debts due to banks and Financial Institutions Act, 1993 against you (Defendants) for recovery of sum of mentioned therein together with current and future interest and other reliefs. You are hereby summoned to appear and file written statement before this Tribunal at 10.30 am or at such time immediately thereafter according to the convenience of Tribubal on **04-06-2025** to answered the claim.

2. You are directed to collect the annexure on your appearance before the Tribunal.
3. If you intended to file any documents you may file the same with a list along with the written statement.
4. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a pleader / Advocate duly instructed.
5. Take notice that in default of your appearance on the day mentioned herein before, the proceedings will be heard and determine in your absence.

**Given under my hand and seal of the Tribunal on this the day of 4th April 2025 at Visakhapatnam**

**Signature of the Assistant Registrar**
**Debts Recovery Tribunal**
**Visakhapatnam**

వార్త

నైతిక విలువలు విడిచిపెట్టి పూజ చేసినా, జపం చేసినా, ధ్యానం చేసినా, అది భక్తి కాదు, రాక్షసభక్తి. కనుకనే రావణాదులు నాశనమయ్యారు.

-బెర్నార్డ్ షా

# న్యాయ చికిత్స

ఎవరికీ ఆట వస్తువు కాకుండా హుందాతనం కాపాడాల్సిన గవర్నర్‌గిరి ఇప్పుడు సుప్రీం ధర్మాసనం ముందు వెలవెలబోయింది. శాసన కర్తలు సభాముఖంగా తీసుకొచ్చే నిర్ణయాలను దాదాపుగా సమర్థించడమే గవర్నర్ పని. అలాకాకుండా శాసన సభా సంస్కరణలను బిల్లులను నెలల తరబడి తొక్కిపట్టి శాసనం అమలు కాకుండా చేయడంలో తమిళ నాడు గవర్నర్ ప్రవర్తించిన తీరును సుప్రీం ధర్మాసనం తప్పుపట్టింది. అంతేకాదు ఇన్నాళ్లూ తొక్కిపట్టి అటకెక్కించిన నిర్ణయాలన్నీ తక్షణమే అమలులోకి తెచ్చి ఆమోద ముద్ర వేయడం విశేషం.గతంలో గవర్నర్ అధికారాలపై చర్చించ డమే జరిగేది. కానీ ఈసారి అలాకాదు ఏకంగా గవర్నర్ ధోరణిని పక్కనపెట్టేశారు. రాష్ట్ర అసెంబ్లీ నుంచి వచ్చిన బిల్లులను పక్కకు బెట్టే వీటో అధికారం గవర్నర్‌కు లేదని సుప్రీం స్పష్టంచేయడం విశేషం. బిల్లులో వైరుధ్యమంటే దాన్ని తిరస్కరించవచ్చు. అయితే తమిళనాడు విషయంలో గవర్నర్ విచిత్రంగా ప్రవర్తించారు. తిప్పి పంపనూ లేదు. ఏకంగా పది బిల్లులను గవర్నర్ రిజర్వులో ఉంచు కున్నారంటే పాలనా సంస్కరణల్లో తీసుకొచ్చిన మార్పులు అవసరమా? లేదా?వాటిని అమలు చేయలా? వద్దా అనే అంశంపై గవర్నర్ స్పష్టతనీయలేదని అర్థమవుతోంది. బిల్లులపై నిర్ణయం చెప్పకుండా తన వద్దనే ఉంచుకోవడమంటే అక్రమమైనందున న్యాయవ్యతిరేకమైనందున గవర్నర్ చర్యలను అనుమతించలేదు. సదరు బిల్లులను గవర్నర్‌కు సమర్పించిన నాటి నుంచి వాటికి క్లియిరెన్స్ ఇచ్చినట్లు భావించాలని సుప్రీం హుకుం జారీ చేసింది. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో గవర్నర్‌ల పాత్ర చురుకుగా ఉండాలి. గవర్నరంటే ప్రభుత్వానికి ఓ స్నేహితుడిగా తత్వవేత్తగా ఉండాలేతప్ప రాజకీయ ప్రేరణతో పనిచేయరాదని హితవు పలికింది. గవర్నర్‌ల పాత్రపై ఆయా ప్రభుత్వాలకు పొసగని లక్షణాలుంటుంటాయి. వైరుధ్యాలు ఏర్పడిన సంగతులు ఈనాటివి కావు. అసలా గవర్నర్ వ్యవస్థే అనవసరమనే అభిప్రాయాలు దాదాపు 50,60 ఏళ్లుగా వ్యక్తమవుతున్నవే. ఇటీవల కాలంలో పశ్చిమ బెంగాల్, తమిళనాడు రాష్ట్రాలలో ప్రభుత్వానికి, పాలకులకు పొత్తు పొసగలేదు. అలా ఉన్నాయని ప్రభుత్వం ఎన్నడూ కావాలని గవర్నర్ వ్యవస్థను చిన్నచూపు చూడలేదు. కొంతకాలం క్రితం తెలంగాణలో గవర్నర్‌కు పాలకులకు మధ్య పంతాలు, పట్టింపులు వ్యవస్థ కొనసాగింది. ప్రస్తుతం సజావుగానే నడుస్తోంది. గవర్నర్‌లను కేంద్ర ప్రభుత్వం నియమిస్తుంది కనుక వారి మడుగులొత్తే వ్యవస్థగా గవర్నర్ వ్యవస్థను తన కన్నుసన్నల్లో కేంద్రం నడిపించుకుంటోందనే ఆరోపణలుండేవి. కొన్ని సందర్భాల్లో తెలంగాణ, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల్లో స్థానిక పాలకులకు కేంద్ర పాలకులకూ మధ్య వైరుధ్య భావనలు ఉండడం, గవర్నర్‌లు కూడా వాటిలో మమేకమయ్యారా? అనిపించే విధంగా వారి ప్రవర్తన ఉండేది. ఇలా జరగడం ఇప్పుడేకాదు. గతంలోనూ ఇలాంటి సందర్భాలుండనే ఉన్నాయి. అయితే గత కొద్ది రోజులుగా పలు రాష్ట్రాల్లో పాలకులకు, గవర్నర్లకు మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటోంది. నిజానికి శాసనసభకు ఎగువన ఉండే గవర్నర్‌కు పాలకుల మీద కార్పణ్యం తెచ్చుకునే అవసరమే కాన రాదు. ఎందుకో దాదాపు 15యేళ్ల నుంచి గవర్నర్‌లపై పాలకులు సుప్రీం కోర్టు గుమ్మం ఎక్కాల్సి వస్తోంది. ఏది ఏమయినా ఈసారి మాత్రం గవర్నర్ వ్యవస్థ మీద పాలకులు ఎదురు తిరగడం సుప్రీం ధర్మాసనం ఎదుట తమ వాదనను కూలంకషంగా వినిపించడం, అదే స్థాయిలో సుప్రీంకోర్టు న్యాయమూర్తులు ఈ అంశంపై తీర్మానం చేశారు. మంత్రిమండలి సలహామేరకు తనకు చేరే ఏ బిల్లునైనా రాష్ట్రపతి ఆమోదం కోసం నిలిపి ఉంచాల్సి వస్తే అందుకు గవర్నర్ తీసుకోదగిన అత్యధిక గడువు ఒక నెల రోజులు మాత్రమేని ధర్మాసనం తేల్చేసింది.కానీ గవర్నర్ పదవితో ప్రభుత్వాలను ఇబ్బందిపెట్టే చర్యను ధర్మాసనం సమ్మతించలేదు. ఏకపక్ష చర్యగానే భావించింది. జస్టిస్ జె.బి పర్దీవాలా, జస్టిస్ ఆర్. మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం పెండింగ్‌లో ఉన్న పది బిల్లులను గవర్నర్ ఆమోదం పొందినట్లే భావించాలని తీర్పుచెప్పింది. శాసన సభ ఆమోదించిన బిల్లులపై గవర్నర్ ర్యాటిఫై చేసేందుకున్న గడవును అత్యున్నత న్యాయస్థానం నిర్దేశించడం దేశ చరిత్రలో ఇదే ప్రథమం. రాజ్యాంగంలోని 200 అధికరణం బిల్లులపై చర్యలు తీసుకోకుండా ఆలస్యం చేయడమంటే రాష్ట్రంలో శాసన నిర్మాణ వ్యవస్థను గవర్నర్‌కు అవరోధించవచ్చుననే భాష్యం చెప్పుకోరాదన్నది వారి ఉద్దేశం. గవర్నర్ తమకు సంక్రమించిన కాలనిర్దేశిత వ్యవధుల్ని పాటించకపోతే తప్పనిసరిగా కోర్టులు 'న్యాయసమీక్ష' చేయాల్సి వస్తుంది. గవర్నర్‌కు ప్రత్యేక విచారణాధికారాలు ఏవీ లేవన్నది అదే అధికరణ స్పష్టంచేస్తోందని వెల్లడించారు. తొలిసారి సమర్పించిన బిల్లును పూర్తి సమాచారం కోసం తిప్పి పంపడం గవర్నర్ విధి కాని మరోసారి అదే బిల్లు ప్రభుత్వంనుంచి వస్తే అనుమతించడం తప్ప గవర్నర్‌కు ప్రత్యేక అధికారాలులేవు. సుప్రీంకోర్టు ఈ వ్యవహారాన్ని తేల్చనట్లయితే ఇప్పటికే మూడేళ్లుగా నాన్చివేతలో ఉన్న బిల్లులన్నీ మరోమూలకి చేరి ఉండేవి. కానీ సుప్రీం కోర్టు ఈ వ్యవహారాన్ని కొలిక్కితెచ్చి తమకున్న విశేషాధికారాలతో నిర్ణయం ప్రకటించేసింది. రాజ్యాంగం ఎంత ప్రయోజనకారియైనా దాని అమలు చేసేవారిని బట్టే అదెంటో తెలుస్తుందని డా.అంబేద్కర్ సూక్తిని సుప్రీం కోర్టు తన తీర్పులో ఉదహరించింది. గవర్నర్ పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి కట్టుబడే ఉండాలన్న ఒకే ఒక సూచనతో సుప్రీం గవర్నర్ పాత్ర గురించి విశ్లేషించగలగడం ఇకపై పాలకులకు గవర్నర్‌కూ మధ్య ఇలాంటి వైరుధ్యాలు తలెత్తవని ఆశిద్దాం.

మనకుగల శక్తిని బట్టి మనలను మనం అంచనా వేసుకుంటాం. మనం చేసిన పనులను బట్టి ఇతరులు మనలను అంచనా వేస్తారు.



జేన్ పోర్టర్

మనిషి జ్ఞానం కోసం అన్వేషించాలి తప్ప, జ్ఞానం అతని కోసం అన్వేషించదు.



పాస్కల్

## ప్రజావాక్కు



### ట్రంప్ దెబ్బకు కంపించిన మార్కెట్

నిన్న ప్రపంచ మార్కెట్ ఏనుగులు కుమ్మేసిన అరటి తోటలా తయారైంది. ఒక్క భారత్ స్టాక్ మార్కెట్‌లోనే పదమూడు లక్షల కోట్ల రూపాయల మేరకు మదుపరులు నష్టపోయారు. మిగతాదేశాల పరిస్థితి కూడా ఇదే. కోవిడ్ తర్వాత మార్కెట్ ఈ రేంజ్‌లో నష్టపోవడం ట్రంప్ నిర్ణయాలప్రభావమే.ఆయన సొంత దేశంకూడా ఇలానే నష్టాన్ని చవిచూసింది. అమెరికాలో పలుచోట్ల ఆయనకు వ్యతిరేకంగా ప్రదర్శనలు జరిగాయి. బ్లాక్ మండేగా చరిత్రలో నిలిచిపోయేలా నిన్నటి మార్కెట్ దివాళాకు కర్త, కర్మ, క్రియగా ట్రంప్ ఒక్కడే నిలవడం విశేషం. అయినా అందుకు ఆయన గర్వపడినట్టే ఉన్నారు. మళ్లీ చైనాను బెదిరిస్తున్నారు. మరిన్ని సుంకాలు ఆ దేశపు ఎగుమతులపై పెంచుతానంటూ. అమెరికా మొదలెట్టిన సుంకాలపెంపు, వాటికి ప్రతిగా పలుదేశాలు తలపెట్టిన ప్రతీకార సుంకాల పెంపుతో వాణిజ్యం ఒడిదుడుకులకు లోనయింది.

-డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

### రుణ యాప్‌లతో పెరుగుతున్న ఆత్మహత్యలు

తెలుగురాష్ట్రాలలో సులభ లోన్‌యాప్‌ల హవా యథేచ్ఛగా సాగుతోంది. తక్కువ్వడ్డీ,ఎలాంటి షూరిటీఅవసరం లేకుండా సులభతర విధానంలో క్షణాలలో ఋణాల మంజూరు వంటి కారణాల వలన యువత సులభంగా ఈ యాప్‌ల ఉచ్చులోపడిపోతున్నారు. ఋణాలను మంజూరు చేశాక, అసలు వడ్డీవిధానాన్ని బయటకు తీసుకువచ్చి ఒక రూపాయికి నాలుగింతలు వసూలుచేస్తున్నారు. ఒకవేళ వడ్డీని సకాలంలో చెల్లించకపోతే, ఫోన్లుచేసి అసభ్యకర, విచక్షణారహిత సంభాషణలతో మనోవేదనకు గురిచేస్తున్నారు. ఇటువంటి వేధింపులకు తట్టుకోలేక కొంతమంది మహిళలు ఆత్మహత్యలకు పాల్పడిన ఘటనలు కుడా ఉన్నాయి.

-సి. హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### పుస్తకాలపై ఆసక్తి పెంచాలి

ఈ రోజుల్లో యువత పుస్తకాలు చదవడం లేదు. విద్యార్థులు వ్యక్తిత్వ వికాసం కొరకు ఇకిగై, ద సీక్రెట్, ది అల్ కెమిస్ట్, ఆటమిక్ హాబిట్స్, కాంపౌండ్ ఎఫెక్ట్ వంటి పుస్తకాలు చదవాలి. తెలుగుగీక్స్, తెలుగు బడి వంటివి చానల్స్ చూడాలి.గొప్పవ్యక్తులఆత్మకథలుచదవాలి. పుస్తకాలు చదవడం వలన తెలివితేటలు పెరుగుతాయి.

-పి. నర్సింహా రెడ్డి, నల్లగొండ జిల్లా

### ప్రభుత్వాలు అప్రమత్తంగా ఉండాలి

జాతీయ దర్యాప్తుసంస్థ ఇచ్చిన తీర్పును కొట్టివేయాలని 2013 ఫిబ్రవరిలో దిల్‌సుక్ నగర్ జంట పేలుళ్ల నిందితుల అర్జీలను తెలంగాణా రాష్ట్రహైకోర్టును తిరస్కరించి బాంబుదాడికి పాల్పడి పద్దెనిమిది మంది మరణానికి, అనేక మంది గాయపడడానికి కారణమైన అయిదుగురికి ఉరిశిక్ష వేయడం న్యాయం, ధర్మ సమ్మతమే.దేశాన్ని అస్థిరతచేయడానికి అనేకఉగ్రవాద సంస్థలు పుట్టుకొస్తున్నాయి. ఈపేలుళ్లకు చెందిన సూత్రధారిగా చెప్పబడుతున్న కర్ణాటకకు చెందిన రియాజ్ భత్కల్ పాకిస్థాన్‌కు పారిపోయి తలదాచుకున్నాడని వార్త. హైకోర్టు తీర్పుపై సుప్రీం కోర్టులో సవాల్ చేయడానికి దోషుల తరపు న్యాయవాదులు తయారుగాఉన్నారు.అక్కడ ఇంకెంతకాలం గడుస్తుందో. కాలాయాపన చేయడం మన కోర్టులకు అలవాటే. ఆలస్యమైనా హైకోర్టు తీర్పుమిక్కిలి హర్షించదగినది. పరాయి దేశాల దాడుల కంటే దేశంలోని ఉగ్రవాద సంస్థల వల్ల ముప్పు ఎక్కువై శాంతి భద్రతలకు విఘాతం కలుగుతోంది. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఎప్పటికి అప్రమత్తతో ఉండాలి.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### స్థానికులకే ఉద్యోగాలు

అమెరికా తమ స్వీయ పొరపాట్లతో తను కూర్చున్న కొమ్మను తానే నరుక్కుంటున్నది.అమెరికాలో వలసదారులను పంపాలని స్థానికత కలిగిన జనానికి ఉద్యోగాలు ఇవ్వాలి అని ట్రంప్ వేసిన పన్నాగం రివర్స్ కొట్టింది. అక్కడ స్థానికులు ఆందోళన బాట పట్టడం ట్రంప్‌కు మింగుడు పడకపోగా ఆహార పదార్థాల రేట్లు నిత్యావసర వస్తువుల ధరలు మిన్నంటుతున్నాయి. ఇప్పుడు అమెరికా ట్రంప్ చేయాల్సిందేమిటి అక్కడి పౌరులకు స్వేచ్ఛను కల్పించడమే. ఏ దేశమైన అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లగాభావించిముందుకుపోవాలి.అయినాఅమెరికా వలసదారులకష్టాన్నివాడుకొనిఅభివృద్ధిచెందిందిఅని గుర్తుంచుకోవాలి.

-భారత అవినాష్, జనగామ

### స్టడీ మెటీరియల్ సరఫరా చేయాలి

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రతి ప్రభుత్వ కళాశాలలోని లెక్చరర్‌లకు వివిధ గురుకులల్లోని ఎస్సీ,ఎస్టీ, బీసీ మైనారిటీ గురుకులాలలోని లెక్చరర్లకు వారి సబ్జెక్టులను బట్టి స్టడీ మెటీరియల్ రూపొందించాలి. ఆడియో వీడియోలను కూడా రూపొందించాలి. ఈవేసవి సెలవుల్లో సబ్జెక్టు మెటీరియల్ రూపొందించాలి. దృష్టిలోపం కలిగిన లెక్చరర్లకు రీడర్ అలవెన్స్ పెంచాలి.

-రాపాక రవీందర్, జనగాం

మన వి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)


# ఇల్లు, ఒళ్లు గుల్ల.. తాగుడు మానడం కల్ల!

ఈ ఏడాది ఎలాగైనా మద్యం ద్వారా రాష్ట్ర ఖజానాకు రూ.60వేల కోట్లు సమకూర్చుకోవాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తుంది. రాష్ట్ర ఆర్థిక తోడ్పాటుకు మద్యం ఆదాయంపైనే భారం వేసుకున్నారు. బడ్జెట్లో 20శాతం ఆదాయం లిక్కర్ ద్వారానే సమకూర్చుకోవాలని జిల్లాల వారీగా టార్గెట్ విధిస్తూ ధరల పెంపు కొత్త కంపెనీలకు అనుమతితో ముందుకు సాగుతుంది.ఈ పరిణామాలను బట్టి చూస్తే ప్రభుత్వా(పాలకు)లు మారినా వారి విధానాలలో పెద్దగా మార్పు కనిపించడం లేదని, ప్రజా ఆరోగ్యానికి గొడ్డలి పెట్టుగా మారిన మద్యం మహమ్మారిని నియంత్రించాల్సింది పోయి అధిక ఆదాయ వనరుగా ఎంచుకోవడం ఎంత మాత్రం సమాజానికి శ్రేయస్కరం కాదు. ఎన్నికల ముందు అధికారంలోకి రావడానికి ఇచ్చిన మద్య నియంత్రణ హామీకి తిలోదకాలు ఇచ్చినట్లే అవుతుందని మేధావులు, విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మద్య మహమ్మారి బాధితులు వెలకట్టలేని మనోవేదనకు లోనవుతున్నారు.



మేకిరి దామోదర్

తెలంగాణ రాష్ట్రంలో మద్యం ఏరులైపారుతోంది. వేసవిలో తాగునీరుకు కొరతుంది కానీ మద్యానికి కొరతనేది లేదు గాకలేదు. 'కవితకేదీ కాదు అనర్హం' అని ఓ కవి అన్నట్లు మద్యం తాగుడు కెవరు కారు అనర్హం అన్నట్లుగా మారింది నేటి పరిస్థితి. తెలంగాణ సబ్బండ జాతి ఆర్థిక పరిస్థితితో సంబంధమే లేదు. (ఏదో కొద్ది మంది తప్ప). అందరి దారి ఆ(మద్యం)వైపే అన్నట్లుగా ఉంది. మద్యం షాపుల ముందు మాత్రం నిబంధనల బోర్డులు పేరుకే వేలాడుతుంటాయి. అంతేకాదు పాలనకు ధనం, రాష్ట్ర ఆర్థికవ్యవస్థకు అధిక ఆదాయాన్ని సమకూర్చే ఇంధనం కూడా ఇదే అనేది ఎవరు కాదనలేని వాస్తవం.పల్లె నుండి పట్నం వరకు వాడ వాడలా గల్లి గల్లీలో మద్యం షాపులు స్వాగతిస్తూనే ఉంటాయి. ఇందులోనూ రాయితీల వల విసిరి అమ్మకాలు పెంచుకోవడం, దేవతల పేరుతో షాపులు పెట్టి ఆకర్షించుకోవడంలో మార్గాలు అనేకం. పొద్దస్తమానం, రాత్రింబవళ్లు మద్యం విక్రయాలకు విరామం ఉండదు. దీనితో బలిసినోడు క్లబ్బుల్లో, బారుల్లో బొర్ల బట్టే, పేదోడు చీప్ లిక్కర్ తాగి ఇల్లు, ఒళ్లు, మరిచి చిందులేయ బట్టే!. అలా ఆరోగ్యాన్ని లెక్కచేయక సమాజంలోని అన్ని వర్గాల (కొందరుమినహా) పరిస్థితి ఎంతగా తయారైందంటే!. పుట్టుక చావు, పెండ్లి పేరంటం, శుభ అశుభ కార్యమేదైనా మద్యం (మందు) తాగాల్సిందే, తాగి ఊగాల్సిందే. అది లేకపోతే ఆ కార్యాలకు విలువే లేదు అన్నట్లుగా సమాజం తయారైంది. దీనికి వ్యక్తుల బాధ్యత, పాలకుల బాధ్యత లేదా! పాలితులు, పాలకులు ప్రజారోగ్యం గురించి పట్టించుకునే నాధుడే లేడు. దీనికి బానిసై ఎన్నో కుటుంబాలు, ఎంతోమంది జీవితాలు అర్థాంతరంగా ముగిసిపోయి, కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ప్రధానంగా యువత జీవితాలను నిర్వీర్యం చేస్తోంది. అలాగే సమాజంలోని అక్రమాలకు, దుర్మార్గాలకు, హత్యలకు, హత్యాచారాలకు, దోపిడికి, ప్రయాణ ప్రమాదాలకు వెరసి సమాజాన్ని చీడ పీడలా పట్టిపీడిస్తున్న ఈమద్యాన్ని నియంత్రిం(నిర్మూలిం) చకపోగా ఎవరు పట్టనట్టుగా ప్రవర్తిస్తున్న తీరు అమానుషం కాదా?అయినా నిర్లజ్జగా మద్యం అమ్మకాలు నానాటికి పెరిగిపోతున్నాయి. ఈ పాపంలో గత, నేటి పాలకుల పాత్ర అన్నట్లుగానే ఉంది. అలా అమ్మితేనేకదా రాష్ట్ర ఆర్థిక ప్రగతి పరుగులు తీసేది అని చెప్పకుండానే ఒప్పుకుంటున్నారు. తాడిచెట్టు తల్లి కాదు/ తాగినోడు మొగుడు కాదు/ ఈత చెట్టు ఇల్లు కాదు/ ఇవ్వనోడు దేవుడు కాదు/ ఓ గువ్వల చెన్న అనే.. ఈ యదార్థ మౌఖిక గేయం పట్టించుకోవడం లేదు నేటి ఆధునిక సమాజం. 2015 నుంచి తెలంగాణ లిక్కర్ ఆదాయ వివరాలుచూస్తే 2015-16 సం. ఆదాయం (కోట్లు)రూ.12,706.35, 2016-17సం.రూ.14,184.83 2025-26సం.రూ.60,000.00 కోట్ల(టార్గెట్)గా ప్రస్తుత ప్రభుత్వం ముందుకు వెళ్లతోంది. దక్షిణ భారతదేశంలో మద్యం విక్రయాల్లో తెలంగాణ మొదటిస్థానంలో ఉంది. ఢిల్లీలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఫైనాన్స్ పాలసీ (ఎన్ఐపిఎఫ్పీ) ప్రకారం రాష్ట్రంలో గతేడాది ఒక్కోవ్యక్తి సగటున మద్యంకోసం రూ.1,623ఖర్చుచేశారు. నేటిప్రభుత్వం అధికారంలోకి వస్తే ఈ పరిస్థితిని మార్చుతామని ఎన్నికల ముందు నేతలు అనేక సభల్లోచెప్పారు. కానీ వీరి పాలనలో కూడా రాష్ట్రంలో లిక్కర్ అమ్మకాలు పెరిగాయే తప్ప తగ్గలేదు. పైగా రాష్ట్రవ్యాప్తంగా బెల్టు షాపుల సంఖ్య కూడా పెరిగిందని చెప్తున్నారు. ప్రభుత్వం ఆదాయాన్ని ఆశిస్తున్నదే



తప్ప ప్రజల ఆరోగ్యాన్ని, వారి ఆర్థిక స్థితిగతులనుచూడడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఒకవైపు మద్యం తీసుకోవద్దని ఆరోగ్యాలు పాడు కాకుండా కాపాడుకోవాలని ప్రకటనల ద్వారా ప్రచారం చేస్తూ,మరోవైపున దాని వినియోగాన్ని పెంచుతుండటం గమనార్హం. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ ద్వంద్వ విధానంపట్ల సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరం (2025-26) రాష్ట్రప్రభుత్వ ప్రతిపాదిత బడ్జెట్లో20శాతం (60వేలకోట్లు) ఆదాయం మద్యం ద్వారా రాబట్టాలని సర్కారు నిర్ణయించింది. గత ఏడాది ఈ రూపంలో రూ.39,500 కోట్లు ఆదాయం సమకూరగా ఈసారి మరో 20 వేల కోట్ల వరకు అదనంగా లిక్కర్ ద్వారా సమకూర్చుకోవాలని ప్రభుత్వం భావిస్తుంది. ఆ మేరకు ఆబ్కారీ శాఖ ఆదాయ వనరుల పెంపుపై అధికారులకు దిశానిర్దేశం చేసింది. ధరల నిర్ణయ కమిటీ సిఫారసులకు తీసుకున్న ఆశాఖ మూడు ప్రతిపాదనలను సిద్ధంచేసి ప్రభుత్వానికి నివేదించినట్లు తెలుస్తుంది. ధరల పెంపు, కొత్త కంపెనీలకు అనుమతి, సాధారణ బార్లతోపాటు ఎలైట్ బార్లు వైన్స్‌ల సంఖ్య పెంచాలని ప్రతిపాదించింది. రాష్ట్రంలో ప్రస్తుతం 2,620మద్యం దుకాణాలు, 1000కి పైగా బార్లు, క్లబ్బులు టూరిజం హోటళ్లు ఉన్నాయి. 12,769 గ్రామపంచాయతీలు ఉండగా ఒక్కోగ్రామంలో అధికారికంగా ఐదు నుంచి పది వరకు బెల్ట్ షాపులు ఉన్నాయి. మొత్తంగా చూస్తే తెలంగాణ వ్యాప్తంగా దాదాపు లక్షకు పైగా బెల్టుషాపులు ఉంటాయని గణాంకాలు చెప్తున్నాయి. వీటి ద్వారా ఖజానాకు అన్ని శాఖల కంటే ఎక్కువ మొత్తం ఆదాయం సమకూరుతుంది. గత పదేండ్లలో దాదాపు రూ.2.5 లక్షల కోట్లకు పైగా ఆదాయం ఈ విభాగం నుంచిసర్కారుకు వచ్చింది. ప్రస్తుత ప్రభుత్వం సైతం ఆదాయం పెంపుపై ప్రత్యేక దృష్టిపెట్టింది.అందుకు సంబంధించి తగుచర్యలు తీసుకోవాలని నిర్ణయించింది. పైన నిర్ణయించిన మేరకు ధరలతోపాటు వైన్స్, బార్లసంఖ్య పెంచడం కొత్త కంపెనీలకు అనుమతులు ఇవ్వాలనే మూడు ప్రతిపాదనలు సర్కారు నిర్ణయంమేరకు గతంలో బీర్లపై 15శాతం ధరలను ఆబ్కారీశాఖ పెంచింది. 5శాతం పన్నులతో కలుపుకొని 19 శాతం వరకు బీర్లపై ఆదాయం రానుంది. అలాగే లిక్కర్‌పై 20నుంచి 25శాతం పెంచనుంది. ఇదిలా వుంటే తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ (టీజీబీసీఎల్) కొత్త లిక్కర్ బాండ్లకు నోటిఫికేషన్ జారీచేసింది. రాష్ట్రంలోఉన్న 2,620 మద్యం దుకాణాలు,1000పైగా బార్ల సంఖ్యను 25 శాతం వరకు పెంచాలని ప్రతిపాదించారు. అలాగే గుడుంబా, గంజాయి నియంత్రణ పకడ్బందీగా అమలు చేయాలని అధికారులు సర్కార్‌కు నివేదించారు. వీటిని అరికడితే గ్రామీణ ప్రాంతాల్లో చీప్‌లిక్కర్ అమ్మకాలు భారీగా పెరుగుతాయని భావిస్తున్నారు. ఇలా జిల్లాలవారీగా ఆబ్కారిశాఖ అధికారులకు ప్రతినెలా నిర్ణయించిన టార్గెట్లను చేరుకునేలా ఉన్నతాధికారులు పర్యవేక్షించాలని ప్రతిపాదించారు. ఈ ఏడాది ఎలాగైనా మద్యం ద్వారా రాష్ట్ర ఖజానాకు రూ.60వేల కోట్లు సమకూర్చుకోవాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తుంది. రాష్ట్ర ఆర్థిక తోడ్పాటుకు మద్యం ఆదాయం పైనే భారం వేసుకున్నారు. బడ్జెట్లో 20శాతం ఆదాయం లిక్కర్ ద్వారానే సమకూర్చుకోవాలని జిల్లాల వారీగా టార్గెట్ విధిస్తూ ధరల పెంపు కొత్త కంపెనీలకు అనుమతితో ముందుకు సాగుతుంది.ఈ పరిణామాలను బట్టి చూస్తే ప్రభుత్వా(పాలకు)లు మారినా వారి విధానాలలో పెద్దగా మార్పు కనిపించడం లేదని, ప్రజా ఆరోగ్యానికి గొడ్డలి పెట్టుగా మారిన మద్యం మహమ్మారిని నియంత్రించాల్సింది పోయి అధిక ఆదాయ వనరుగా ఎంచుకోవడం ఎంత మాత్రం సమాజానికి శ్రేయస్కరం కాదు. ఎన్నికల ముందు అధికారంలోకి రావడానికి ఇచ్చిన మద్య నియంత్రణ హామీకి తిలోదకాలు ఇచ్చినట్లే అవుతుందని మేధావులు, విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. మద్య మహమ్మారి బాధితులు వెల కట్టలేని మనోవేదనకు లోనవుతున్నారు. •

# సహజ సురక్షిత వైద్యం హోమియో!

రామ కిష్టయ్య సంగన భట్ల

హోమియోపతి వ్యవస్థాపకుడు డాక్టర్ హనీమాన్ జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం ఆయన జన్మించిన ఏప్రిల్ 10న ప్రపంచ హోమియోపతి దినోత్సవాన్ని జరుపుకుంటారు. నేడు ప్రపంచంలోని వందకు పైగా దేశాలలో హోమియోపతి వైద్యపద్ధతిని అనుసరిస్తున్నారు. హోమియోపతి రంగంలో ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఉన్నదేశం భారతదేశం. మలేరియావ్యాధి నివారణకు సింకోన బెరడుతో చేసిన మందువాడుతారని తెలుసుకున్న హనీమన్ ఆ బెరడు మలేరియాను ఏవిధంగా నివారిస్తుందో తెల్సుకోవాలనుకున్నాడు. అందుకోసం సింకోనా బెరడుతో కషాయం తయారు చేసుకొని తనమీద తన స్నేహితులమీద ప్రయోగాలు జరిపి, ఏ ఔషధమైతే ఆరోగ్యవంతునిలో ఒకవ్యాధి లక్షణాలను కలుగజేస్తుందో ఆ లక్షణాలున్న వ్యాధికి ఆ ఔషధం ఇచ్చినప్పుడు వ్యాధి నయమవుతుందని తెలుసుకున్నాడు. తన ప్రయోగ ఫలితాలను గురించి 1976లో లాన్సెట్ జర్నల్‌లో ప్రచురించడంతో పాటు, ఈ నూతన వైద్యవిధానానికి హోమియోపతిగా నామకరణం చేశాడు. హోమియోపతి అనేది గ్రీకు పదాల హోమియో నుండి ఉద్భవించింది. ఒక పదార్థం ఏబాధని కలిగిస్తుందో ఆ బాధని నివారించటానికి అదే పదార్థాన్ని మందుగావాడాలి అన్నది హోమియోపతి మూల సూత్రం. సారూప్య లక్షణ వైద్యం. హోమియోపతి నేడు పాటిస్తున్న అత్యంత ఆధునిక వైద్యవిధానం, ఇది వ్యాధి మూల కారణాన్ని పరిష్కరించడం ద్వారా రోగులకు లోపలి నుండి చికిత్స చేయగలదు. హోమియోపతి మందులు బాహ్య లక్షణాలను అదుపులో పెట్టటానికి ప్రయత్నించవు. బయటకి కనిపించే లక్షణాలకు మూల హేతువు ఏదో వాటిమీద పని చేస్తాయి.ఉదాహరణకు జ్వరం, దగ్గు మొదలైనవి బయటకి కనిపించే లక్షణాలు. ఈ లక్షణాలు పొడచూపగానే వాటిని వెంటనే అణచిపెట్టటానికి మందు వేసుకుంటే అసలు కారణంపై ప్రభావంచూపి, నయం కాగలదని ఆధునిక వైద్య శాస్త్రం కూడా అంగీకరిస్తుంది. హోమియోపతి మందులు ప్రకృతిలో లభించే మూలాల నుండి తయారు చేయబడతాయి. హోమియోపతి అనేది సురక్షితమైన, సున్నితమైన సహజమైన వైద్యం, హానిమన్ కనిపెట్టిన వైద్య సూత్రాలు నాలుగుఅవి 1.సారూప్య ఔషధ సిద్ధాంతం, 2.దీర్ఘ వ్యాధుల చికిత్స (మయాజమ్స్), 3.ఔషధాలను పొటెన్సీలుగా మార్చుట (పొటెంటైజేషన్), వ్యాధితీవ్రతను బట్టి ఎంత పొటెన్సీలో మందును ఇవ్వాలి, 4. డోసులను ఎప్పుడు ఎక్కడఎలాగ ఎన్ని ఇవ్వాలి. ప్రపంచంలోని వైద్యవిధానాలలో అల్లోపతి అనే ఆధునిక వైద్యం (ఇంగ్లీషు వైద్యం) మొదటి స్థానం ఆక్రమించింది. దాని తర్వాత ఆయుర్వేద, హోమియోపతి, యునాని, నేచురోపతి, ఆక్యుపంక్చర్ ఇలా అనేక వైద్య విధానాలున్నాయి. హోమియోపతి వైద్యం 2వ స్థానంలో ఉంది. ప్రపంచ ఆరోగ్యసంస్థ హోమియోపతి వైద్యాన్నిరెండవ అతి పెద్ద వైద్యవిధానంగా గుర్తించింది. ప్రపంచవ్యాప్తంగా,రెండు వందల మిలియన్ల మందికిపైగా హోమియోపతిని రోజూ వైద్యంకోసం ఉపయోగిస్తారు. ఈ చికిత్సా విధానం స్విట్జర్లాండ్, పాకిస్థాన్, మెక్సికో, ఇండియా, చైనా వంటి అనేక దేశాల జాతీయ ఆరోగ్య పద్ధతుల్లో పొందుపరచబడింది. 66దేశాల్లో ఈ హోమియోపతి వైద్యం ప్రాచుర్యంలో వుండగా, భారతదేశ జనాభాలో 38 శాతం ప్రజలు ఈవైద్యాన్ని పొందుతున్నారు. భారత దేశంలో వంద మిలియన్ల మంది వ్యక్తులు వ్యాధులను నయం కాగలవనే విశ్వాసంతో హోమియోపతి వ్యవస్థపై ప్రత్యేకంగా ఆధారపడుతున్నట్లు ఒక నివేదిక చెపుతోంది. ప్రస్తుతం రెండు లక్షల వేలకు పైగా రిజిస్టర్డ్ హోమియో వైద్యులు ఉన్నారు. హోమియోపతి భారత దేశంలోఅత్యంత ప్రాచుర్యం పొందిన వైద్యవ్యవస్థలలో ఒకటి, వాస్తవానికి, ఆయుష్ (ఆయుర్వేదం, యోగా ప్రకృతివైద్యం, యునాని, సిద్ధ,హోమియోపతి) సేవలలో రెండవది.అకాడెమిక్ హోమియోపతి ఇన్నిట్యూట్స్ ఆయుష్ కాలేజీలలో 35.8శాతం, హోమియో పతి ప్రాక్టీషనర్లు మొత్తం ఆయుష్‌లో 37 శాతం ఉన్నారు. మన దేశంలో హోమియోపతిలో అతి పెద్ద ఔషధ తయారీవ్యాపార రంగంగా ఉంది.గొంతునొప్పి, మైగ్రేన్లు, చెవి ఇన్ఫెక్షన్లు, జలుబు వంటి తీవ్రమైన రోగాలను ఉబ్బసం వంటి దీర్ఘకాలిక పరిస్థితులతో పరిష్కరించడానికి ఇది ఉపయోగ పడుతుందని చెపుతారు. •

# సుంకాలతో ఆర్థిక మాంద్యం ఏర్పడనుందా?


డాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడు

స్టాక్ మార్కెట్లన్నీ ప్రపంచ కుబేరుల చేతుల్లో ఉన్నప్పుడు, ప్రజలకు ఆదాయాలు, ఉపాధి అవకాశాలు, కొనుగోలు శక్తి లేనప్పుడు అశేష ప్రజానీకానికి సంబంధం లేని సంపద కొద్ది మంది చేతుల్లో ఉండడం వలన ఆర్థికవ్యవస్థలో సార్థక డిమాండ్ లేక సప్లై డిమాండ్ల మధ్య అసమతల్యం ఉన్నప్పు డు ఆర్థిక మాంద్యం ఏర్పడుతుంది. ప్రపంచ ఆర్థికవ్యవస్థ నేడు బిలియనీర్ల కోటీశ్వరుల మయం. వీరి మధ్య పోటీతో ప్రపంచ ఆర్థికవ్యవస్థ ఆర్థిక మాంద్యం లోకిపోతున్నది. రాజ కీయాల్లో వీరే ఉత్పత్తి కార్యక్రమాల్లోనా వీరే. ప్రపంచ ఆర్థిక శక్తులుగా వీరే. ఇంక ఎవరూ ఏమీ చేయలేని పరిస్థితి. ఈ బిలియనీర్లను ఎలా ఉపయోగించుకోవాలి అనేది ప్రపంచ నాయకుల ఆరాటం. ప్రజలకు ఏమి ఇస్తున్నాము అనే రోజు లులేవు. వీలైతే ఈ ప్రపంచ నాయకులే బిలియనీర్లవుతారు. కొద్ది మంది చేతుల్లోకి సంపద పోతున్న స్థితిని కల్పించింది నేటి పాలకుల ఆర్థికవిధానాలు.డెమోక్రసీ నేడు ప్రపంచంలో ప్లూటోక్రసిగా ఉన్నది. ప్రపంచ జిడిపిరీత్యా అమెరికా 25 శాతం వాటా కలిగి మొదటి స్థానంలోనూ 20శాతం వాటాతో చైనా రెండవ స్థానంలోనూ అత్యధిక బిలియనీర్లు ఉన్న దేశంగా ఉన్నాయి. పది మిలియన్ డాలర్ల అనగా 87 కోట్ల రూపాయలు మించి ఆదాయాలుంటే వారిని అధికసంపన్నులుగా కోటీశ్వరులుగా గుర్తించి 2024లో నైట్ ఫ్రాంక్ అంతర్జాతీయ స్థిరాస్తి కన్సల్టెంట్ సంస్థ నివేదిక ప్రకారం అమెరికాలో 905413 మంది కోటీశ్వరులు మొదటి స్థానంలో ఉండగా చైనాలో 471634మంది రెండవ స్థానంలో, జపాన్లో 122119 మంది మూడో స్థానంలో, నాలుగో స్థానంలో ఇండియా 85698మంది కోటీశ్వరులు ఇలా వరుసగాజర్మనీ కెనడా బ్రిటన్ ఫ్రాన్స్ ఆస్ట్రేలియా హాంకాంగ్ మొదటి పది స్థానాల్లో అధిక సంపన్నులుగా ఉన్న దేశాలుగా ఉన్నాయి. హురున్ బిలియనీర్ల జాబితాలో అమెరికా అధ్యక్షుడు అత్యంత సంపన్నుడిగా నిలిచారు. 78ఏళ్ల అమెరికా అధ్యక్షుడు ట్రంప్ 500 బిలినియర్ల జాబితాలో అగ్రస్థానంలోనిలిచారు. అమెరికాలో 2024నాటికి 770మంది బిలియనీర్లున్నారు. వీరిలో 96మంది కొత్తగా వచ్చిన చేరారు. చైనాలో 823 మంది ఉంటే రెండోస్థానంలో అమెరికా ఉంది.284 మంది బిలియనీర్లతో భారత్ మూడో స్థానంలో నిలిచింది. సంపద కేంద్రీకరణతో ప్రపంచమంతా ఆకలికేకలు మారుమోగుతుంటే ప్రపంచ ధనిక దేశాలలో నెంబర్‌వన్‌గా ఉన్న అమెరికాకు ఇప్పుడు ఆర్థిక స్వాతంత్రం వచ్చిందట. ప్రపంచవ్యాప్తంగా కోటీశ్వరులలో 40శాతం మంది అమెరికాలోనే ఉన్నారు. ప్రపంచ జిడిపిలో25శాతం అమెరికా అగ్రరాజ్యందే. 2024లో అమెరికా వాణిజ్యలోటు 918బిలియన్ డాలర్లు. ఈ వాణిజ్య లోటును తగ్గించుకునేందుకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వివిధ దేశాలపై అధిక మోతాదులో టారిఫ్స్ విధిస్తున్నారు. వెనుకబడిన దేశాలపై వీటి ప్రభావం ఉద్యోగిత,



ఉత్పత్తులపై,పరిశ్రమలపై తీవ్ర ప్రభావం ఉంటుంది. ట్రంప్ ప్రకటించిన పరస్పర సుంకాలు అంతర్జాతీయంగా వాణిజ్య యుద్ధాలను ఆరంభించినట్లయింది.చైనా,కెనడా పలు యూరప్ దేశాలు సైతంప్రతీకార సుంకాలను ప్రకటించినాయి. ఫలితంగా పలుదేశాలలో ముఖ్యంగా అమెరికాలోఆర్థికమాంద్యం ఏర్పడుతుందా అని అనుమానాలున్నాయి.ముఖ్యంగా భారత దేశంలో కీలకరంగాలపై ఈ ప్రభావం పడింది. మన దేశ ఎగుమతులపై సుంకాలు పెంచడం వలన భారత్ ఎక్కువగా ఎగుమతి చేయలేం. కావున మనదేశంలో ఉత్పత్తులు తగ్గించుకోవాలి. ఫలితంగా ఉన్న ఉద్యోగాలు కోల్పోయి నిరుద్యోగిత పెరుగుతుంది. ప్రజల ఉత్పాదక తగ్గి ఆదాయాలు పడిపోయి ఆదాయ అసమానతలు పెరిగిపోతాయి. మ్యాను ఫ్యాక్చరింగ్ రంగం కుదేలవుతుంది. 2023లో చైనా మన దేశం నుండే ఎక్కువగా వస్తువులు దిగమతి చేసుకోగా తర్వాత స్థానంలో అమెరికా ఉండేది.2024 డిసెంబర్ కల్లా భారత్ ఎక్కువగా అమెరికాకు వస్తువులు ఎగుమతిచేసి చైనా నుండి ఎక్కువగా దిగుమతి చేసుకోవడం జరిగింది. 2023-24లో అమెరికాతో మనకువిదేశీ వాణిజ్యం మిగులు 36.8 బిలియన్ డాలర్లుగా ఉండేది. ఇంజినీరింగ్ వస్తువులు ఎలక్ట్రానిక్ వస్తువులు, రత్నాలు ఆభరణాలు,మందులు ఔషధాలు ఎగుమతి జరిగేవి. నేడు అమెరికా అధ్యక్షుడు భారత్‌పై కూడా సుంకాల విధించడంవలన భారత్ నుండి రొయ్యలపై సుంకం ఏకంగా మూడు నుంచి 26 శాతానికి పెంచినారు. ఫలితంగా క్రాప్‌హాలిడే ప్రకటించాల్సి దుస్థితి ఏర్పడుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. స్టీల్ ఎగుమతులు దెబ్బతినడం ఖాయం. ముఖ్యంగా సూక్ష్మచిన్న,మధ్యతరహా పరిశ్రమలలో తయారయ్యే గార్మెంట్స్ హ్యాండిక్రాఫ్ట్స్ ఎగుమతులు తగ్గిపోయి భారీస్థాయిలో నిరుద్యోగిత ఏర్పడుతుంది. ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్ పరికరాలు ఎగుమతులు ఈ సుంకాలవలన గణనీయంగా తగ్గిపోతాయి.ఫార్మా ఉత్పత్తుల ఎగుమతులు ప్రధానంగా దెబ్బతింటాయి. ఇప్పటివరకు ఫార్మా క్యాపిటల్‌గా పేరుగాంచిన భారత్, ఆ పేరు కోల్పోవాల్సి వస్తుంది. పెంచిన సుంకాలు అమలులో కావడంతో ఇప్పటికే ప్రపంచ వ్యాప్తంగా స్టాక్‌మార్కెట్ల అన్ని పడిపోయాయి. 2008 తర్వాత ఇలా జరగడం మొదటిసారి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన పరస్పర సుంకాల ప్రభావం వంద దేశాలపైనే కాకుండావేల కోట్ల ఆదాయం ఉన్న సంపన్నులపైనా పడింది. రెసిప్రోకల్ టారిఫ్ కారణంగా అంతర్జాతీయ అనేక దేశాల మార్కెట్లతో పాటు అమెరికా మార్కెట్లలోనూ కుదుపులు ఏర్పడ్డాయి. దానివల్ల ప్రపంచ సంపన్నులు కూడా తమ సంపదలో భారీ నష్టాలను చూడక తప్పలేదు. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం, ప్రపంచంలోని 500 మంది అత్యంత సంపన్నులకు టారిఫ్ ప్రభావం వల్ల 208బిలియన్ డాలర్ల నష్టం వాటిల్లింది. ఇది గడిచిన 13 ఏళ్లకాలంలోనే అత్యధిక నష్టమని బ్లూమ్‌బర్గ్ అభిప్రాయపడింది. ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చేందుకు కృషిచేసిన టెస్లా అధినేత ఎలన్ మస్క్ సైతం ఈనష్టాన్ని ఎదుర్కొనక తప్పలేదు. ఆదాయ అసమానతలు పెరిగి సంపద కొంతమంది చేతుల్లోకిపోవడం వలన మిలియనిర్లో బిలినియర్లు కావచ్చుగాని, ట్రంపులాంటి పాలకుల వాణిజ్య విధానాలతో నేడు ప్రపంచ దేశాలన్నీ ఆర్థిక మాంద్యం లోకిపోతున్నాయి. •

# వక్ఫ్ సవరణ చట్టం ఎన్డీయే చారిత్రక విజయం!




**న్యూఢిల్లీ, ఏప్రిల్ 9:** దేశవ్యాప్తంగా ఎంత నిరసనలు వెల్లువెత్తినా, విపక్షాలు గగ్గోలుపెట్టిన ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం 2025 వక్ఫ్ సవరణ చట్టాన్ని విజయవంతంగా ప్రారంభించింది. ఈ బిల్లును జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపడం దానిని పక్కన పెట్టడానికి ఒక సూక్ష్మమైన మార్గం అని కొందరు ఊహించినప్పటికీ, భారతీయ జనతా పార్టీ (బిజెపి) నేతృత్వంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్‌డిఎ) పార్లమెంటులో చారిత్రాత్మక విజయాన్ని సాధించింది.అయితే, ఈ విజయాన్ని ఎలా అంచనా వేయాలి? ఈ చట్టం ఆర్టికల్ 370 మరియు 35 రద్దు, పౌరసత్వ సవరణ చట్టం మరియు గత దశాబ్దంలో ప్రవేశపెట్టబడిన అనేక ఇతర సంస్కరణల కంటే చాలా ఎక్కువ మందిని మరియు సంస్థలను ప్రభావితం చేస్తుందని చెప్పడం అతిశయోక్తి కాదు. దురదృష్టవశాత్తు, 2013లో కాంగ్రెస్ ప్రభుత్వం చివరి నెలల్లో సవరించబడిన వక్ఫ్ పర్యావరణ వ్యవస్థ, రాష్ట్రం యొక్క అధికారం మరియు ఆధిపత్యాన్ని సవాలు చేసి అంతర్లీనంగా చట్టపరమైన సమస్యను సృష్టించింది. ఈ కుతంత్రమైన చట్టపరమైన చట్టం వక్ఫ్ కోసం భూసేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించింది, ఇది 2013 నుండి దాని భూస్వాములు 21 లక్షల ఎకరాలు పెరగడానికి దారి తీసింది. ఇది అంతర్లీన సమస్య కాబట్టి, ఇది ఎప్పుడూ ప్రధాన చర్చగా మారలేదు చాలా మంది ప్రజలు 2025 చట్టంలో ప్రవేశపెట్టిన సవరణల ప్రభావాన్ని విస్మరించారు. మొదట, కొత్త సవరణలు ముస్లిమేతరులపై వక్ఫ్ ప్రభావం ఎంతమాత్రం ఉండదు. 2013లో, వక్ఫ్‌కు నిర్వచనం ఉద్దేశ పూర్వకంగా 'ఏ వ్యక్తి అయినా'గా మార్చబడింది, తద్వారా 140 కోట్లకు పైగా జనాభా మొత్తం దీని పరిధిలోకి వచ్చింది. 2025 సవరణ దీనిని సరిదిద్దింది. ఇప్పుడు, ఆస్తికి నిజమైన యజమానిగా కాకుండా ఎవరైనా కనీసం ఐదు సంవత్సరాలుగా ఇస్లాంను ప్రకటిస్తూ ఉండాలి. వక్ఫ్ బోర్డు ఇకపై ముస్లిమేతరులకు పీడకల కాదు.అయితే, మిలియన్ డాలర్ల ప్రశ్న మరోటి వస్తోంది. వివాదాస్పద సెక్షన్ 40 ఇక్కడే అమలులోకి వస్తుంది. 1995 వక్ఫ్ చట్టంలోని సెక్షన్ 40 వక్ఫ్‌కు తమకు చెందినదని వారు విశ్వసించే ఏదైనా ఆస్తిని దర్యాప్తు చేయడానికి అధికారం ఇచ్చింది. గ్రామాలు, ప్రభుత్వ భవనాలు మరియు మెట్రోపాలిటన్ ప్రాంతాలలోని ప్రధాన ఆస్తులను కూడా క్లెయిమ్ చేసుకునేలా చేసింది.

2025 కొత్తచట్టం సవరణలు సెక్షన్ 40ని పూర్తిగా తొలగించాయి. కొత్త సవరణలద్వారా గణనీయంగా నిస్తేజం చేసిన మరోఅంశం 'వినియోగదారుడి ద్వారా వక్ఫ్' అనేభావన. 'వినియోగదారుడి ద్వారా వక్ఫ్' నిబంధనకు 1954 చట్టంలో చట్టపరమైన ఆమోదం లభించింది. సరళంగా చెప్పాలంటే, "వినియోగదారుడి ద్వారా వక్ఫ్' అనేది చరిత్రలో ఏదో ఒక సమయంలో మతపరమైన లేదా దాతృత్వ ప్రయోజనాల కోసం అంకితం చేయబడిందని వారు విశ్వసించే ఏదైనా భూమి లేదా ఆస్తిని ఎటువంటి దస్తావేజు లేదా డాక్యుమెంటేషన్ అవసరం లేకుండా క్లెయిమ్ చేయడానికి వక్ఫ్‌కు అనుమతి ఇచ్చింది. అందువల్ల, కాగితపుపత్రాలు లేకుండా మరియు కేవలం మౌఖిక అంకితభావం ద్వారా, వక్ఫ్‌బోర్డు 'వినియోగదారుడి ద్వారా వక్ఫ్' అనే ముసుగులో ఒక ఆస్తిని తనదిగా క్లెయిమ్ చేయవచ్చు.2025 సవరణ ఈ అంశాన్ని తొలగించింది. వక్ఫ్ ఏ ప్రభుత్వ ఆస్తులను, గతాన్ని దృష్టిలో ఉంచుకుని కూడా క్లెయిమ్ చేయలేరు. కాగితపు పత్రాలు లేకుండా ఇప్పటికే క్లెయిమ్ చేయబడిన ఆస్తులకు, జవాబుదారీతనం కోసం సమయం ఆసన్నమైంది. 2025 సవరణలలోని ఒక నిబంధన ప్రకారం, చట్టం ప్రారంభానికి ముందు లేదా తేదీన 'రిజిస్టర్ చేయబడిన' ఆస్తులు మాత్రమే 'వినియోగదారుడి వక్ఫ్' ఆస్తులుగా అంగీకరించబడతాయి. 37 లక్షల ఎకరాల వక్ఫ్ భూమిలో, 22 లక్షల ఎకరాలు 'వినియోగదారుడి వక్ఫ్' కిందకు వస్తాయి దాదాపు 45 శాతం వక్ఫ్ ఆస్తులు సరైన కాగితపు పత్రాలతో ఈ రిజిస్ట్రేషన్ అవసరం చాలా మందికి అసంపూర్ణంగా ఉన్నాయి. 2013 సవరణలలో, 'ఆక్రమణదారు' అనే పదానికి నిర్వచనం ప్రభుత్వం చేర్చింది. అందువల్ల పాతకాలంలో వక్ఫ్ బోర్డు చెప్పిందే వేదంగా రాష్ట్రాల్లో నడిచింది. కొత్త చట్టంతో ఈపరిస్థితులకు బ్రేక్‌పడింది.

# రాచరిక వ్యవస్థవైపు కదులుతున్న నేపాల్!





**ఖాట్మండు, ఏప్రిల్ 9:** భారత్ పొరుగున్న ఉన్న హిమాలయ రాజ్యం నేపాల్ పురాతన దేవాలయాలు, పోరాట యోధులు, ఆకాశాన్ని తాకే శిఖరాలకు నిలయం. రాచరికాన్ని రద్దు చేసి ప్రజాస్వామ్యన్ని స్థాపించాక దేశం గాడిన పడుతుందని ఆ దేశ ప్రజలు భావించారు. అయితే ఏళ్ల తరబడి కొనసాగుతున్న రాజకీయ అస్థిరత, అవినీతి, అమలుకాని హామీల కారణంగా హిమాలయ రాజ్యంలో ప్రజలు తిరిగి వీధుల్లోకి వచ్చారు. రాచరికాన్ని తిరిగి పునరుద్ధ రించడంతో పాటు హిందూరాజ్యంగా ప్రకటించాలంటూ డిమాండ్ చేస్తున్నారు. ప్రజాస్వామ్యాన్ని కాదని రాచరికాన్ని నేపాల్ ప్రజలు పదేపదే కోరుకుంటున్నారు. మళ్లీ హిందూ రాజ్యంగా నేపాల్ రాజకీయ ప్రయాణం నాటకీయంగా సాగింది. 1769 నుంచి 2008 వరకు దాదాపు 240 ఏళ్ల పాటు షా రాజవంశీయులు నేపాల్‌ను పాలించారు. రాజు సర్వోన్నత అధికారిగా ఉంటూనే పార్లమెంటరీ ప్రజాస్వామ్యం నెలకొనాలని 1990లో ప్రజాందోళన ఉద్యమం నడిచింది. అందుకు అప్పటిరాజు బీరేంద్ర అంగీకరించారు. అయితే 2001లో జరిగిన సంఘటన నేపాల్‌లో రాచరికం పోవడానికి కారణమైంది. బీరేంద్ర కుమారుడు దీపేంద్ర తన తండ్రి, తల్లితో పాటు సోదరులు, సోదరిమణులను హతమార్చారు. అనంతరం తాను ఆత్మహత్య చేసుకున్నారు. ఈ సంఘటన తర్వాత బీరేంద్ర సోదరుడు జ్ఞానేంద్ర షా సింహాసనాన్ని అధిష్టించారు. 2005లో జ్ఞానేంద్ర నిరంకుశంగా పార్లమెంటును రద్దుచేసి అధికారం చేజిక్కించుకోవడాన్ని నేపాలీలు నిరసించారు. దీంతో 2006లో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించారు. అనంతరం 2008లో రాచరికం రద్దయి లౌకిక, గణతంత్ర రాజ్యంగా నేపాల్ అవతరించింది.

**నిలకడలేని ప్రజా ప్రభుత్వాలు**

నేపాల్‌లో ప్రజాస్వామ్య స్థాపన జరిగినా అధికార మార్పిడి నిత్యకృత్యమయింది. దీంతో ప్రజల్లో ప్రస్తుతమున్న పార్టీలపై అసహనం మెదలైంది. రాజకీయ అస్థిరత, అవినీతి, ఆర్థిక వెతలను నిరసిస్తూ రోడ్డెక్కారు. రాచరికాన్ని పునరుద్ధరించాలంటూ నినదించారు. ప్రజల ఆందోళనలకు రాష్ట్రీయ ప్రజాతంత్ర పార్టీ సారథ్యం వహించింది. ప్రపంచంలో రాచరికం మనుగడలో ఉంది. యునైటెడ్ కింగ్‌డంలో రాచరికాన్ని మనంచూసాం. అధికారాలులేని రాచరికం మాకు కావాలి. బహుళ రాజకీయపార్టీల ప్రజాస్వామ్యంఉండాలి. అదిదేశాన్ని అభివృద్ధి, స్వేచ్ఛ వైపుగా తీసుకెళుతుంది. పశుపతి షమ్‌షేర్, ఆర్‌పీపీ నాయకుడు 2008 మే 28న నేపాల్‌లో రాచరికం రద్దయ్యాక 17ఏళ్లలో 13ప్రభుత్వాలు మారాయి.ఇటీవల ఖాట్మండూలోజరిగిన హింసాత్మక ఘటనల వెనక మాజీ రాజు జ్ఞానేంద్ర షా హస్తం ఉందని నేపాల్ ప్రధాని కేపీ శర్మ ఓలీ ఆరోపించారు. ఆ ఘటనను తీవ్రవాద చర్యగా ఆయన అభివర్ణించారు. స్వార్థ ప్రయో జనాల కోసం జ్ఞానేంద్ర షా ప్రజల మధ్య విభజన తీసుకొస్తున్నారని ఆరోపించారు. ఆ ఘట నలో ఇద్దరు పౌరులు మృతిచెందగా, 77 మంది భద్రతా సిబ్బంది సహా 110మంది గాయపడ్డారు.

**మాజీ రాజుకు భద్రత కుదింపు**

కాఠ్‌మాండూలో హింసాత్మక ఘటన తర్వాత మాజీ రాజు జ్ఞానేంద్ర షా భద్రతను నేపాల్ ప్రభుత్వం కుదించింది. భద్రతా సిబ్బందిని 25 మంది నుంచి 16కు తగ్గించింది. కాఠ్‌మాండ్‌లో ప్రజా ఆస్తులను ధ్వంసం చేసిందుకు జ్ఞానేంద్ర షాకు ఆ నగర మున్సిపల్ అధికారులు 5వేల 900 డాలర్ల జరిమానా విధించారు.రాజరికమే బెస్ట్ రాజుల కాలంలో సుస్థిరతతో పాటు దేశం స్వయం సమృద్ధిగా ఉండేదని నిరసనకారులు అంటున్నారు. ప్రస్తుతం రాజకీయ అస్థిరతతో పాటు ఆర్థిక కష్టాలతో ఇబ్బంది పడుతున్నామని చెబుతున్నారు. మతం కూడా ప్రస్తుత ఆందోళనలకు మరో ముఖ్యకారణం. హిందూ రాజ్యంగా ఉన్న నేపాల్ 2008లో లౌకికదేశంగా అవతరించింది. ఫలితంగా తమ సాంస్కృతిక ఆస్థిత్వాన్ని కోల్పోయామని ఒకవర్గం ప్రజలుఆరోపిస్తున్నారు. నిరసనల్లో భాగంగా పురాతన రాచరిక జెండాలను ప్రదర్శిస్తూ రాజునుతిరిగి సింహాసనంపై కూర్చోబెట్టాలని నినాదాలు చేస్తున్నారు. రాజకీయ నాయకుల అవినీతితో విసుగెత్తిపోయినఅక్కడి ప్రజలు షారాజవంశీ యుల పాలనలో మెరుగైన పాలనఉంటుందని ఆశిస్తున్నారు.



## చైనాపై అమెరికా 104% ప్రతీకార సుంకాలు!

**బీజింగ్, ఏప్రిల్ 9:** అమెరికా, చైనామధ్య వాణిజ్య యుద్ధం తారాస్థాయికి చేరింది. డ్రాగన్‌పై భారీ స్థాయిలో సుంకాలతో అగ్రరాజ్యం విరుచుకు పడింది. చైనా వస్తువులపై టారిఫ్‌లను ట్రంప్ సర్కార్ 104 శాతానికి పెంచింది. ఏప్రిల్ 9 నుంచే ఇవి అమల్లోకి వస్తాయని శ్వేతసౌధం ఓ ప్రకటనలో వెల్లడించింది. తొలుత ట్రంప్ విధించిన 34 శాతం టారిఫ్‌లకు ప్రతీకారంగా చైనా 34 శాతం సుంకాలను ప్రకటించింది. అందుకు స్పందించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అదనపు సుంకాల నిర్ణయాన్ని చైనా వెనక్కి తీసుకోవాలని లేదంటే ప్రతీకార సుంకాలను మరింత పెంచుతానని బెదిరించారు. ఇందుకు ధీటుగా స్పందించిన చైనా సొంత ప్రయోజనాలను కాపాడుకోవడానికి అమెరికాను వ్యతిరేకంగా చివరి వరకు పోరాడతామని స్పష్టం చేసింది. ఈ ప్రకటన వెలువడిన గంటల వ్యవధిలోనే చైనాపై భారీగా ప్రతీకార సుంకాలను 50 శాతం పెంచింది. దీంతో చైనా వస్తువులపై విధించిన సుంకాలు 104 శాతానికిచేరాయి. వారంవ్యవధిలోనే చైనాపై సుంకాలు 10శాతం నుంచి 104 శాతానికి చేరుకున్నాయి. గతనెల వరకు చైనా వస్తువులపై అమెరికా 10 శాతం సుంకం విధించేది. ఏప్రిల్ 2న చైనాపై 34శాతంప్రతీకార సుంకాన్ని ప్రకటించడం వల్ల 44 శాతానికి చేరింది. కొద్దిసేపటి తర్వాత అదనంగా మరో 10 శాతం ప్రతీకార సుంకాలను వసూలు చేస్తున్నట్లు శ్వేత సౌధం ప్రకటనతో చైనా సుంకాలు 54 శాతానికి చేరుకున్నాయి. తాజాగా ప్రతీకార సుంకాలను అదనంగా మరో 50 శాతం విధించడం వల్ల చైనా వస్తువులపై టారిఫ్‌లు 104 శాతానికి ఎగబాకాయి. మరోవైపు, అమెరికా విధిస్తున్న సుంకాలపై చైనా ప్రీమియర్ లీ కియాంగ్ తీవ్రంగా స్పందించారు. ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొని, తగిన విధంగా బదులిచ్చేందుకు తమ వద్ద విధానపరంగా అన్ని ఆయుధాలు ఉన్నాయని వెల్లడించారు.

ఐరోపా కమిషన్ ప్రెసిడెంట్ ఉర్సులా వాన్ డర్‌లేయన్ ఫోన్ కాల్ సందర్భంగా లీ కియాంగ్ ఈ వ్యాఖ్యలు చేశారు. "సుంకాల పేరుతో అమెరికా బ్లాక్‌మెయిల్‌కు పాల్పడుతోంది. దీనిపై మేం చివరి వరకు పోరా డుతాం. ఎలాంటి అనిశ్చితులనైనా తట్టుకునేలా మా ఆర్థిక విధానాలను రూపొందించాం. వాణిజ్య భాగస్వాములందరిపై ట్రంప్ తీసుకుంటున్న ఇలాంటి నిర్ణయాలు అమెరికా ఏకపక్షవాదం, రక్షణవాదం, ఆర్థికపరంగా బలవంతపు చర్యలను అద్దం పడుతున్నాయి. దీనికి మేం తప్పకుండా ప్రతి స్పందిస్తాం. సొంత ప్రయోజనాల కోసమే గాక అంతర్జాతీయ వాణిజ్య నిబంధనలను కాపాడేందుకు పోరాడుతాం" అని చైనా ప్రీమియర్ వెల్లడించారు.



## తోకలేని విమానం తెచ్చిన చైనా!

**బీజింగ్, ఏప్రిల్ 9:** చైనా రూపొందించిన ఒక యుద్ధవిమానం విడియో నెట్‌లో హల్‌చల్ చేస్తోంది. ఈ విమానానికి మూడు ఇంజిన్లతో పాటు తోకలేకపోవడం విశేషం. పశ్చిమదేశాలకు చెందిననిపుణులు దానిని ఆరోతరానికి చెందిన జె-36గా పేర్కొంటున్నారు. గతేడాది చివరిలో తొలిసారి జె36 ఫోటోలు ఇంటర్నెట్‌లో వచ్చాయి. తర్వాత ఈ ఏడాది మార్చిలో మరోసారి బయటకు వచ్చాయి.

ఈ విమానంలోచైనా ఇంజనీర్లు అత్యాధునిక స్టెల్త్ టెక్నాలజీని ఏవియానిక్స్, పవర్‌ప్లాంట్; ఎయిర్‌ఫ్రేమ్‌ను అమర్చినట్లు నిపుణులు చెపుతున్నారు. అంతే కాకుండా రెండు ఎయిర్ ఇన్‌టేక్స్‌తో ట్రైజెట్ ఇంజిన్‌ను అమర్చారని చెపుతున్నారు. దీనిలో ఆయుధాలను అంతర్గతంగా భద్రపరుచుకు నేందుకు ఏర్పాట్లుచేసారు. దీర్ఘ శ్రేణి క్షిపణులను కూడా అమర్చే అవకాశాలున్నట్లు అమెరికా సైనిక నిపుణులు చెపుతున్నారు. ప్రస్తుతం అమెరికా వద్ద ఐదో తరానికి చెందిన రెండు ఇంజిన్ల ఎఫ్ 22, ఒక ఇంజిన్‌తో ఉన్న జె 35లు ఉన్నాయి. అయినా ఇంతవరకూ యుద్ధరంగంలోకి రాలేదు.

## డికె మార్పు అనివార్యం అయితే ఈశ్వర్ ఖండ్రేకు పిసిసి!



**బెంగళూరు, ఏప్రిల్ 9:** డీకే మార్పు అనివార్యమైతే.. కొత్త సారథి ఈయనేనట కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (కెపిసిసి) కొత్త సారథి నియామకం త్వరలోనే జరగనుందనే వార్తలు వస్తున్నాయి. కాంగ్రెస్ డికె శివకుమార్ మార్పు అనివార్యమైతే ఆయన స్థానంలో మంత్రి ఈశ్వర్ ఖండ్రెకు అవకాశం దక్కనుందని అభిప్రాయాలు జోరందుకున్నాయి. డికె మార్పు అనివార్యమైతే.. కొత్త సారథి ఈయనేనట. రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు డికె శివకుమార్ మార్పు అనివార్యమైతే సీనియర్ నేత, అటవీశాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రేకు అవకాశం దక్కనుందని అభిప్రాయాలు జోరందుకున్నాయి. పార్టీ అధిష్ఠానం కూడా ఆచితూచి వ్యవహరిస్తోంది. డికె శివకుమార్ కెపిసిసి అధ్యక్షుడిగా నాలుగేళ్లు కొనసాగారు. రెండో విడత కొనసాగించే అవకాశం లేదని తెలుస్తోంది. అయితే కొంతకాలం జాప్యం జరిగే అవకాశాలు ఉండ వచ్చు నని పార్టీ వర్గాలలో చర్చ జరుగుతోంది. ప్రస్తుతం డీకే శివకుమార్ కెపిసిసి అధ్యక్ష పదవితోపాటు ఉపముఖ్య మంత్రి, బెంగళూరు నగరాభివృద్ధిశాఖ మంత్రి, జలవనరులశాఖ మంత్రిగా వ్యవహరిస్తున్నారు. ఒకరికి ఇన్ని పదవులు సమంజసం కాదని పార్టీ వర్గాలలో తీవ్ర వ్యతిరేకత ఉంది. అయితే అధ్యక్ష పదవి చేపట్టాక పార్టీ ప్రగతికి ఆయన చేసిన సేవలను అధిష్ఠానం గుర్తించింది. ఒక పర్యాయం పూర్తి కాకుండా తొలగించడం సాధ్యం కాదని పలు సందర్భాలలో అగ్రనేతలు ప్రస్తావించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం పార్టీలో అంతా సమైక్యమని అనుకుంటున్నా సిఎం, డిసిఎం డీకే శివకుమార్‌ల గ్రూపులు తారస్థాయిలో కొనసాగుతున్నాయి. ఇటీవలే ఢిల్లీ వెళ్లిన సమయంలో ఈ ప్రస్తావన వచ్చినట్లు తెలుస్తోంది. అధిష్ఠానం వద్ద పలువురి పేర్లు ఉన్నా ఈశ్వర్ ఖండ్రెవైపు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. అందుకు పలు కారణాలు ఉన్నాయి. పార్టీలో సీనియర్‌గా ఉన్నా మంత్రిగా కొనసాగుతున్నా ఎక్కడా వివాదాలకు గురి కాలేదు. పైగా రెండు గ్రూపులకు తటస్థంగా ఉన్నారు. రెండు గ్రూపుల వారితోనూ సత్సంబంధాలు కొనసాగిస్తుండడంపై అధిష్ఠానం సానుకూలత చూపుతున్నట్లు తెలుస్తోంది. ఇటీవలే ఈశ్వర్‌ఖండ్రె ఢిల్లీలో కుమారుడు, బీదర్ లోక్‌సభ సభ్యుడు సాగర్‌ఖండ్రెతో కలసి పార్టీ అగ్రనేత కెసి వేణుగోపాల్‌ను భేటీ అయ్యారు. ఇద్దరూ సుదీర్ఘ సమయంపాటు వారు చర్చించుకోవడం అనుమానాలకు తావి స్తోంది. ఈశ్వర్‌ఖండ్రెను కెపిసిసి అధ్యక్ష పదవికి ఎంపిక చేసేందుకు అధిష్ఠానం పలు అంచనాలు వేసినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో జనాభా కల్గిన వీరశైవలింగాయత్ సమాజానికి చెందినవారు కావడం, సామా జికవర్గంలో పట్టు ఉండడం, అఖిలభారత వీరశైవమహాసభ కార్యాధ్యక్షులుగా ఉండడం పార్టీకి క్రమశిక్షణ కల్గినవారు కావడం, వివాదాలు లేని వారుకావడం, పార్టీలో అనుభవం ఉండడం, ఇప్పటికే కెపిసిసి ఎగ్జిక్యూటివ్ అధ్యక్షుడుగా కొనసాగడం, కార్యకర్తలు నాయకులతో మంచి సంబంధాలు కలిగి ఉండడం కారణలుగా ఉన్నాయి. ఆయన తండ్రి భీమణ్ణ ఖండ్రెకు మంచి పేరుఉండడం వంటివి సానుకూలతలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలుస్తోంది.

## విక్టరీ పెరేడ్‌కు రావాలని మోడీకి పుతిన్ ఆహ్వానం



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 9:** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నుంచి మరోసారి ఆహ్వానం అందింది. మే 9న నిర్వహించే విక్టరీ డే పరేడ్ వేడుకల్లో పాల్గొనాలని మోడీకి క్రెమ్లిన్ ఆహ్వానం పంపింది. ఈ విషయాన్ని ఆ దేశ ఉప విదేశాంగ శాఖ మంత్రి ఆండ్రీ రుడెంకో వెల్లడించారు. రెండో ప్రపంచ యుద్ధంలో నాజీ జర్మనీపై విజయానికి గుర్తుగా ఏటా మే 9న రష్యా విక్టరీ డే పరేడ్ నిర్వహిస్తుంది. జర్మనీపై విజయం సాధించి 80 ఏళ్లు పూర్తైన సందర్భంగా ఈ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు రష్యా ఏర్పాట్లు చేస్తోంది. ఇక ఈ వేడుకల్లో పాల్గొనాలని రష్యా తన మిత్రదేశాలకు ఆహ్వానం పంపుతోంది. ఇందులో భాగంగానే ప్రధాని మోడీకి కూడా ఆహ్వానం పంపింది. విక్టరీ డే వేడుకలకు ప్రధాని మోడీ హాజరవుతారని తాము ఆశిస్తున్నట్లు ఆండ్రీ రుడెంకో తెలిపారు.

కాగా, గతేడాది జూలైలో ప్రధాని మోడీ రష్యా పర్యటనకు వెళ్లిన విషయం తెలిసిందే. దాదాపు ఐదేళ్ల తర్వాత ఆ దేశంలో పర్యటించారు. గత పర్యటన సందర్భంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ను భారత్ సందర్శించాలని ఆహ్వానించారు. మోదీ ఆహ్వానాన్ని పుతిన్ కూడా అంగీకరించారు. అయితే, తేదీలు మాత్రం ఇంకా ఖరారు కాలేదు. 'పుతిన్ భారత పర్యటనకు సన్నాహాలు జరుగుతున్నాయి. మోడీఆహ్వానాన్ని ఆయన అంగీకరించారు. గతేడాది మోడీ మాస్కోలో పర్యటించారు.. ఇప్పుడు మా వంతు' అని రష్యా రాయబార కార్యాలయం గత నెల వెల్లడించిన విషయం తెలిసిందే. ఇక పుతిన్, మోడీలు తరచూ ఫోన్‌లో టచ్‌లోనే ఉన్నారు. వివిధ అంశాలపై సంభాషించుకుంటున్నారు. అంతేకాదు పలు అంతర్జాతీయ వేదికలపై కూడా ఇరువురు నేతలు సమావేశమవుతున్నారు.

# 64 యేళ్లతర్వాత అహ్మదాబాద్‌లో ఎఐసిసి భేటీ!

**అహ్మదాబాద్, ఏప్రిల్ 9:** ప్రధాని మోడీ పాలనతో దేశంలో ఏ వర్గం సంతోషంగా లేదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి జై రాం రమేశ్ విమర్శించారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్ వేదికగా రెండు రోజుల పాటు జరుగుతోన్న ఎఐసిసి సమావేశాలు బుధవారంతో ముగిశాయి. ఈ సమావేశంలో పార్టీ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ సందర్భంగా కేంద్ర మాజీ మంత్రి జై రాం రమేశ్ మాట్లాడుతూ.. సమర్పణ్, సందర్ష్ నినాదంతో న్యాయ్ పథ్ పేరుతో ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించినట్లు ఆయన వివరించారు. న్యాయ పథం (న్యాయ్ పథ్) గా పోరాటం, గుజరాత్‌లో కాంగ్రెస్ ఎందుకు అనే రెండు అంశాలపై చర్చించి.. తీర్మానం చేశామన్నారు. ఇండియా కూటమి భవిష్యత్తులో ఎలా పోరాడాలనే అంశంపై నిర్ణయం తీసుకుంటామని ఆయన వివరించారు. అలాగే దేశంలో రైతాంగం పలు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటుందని తెలిపారు. ఇక విద్య, వైద్య రంగాల్లో ఎన్నో సమస్యలున్నాయని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.

ప్రధాని మోడీ సొంత రాష్ట్రమైన గుజరాత్‌లో అభివృద్ధి శూన్యమని ఆయన పేర్కొన్నారు. ఆ రాష్ట్రంలో పోలిస్తే.. కేరళ, తమిళనాడు, కర్ణాటకలు మెరుగైన ఫలితాలు ఇస్తున్నాయని కేంద్ర మాజీ మంత్రి జై రాం రమేశ్ సోదాహరణగా వివరించారు.గుజరాత్‌లోని అహ్మదాబాద్ వేదికగా రెండు రోజులు పాటు ఎఐసిసి విస్తృత స్థాయి సమావేశాలను కాంగ్రెస్ పార్టీ నిర్వహించింది. ఈ సందర్భంగా ఆ పార్టీ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. దాదాపు 64 ఏళ్ల అనంతరం ఆ పార్టీ అహ్మదాబాద్ వేదికగా ఈ సభ నిర్వహించిందని ఈ సందర్భంగా ఆ పార్టీ అగ్రనేతలు స్పష్టం చేశారు. ఏప్రిల్ 8,9 తేదీల్లో ఈ సమావేశాలు జరిగాయి. ఈ సమావేశాలకు ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే, ఆ పార్టీ సీనియర్ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీతోపాటు పలువురు కీలక నేతలు హాజరయ్యారు. ఈ సమావేశాలకు దాదాపు 1200 మందికి పైగా ఎఐసిసి సభ్యులు హాజరయ్యారు. ఇక కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇకపై కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులకు ఫుల్ పవర్స్ ఇవ్వాలని నిర్ణయించింది. అలాగే ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థుల ఎంపికలో సైతం వారిదే కీలక భాద్యత తీసుకోనున్నారు. ఎఐసిసి నిర్ణయమని ఈ సందర్భంగా మల్లిఖార్జున్ ఖర్గే స్పష్టం చేశారు. ఇక గతేడాది జరిగిన మహారాష్ట్ర, జార్ఖండ్, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘోర ఓటమిని చవి చూసింది. అయితే భవిష్యత్తులో జరగనున్న వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ.. ప్రజల్లోకి ఎలా చొచ్చుకెళ్లాలనే అంశంపై చర్చించారు. ఈ ఏడాది 2025 చివర్లో బిహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. వచ్చే ఏడాది అంటే 2026లో అసోం, తమిళనాడు, కేరళతోపాటు పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఆ తర్వాత ఏడాది అంటే 2027లో పంజాబ్, గుజరాత్, ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. 2028లో మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఇక 2029లో లోక్‌సభ ఎన్నికలతో పాటు ఒడిశా, ఏపీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో గుజరాత్‌లో బీజేపీని ఓటమి పాలు చేయడం ద్వారా కాంగ్రెస్ పార్టీని ఆ రాష్ట్రంలో అధికారంలోకి తీసుకు రావడం కోసం ప్రయత్నాలు చేపట్టాలని ఈ సమావేశాల సాక్షిగా నిర్ణయం తీసుకున్నట్లు సుస్పష్టమవుతోంది. గుజరాత్ పీఠాన్ని కైవసం చేసుకోవడం ద్వారా.. ఢిల్లీ పీఠాన్ని హస్తగతం చేసుకునేందుకు ఆ పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోందని.. ఈ సమావేశంలో పార్టీ నేతల వ్యవహార శైలిని బట్టి అర్థం చేసుకోవచ్చని రాజకీయ విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు.



## బెంగాల్‌లో వక్ఫ్‌చట్టం అమలు చేయబోం: సిఎం మమతా బెనర్జీ

**కోల్‌కత్తా, ఏప్రిల్ 9:** బెంగాల్‌లో వక్ఫ్ సవరణ చట్టం అమలు చేయబోమని ఆ రాష్ట్ర ముఖ్య మంత్రి మమతా బెనర్జీ స్పష్టం చేశారు. అన్ని వర్గాల మైనారిటీలతోపాటు వారి ఆస్తులను రక్షిస్తానని హామీ ఇచ్చారు. రాజకీయం కోసం కొందరు రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేస్తారని, వాటిని వినవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కోల్‌కతాలో జైన సమాజం నిర్వహించిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న ఆమె, కీలక వ్యాఖ్యలు చేశారు."వక్ఫ్ చట్టం అమలు కారణంగా మీరు బాధపడుతున్నారని నాకు తెలుసు. నమ్మకంగా ఉండండి. అందరూ కలిసి ఉంటామని సందేశం ఇవ్వండి. విభజించు పాలించు అనేది జరగదు. వక్ఫ్ అమలు చేయడం కన్నా ముందు బంగ్లాదేశ్‌లో ఏం జరుగుతుందో చూడండి. అందుకే వక్ఫ్ చట్టం అమలు చేయబోం "అని మమత అన్నారు.

మనవారికి రక్షణ కల్పించడం మా పని "బెంగాల్, బంగ్లాదేశ్, పాకిస్థాన్, భారతదేశం అన్నీ కలిసి ఉన్నాయని చరిత్ర చెబుతోంది. విభజన తరువాత వారు ఇక్కడ నివసిస్తున్నారు. వారిని రక్షణ కల్పించడం మా పని. మనం జీవించు, జీవించనివ్వు అనే సందేశాన్ని ఇవ్వాలి. ఎవరైనా మిమ్మల్ని రాజకీయంగా సమావేశమవ్వమని రెచ్చగొడితే, దయచేసి అలా చేయవద్దని అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. దీదీ మిమ్మల్ని, మీ ఆస్తిని రక్షిస్తుందని దయచేసి గుర్తుంచుకోండి. మనం కలిసిఉంటే, ప్రపంచాన్ని జయించగలం" అని దీదీ తెలిపారు."అందరూ ఐక్యంగా ఉందాం. ఐక్యత నుంచి నన్ను ఎవరూ వేరు చేయలేరు. ప్రతి మతం, కులం మానవత్వం కోసమే ప్రార్థిస్తాయి. దుర్గా పూజ, కాళీ పూజ, జైన, బౌద్ధ దేవాలయాలు, గురుద్వారా, చర్చి, గురు రవిదాస్ ఆలయానికి నేను వెళ్తాను. రాజస్థాన్‌లో అజ్మీర్ షరీఫ్‌తో పాటు పుష్కర్‌లోని బ్రహ్మ ఆలయాన్ని కూడా సందర్శించాను" అని ఆమె గుర్తు చేశారు.

ఇటీవల పార్లమెంట్ ఉభయ సభల ఆమోదం పొందిన వక్ఫ్‌సవరణ చట్టం, 2025 మంగళవారం నుంచి అమల్లోకి వచ్చింది. ఈ మేరకు మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ చట్టం అమల్లోకి తీసుకొస్తున్నట్లు గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఇటీవల పార్లమెంట్‌లో ఆమోదం పొందిన వక్ఫ్ బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోద ముద్ర వేశారు. అనంతరం వక్ఫ్ (సవరణ) బిల్లు చట్టంగా మారింది.

# కొబ్బరి రైతులకు ప్రభుత్వం తీపి కబురు - వారి ఖాతాల్లోకి డబ్బులు

**విజయవాడ ఏప్రిల్ 09 ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొబ్బరి రైతులకు శుభవార్త చెప్పింది. వారి ఖాతాల్లోకి డబ్బులు జమ చేసినట్లు తెలిపింది. కొబ్బరి రైతుల కోసం ఏర్పాటు చేసిన పథకం కింద వారికి సాయం అందించింది. ప్రస్తుతం ఏపీలోని కోనసీమ ప్రాంతంలో కొబ్బరి తోటల పునరుద్ధరణ స్కీమ్ అమలులో ఉంది. ఈ పథకం కేవలం కొబ్బరి రైతుల కోసం మాత్రమే ఏర్పాటు చేయబడింది. నష్టపోయిన కొబ్బరి రైతులకు ప్రభుత్వం ఈ పథకం కింద సాయం అందిస్తుంది. చనిపోయిన కొబ్బరి రేట్లు , కాయలు కాయని చెట్లకు ప్రభుత్వం డబ్బుల ఇస్తుంది. గతేడాది, మే, జూన్ నెలలో రాష్ట్ర వ్యాప్తంగా చనిపోయిన కాయలు కాయని చెట్లను ఉద్యానవన శాఖ గుర్తించింది. రైతుల పేర్లు నమోదు చేసుకుంది. నష్టపోయిన ఆ రైతులకు ఆర్థిక సాయం కింద కొంత డబ్బు వారి అకౌంట్లలో పడింది. ప్రభుత్వం ఒక్కో చెట్టుకు 1000 రూపాయలు సాయం చేసింది. కోనసీమలో 850 హెక్టార్లలో 23 వేలకు పైగా కొబ్బరి చెట్లకు ప్రభుత్వం డబ్బులు విడుదల చేసింది. 1330 రైతులకు ఏకంగా 2.3 కోట్ల రూపాయలు వారి అకౌంట్లో జమ అయ్యాయి. కోనసీమ రైతులు తప్పని సరిగా కొబ్బరి చెట్ల పునరుద్ధరణ స్కీమును వినియోగించుకోవాలని ఉద్యానవన శాఖ అధికారులు చెబుతున్నారు. హెక్టారుకు 32 చెట్లకు పరిహారం అందిస్తామని అన్నారు. ఇక, ఈ పథకం ప్రతి ఐదేళ్లకు ఒకసారి మాత్రమే అమలు చేస్తారు. ఒకసారి ఈ పథకం కింద లబ్ది పొందితే తర్వాత సంవత్సరం ఈ పథకం వారికి వర్తించదు. సాధారణంగా కొబ్బరి చెట్లు ప్రదేశం అనుకూలతను బట్టి 60 నుంచి 100 సంవత్సరాల వరకు బతుకుతాయి. చెట్ల రకం బట్టి 3 నుంచి 5 సంవత్సరాల్లో కాయలు కాయటం మొదలవుతుంది. ఒక చెట్టు సంవత్సరానికి 75 కాయల్ని కాస్తుంది. కొన్ని చెట్లు వంద అడుగులు పైనే పెరుగుతాయి.

# ఐపిఎస్ కాంతిరాణా టాటా విచారణకు రావాలని వేధించలేదు: ఎజి దమ్మాలపాటి శ్రీనివాస్

**విజయవాడ ఏప్రిల్ 9 ప్రభాతవార్తప్రతినిధి:** ముంబాయి సినీనటి కాదంబరి జత్వానీ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఇబ్రహీంపట్నం పోలీసులు నమోదు చేసిన కేసులో నోటీసులిచ్చి విచారణకు రావాలని వేధిస్తున్నారని ఐపీఎస్ అధికారి కాంతిరాణా తాతా చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని సీఐడీ తరపున ఏజీ దమ్మాలపాటి శ్రీనివాస్ హైకోర్టుకు నివేదించారు. విచారణకు హాజరవ్వాలంటూ ఇటీవల ఎలాంటి నోటీసులు ఇవ్వలేదన్నారు. పూర్తి వివరాలతో కౌంటర్ వేయడానికి విచారణను ఈ నెలాఖరుకు వాయిదా వేయాలని కోరారు. ఈ లోపు అభియోగపత్రాన్ని దాఖలు చేస్తామనే ఆందోళన అవసరం లేదన్నారు. ఈవివరాలను పరిగణనలోని తీసుకున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.హరినాథ్ తాతా వేసిన పిటిషన్‌పై విచారణను ఈ నెల 28 కి వాయిదా వేశారు. వైకాపా నేత కుక్కల విద్యాసాగర్ ఇచ్చిన తప్పుడు ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి తనను కుటుంబ సభ్యులను ఇబ్బందులకు గురిచేశారంటూ కాదంబరి జత్వానీ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఇబ్రహీపంట్నం పోలీసులు కేసు నమోదు చేశారు. ఇందులో ఇతరులతోపాటు ఇద్దరు ఐపీఎస్ అధికారులు కూడా నిందితులుగా ఉన్నారు. ఈ కేసు ప్రస్తుతం సీఐడీ పరిధిలో ఉంది. నిందితుడిగా ఉన్న ఐపీఎస్ అధికారి కాంతిరాణా తాతా తనపై కేసును కొట్టేయాలంటూ హైకోర్టును ఆశ్రయించారు.

# వ్యాఖ్యల్ని వెనక్కి తీసుకుని జగన్ క్షమాపణలు చెప్పాలి : పోలీసు అధికారుల సంఘం

**విజయవాడ ఏప్రిల్ 9 ప్రభాతవార్తప్రతినిధి:** జగన్ వ్యాఖ్యలను పోలీసు అధికారుల సంఘం ఖండించింది. పోలీసులను బట్టలూడదీసి నిలబెడతామనడం గర్హనీయమని పోలీసు అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసరవావు విమర్శించారు. జగన్ వ్యాఖ్యలపై సభ్యసమాజం ఆలోచించాలన్నారు. బట్టలూడదీసి నిలబెట్టడానికి ఇదేమైనా ఫ్యాషన్ షోనా? తీవ్ర ఒత్తిడి ఉన్న మాపై ఇలాంటి వ్యాఖ్యలు సరికాదు. వ్యాఖ్యల్ని జగన్ వెనక్కి తీసుకుని క్షమాపణలు చెప్పాలి. లేదంటే న్యాయపోరాటం చేస్తాం అని శ్రీనివాసరావు హెచ్చరించారు. పోలీసు ఉద్యోగులుగా మహిళలు ఉన్నారని జగన్ మరిచారా అని సంఘం సభ్యురాలు భవాని ప్రశ్నించారు. ఆయన వ్యాఖ్యలు పోలీసుల మనోభావాలు దెబ్బతీశాయన్నారు. జగన్ వ్యాఖ్యల్ని వెనక్కి తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

# ప్రజాదర్బార్‌కు వెల్లువెత్తిన వినతులు



**జగ్గయ్యపేట, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని విశాఖ ఉక్కు కళావేదిక ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమానికి ప్రజలు, పలుపార్టీలు, సామాజికవేత్తల నుండి వినతులు వెల్లువెత్తాయి. దీర్ఘకాలంగా పెండింగ్‌లోవున్న సమస్యలతోపాటు, మౌళిక సదుపాయాలు, ఈతి బాధల గురించి ప్రజలు ఫిర్యాదులు సమర్పించారు. స్థానిక ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), మాజీమంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపిఅధ్యక్షులు నెట్టెం రఘురామ్, మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు ఈకార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి అందవచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. ఎన్‌డిఏ ప్రభుత్వం ప్రజలకు అండగా నిలుస్తుందని, ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరింపజేస్తామని నేతలు హామీఇచ్చారు. కార్యక్రమంలో రెవెన్యూ విభాగానికి సంబంధించి 70, మున్సిపాల్టీకి సంబంధించి 10, విద్యుత్-హౌసింగ్-పోలీస్-ఆర్ అండ్ బి, ఇరిగేషన్ శాఖలకు సంబంధించి మొత్తం 174 అర్జీలను అధికారులు స్వీకరించారు. మున్సిపల్ టిడిపి కౌన్సిలర్లు, వైఎస్ఆర్‌సిపి పట్టణ అధ్యక్షులు కౌన్సిలర్ వట్టెం మనోహర్, పార్టీ వైస్‌ఛైర్మన్ పఠాన్ హఫీజున్నీసా ఫిరోజ్‌ఖాన్, పార్టీ కౌన్సిలర్లు, సిపిఎం, సిపిఐ, నేతలు, సామాజికవేత్త మెటికల శ్రీనివాసులు తదితరులు ఫిర్యాదులు సమర్పించారు. శ్రీనివాస్ కుటుంబానికి లక్ష

ఆర్థిక సాయం అందించి ఉదయభాను ఎన్‌టిఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, మాజీవిప్ సామినేని ఉదయభాను తన కార్యాలయ వ్యక్తిగత గుమస్తాగా పనిచేసిన పెగళ్ళపాటి శ్రీనివాస్ ఇటీవల ఆకస్మికంగామృతి చెందటంపట్ల విచారం వ్యక్తంచేస్తూ శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు బుధవారం రూ.1 లక్ష ఆర్థికసాయం అందించారు. శ్రీనివాస్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# నవజాత శిశువులపై ప్రత్యేక దృష్టి సారించండి

## ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్

**విజయవాడ,ఏప్రిల్9,ప్రభాతవార్తప్రతినిధి:** నవజాత శిశువుల అనారోగ్య పరిస్థితులపై వైద్యులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సూచించింది,బుధవారం విజయవాడ నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రిని కమిషన్ ఛైర్ పర్సన్ కేసలి అప్పారావు,సభ్యులు గొండు సీతారాం,ఆదిలక్ష్మి త్రిపర్ణ, జంగం రాజేంద్ర ప్రసాద్ లు సందర్శించారు,ఆసుపత్రిలో గత 3 ఏళ్ళు నుండి నేటి వరకు నమోదైన నవజాత శిశువులు వివరాలు,వారు పొందిన వైద్య విధానాల గురించి అడిగి తెలుసుకున్నారు,నవ జాత శిశువుల తల్లిదండ్రులతో మాట్లాడారు,అనంతరం కమిషన్ ఛైర్ పర్సన్ కేసలి అప్పారావు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రధాన ఆసుపత్రుల్లోని నవ జాత శిశువుల విభాగాలను సందర్శించి వాటిల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి వివిధ సిఫారసులు చేయనున్నట్టు చెప్పారు,బాలల హక్కుల పరిరక్షణ ధ్యేయంగా పనిచేస్తున్న తమ కమిషన్ ఆసుపత్రుల్లో వివిధ చర్యలకు ప్రణాళికతో కమిషన్ అడుగులు వేస్తున్నట్టు చెప్పారు. ఈ పర్యటనలో ఆసుపత్రి డిప్యూటీ సివిల్ సర్జన్ ఆర్ఎంఓ.డాక్టర్ యు.శోభ,వైద్యులు సునీత,అశ్వినీ,ఖ్యాతి,సౌజన్య, శేషు బాబు,ఇంచార్జ్ నర్సింగ్ సూపరింటెండెంట్ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్య శంఖారావాన్ని పూరిద్దాం

## - సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పిలుపు

## - పట్టణాల్లో పెంచిన ఆస్తి పన్ను తగ్గించాలి

**విజయవాడ,ఏప్రిల్9,ప్రభాతవార్తప్రతినిధి:** సమైక్యతా శంఖారావం" మత సామరస్యంపై జాతీయ సదస్సును జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా వీడియో విడుదల చేశారు. దేశంలో, రాష్ట్రంలో మతోన్మాద శక్తులు విజృంభిస్తున్న తరుణంలో మత సామరస్యాన్ని పరిరక్షించుకోవాలని తెలిపారు. ఏప్రిల్ 13న ఆదివారం విజయవాడలోని పిబి సిద్ధార్థ కాలేజీ ఆడిటోరియంలో ఉదయం 10గంటలకు జరిగే "సమైక్యతా శంఖారావం" జాతీయ సదస్సులో పాల్గొని మత సామరస్య శంఖారావాన్ని పూరిద్దామని పిలుపునిచ్చారు. చాప క్రింద నీరులా దేశంలో పాకుతున్న మత ఛాందస భూతాన్ని నిలువరిద్దామని తెలిపారు. లౌకిక వాదులు, మత సామరస్యాన్ని కాంక్షించే శాంతి కాముకులు, ప్రజా సంఘాలు, ప్రజా స్వామ్య ప్రేమికులు, ఇంకా అన్ని వర్గాల ప్రజా సమూహాలు అత్యధిక సంఖ్యలో ఈ సమావేశంలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇక పట్టణాలలో పెంచిన ఆస్తి (ఇంటి) పన్ను తగ్గించాలని, ఆస్తి విలువ ఆధారిత ఇంటి పన్ను విధానాన్ని రద్దు చేయాలని సిపిఐ(యం) డిమాండ్ చేసింది. దీనికి సంబంధించి బుధవారం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఓ ప్రకటనను విడుదల చేశారు. 202526 సంవత్సరాలకు సంబంధించి పట్టణాలలో ఆస్తి పన్ను గత సంవత్సరంతో పోలిస్తే 15 శాతం, 202021 సంవత్సరాలతో పోల్చితే 30 శాతం పన్ను పెంచుతూ, గుట్టుచప్పుడు కాకుండా ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిందని అన్నారు. దీనివలన 320 కోట్ల రూపాయల భారం పట్టణ ప్రజలపై పడుతుందని తెలిపారు. ఎన్నికలలో కూటమి పార్టీలు ఆస్తి విలువ ఆధారిత పన్ను విధానాన్ని సమీక్షిస్తామని.. పన్నులు పెంచబోమని హామీ ఇచ్చాయని, మేనిఫెస్టోలో పెట్టారని గుర్తు చేశారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం మాట తప్పిందని అన్నారు. గత వైసిపి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు లొంగి ఆస్తి విలువ ఆధారిత పన్ను విధానాన్ని ప్రవేశపెట్టి చట్ట సవరణ చేసిందని, జీవో 198 విడుదల చేసిందని గుర్తు చేశారు. గత వైసిపి ప్రభుత్వ బాటలోనే కూటమి ప్రభుత్వం నడుస్తూ ఇంటి పన్నులు పెంచిందన్నారు. గత ఐదు సంవత్సరాల్లో సుమారు 100 శాతం పన్ను పెరిగిందన్నారు. ఇది ఇంటి యజమానుల మీదే కాకుండా అద్దెదారులపైన పరోక్ష ప్రభావం పడుతుందని చెప్పారు. పట్టణాలలో పౌర సౌకర్యాల కల్పనపై దృష్టి పెట్టకుండా ప్రభుత్వాలు, స్థానిక సంస్థలు పన్నుల పెంపుపై దృష్టి పెట్టడం తగదు అని అన్నారు. హామీ ఇచ్చిన విధంగా ఆస్తి విలువ ఆధారిత పన్ను విధానాన్ని రద్దు చేయాలని కోరారు. పెంచిన ఇంటి పన్నును ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. పెంచిన పన్నుకు వ్యతిరేకంగా పట్టణ ప్రజలు సంఘటితంగా ప్రతిఘటించాలని వి.శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.

# దుర్గామల్లేశ్వర స్వామివార్ల రథోత్సవం

## - ఆగమోక్తంగా కొనసాగుతున్న చైత్రమాస బ్రహ్మోత్సవాలు



**ఇంద్రకీలాద్రి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త** దుర్గమ్మవారి ఆలయంలో ఇంద్రకీలాద్రిపై చైత్రమాస బ్రహ్మోత్సవాలు బుధవారం ఆగమోక్తంగా నిర్వహించారు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్లకు మంగళస్నానాలు గావించి, నూతన వధూవరులుగా ముస్తాబు చేశారు. విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనము, అంకురార్పణ, అఖండ దీపస్థాపన, కలశారాధన, బలిహరణ, అగ్ని ప్రతిష్టాపన, ధ్వజారోహణం నిర్వహించారు. సాయం సంధ్యాకాలంలో శ్రీ మల్లేశ్వర స్వామివార్ల మండపం నుండి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి అమ్మవార్లను వెండి రథంపై వేంచేపు చేయగా, నగర వీధుల్లో విహరిస్తూ భక్తులను కటాక్షించారు. శ్రీ స్వామి అమ్మవార్ల రథంకు ముందుగా పలు రకాల తప్పెట్లు, కోలాటాలు, భజనలు, వివిధ రకాల వేషధారణలు సాగుతుండగా, మంగళవాయిద్యాల నడుమ, వేదమంత్ర ఘోషలతో శ్రీ స్వామి అమ్మవార్ల విహారం ఘాట్‌రోడ్డు వద్ద వేంచేసియున్న శ్రీ కామధేను అమ్మవారి ఆలయం వద్ద ప్రారంభమై, కుమ్మరిపాలెం, కామకోటి నగర్, శంకరమఠం, విద్యాధరపురం, సొరంగమార్గం, కొత్తపేట, బ్రాహ్మణ వీధి, మెయిన్‌బజార్ ప్రాంతాల మీదుగా భక్తులను కటాక్షిస్తూ విహరించారు. అడుగడుగునా భక్తులు టెంకాయలు, పసుపు, కుంకుమ, పూలమాలలు, హారతులతో శ్రీ స్వామి అమ్మవార్లకు మొక్కులు సమర్పించుకున్నారు. అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లను తిరిగి శ్రీ మల్లేశ్వర మండపానికి తీసుకొచ్చి అక్కడ ప్రత్యేక పూజాదికాలు జరిపారు.

- నేడు రావణ వాహన సేవ :

నేడు గురువారం శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్లు రావణవాహనంపై విహరిస్తూ భక్తులను కటాక్షిస్తారని ఇఒ కె రామచంద్ర మోహన్ తెలిపారు. , 10వ తేదీ రావణ వాహన సేవ, 11వ తేదీ నంది వాహన సేవ, 12వ తేదీ సింహవాహన సేవ, 13వ తేదీ నదీ విహారము జరుగుతాయి. ఆర్జిత సేవగా నిర్వహించే శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దివ్య లీలా కళ్యాణోత్సవంలో పాల్గొనదలచిన ఉభయ దాతలు రు.1116 (దంపతులకు) చెల్లించి పాల్గొంటే శేషవస్త్రం, రవిక, శ్రీ అమ్మవారి చక్రపీఠం, 1పెద్దలడ్డు, ఇరువురికి ముఖమండప దర్శనము కల్పిస్తామన్నారు. కళ్యాణం 11వ తేదీ రాత్రి 10.30 లకు ప్రారభమవుతుందని ఇఒ కె రామచంద్ర మోహన్ తెలిపారు.

- శాశ్వత అన్నదానంకు విరాళం:

దుర్గమ్మవారి ఆలయంలో జరిగే శాశ్వత నిత్యాన్నదాన పథకానికి హైదరాబాద్‌కు చెందిన ఎం యతిరాజు రు.1లక్ష 1వెయ్యి, 116లను ను విరాళంగా బుధవారం ఆలయాధికారులకు అందించారు. దాతకు వారి కుటుంబసభ్యులకు దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసిన అనంతరం దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

# ధర్మవరం మైదానంలో రాష్ట్ర హాకీ పోటీలు

## హాకీ పోటీ విజేతలకు ట్రోఫీలు, పథకాలు అందజేసిన ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్



**ధర్మవరం టౌన్, ఏప్రిల్ 09 (ప్రభాతవార్త)** పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాల క్రీడా మైదానంలో ఈనెల ఆరవ తేదీ నుంచి 9వ తేదీ వరకు రాష్ట్ర హాకీ పోటీలు నిర్వహించారు. నాలుగు రోజులపాటు నిర్వహించిన ఈ హాకీ పోటీలకు రాష్ట్రవ్యాప్తంగా హాకీ క్రీడాకారులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చూపడం జరిగింది. బుధవారం చివరి రోజున సెమీఫైనల్, ఫైనల్ నిర్వహించారు. సెమీ ఫైనల్ లో తిరుపతికాకినాడ (01), అన్నమయ్యకడప (45), కాకినాడ కడప (20), అన్నమయ్య తిరుపతి (31),(సూట్ అవుట్) సెమీఫైనల్ పోటీలు జరిగాయి. తదుపరి ఫైనల్ పోటీల్లో కాకినాడ కడప (20), విన్నర్స్ గా కాకినాడ, సెకండ్ లో కడప జిల్లా, థర్డ్ లో అన్నమయ్య జిల్లా కైవాసం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ధర్మవరం ఎమ్మెల్యే, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పాల్గొని, హాకీ క్రీడలో పాల్గొన్న వారందరికీ కూడా అభినందన శుభాకాంక్షలు తెలుపుతూ, గెలుపొందిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేసి పథకాలు మరియు ట్రోఫీలు అందించారు. ఈ హాకీ పోటీలను విజయవంతం చేసిన వారందరికీ కూడా వారు కృతజ్ఞతలను తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ హాకీ టర్ఫ్ కోర్టును వీలైనంత త్వరలో ధర్మవరంలో ఏర్పాటు చేస్తారని వారు హామీ ఇచ్చారు. ధర్మారంలో ఏ క్రీడలైనా సరే రాష్ట్ర జాతీయ స్థాయికి వెళుతుండడం నిజంగా నిర్వాహకులు యొక్క కృషి శ్రమ అని తెలుపుతూ అభినందించారు.

# తిరుమల సమాచారం

## ఒంటిమిట్ట సీతారాముల కల్యాణానికి తిరుమల లడ్డూలు -70వేలు ప్రత్యేక ప్యాకింగ్



**తిరుమల,ఏప్రిల్ 9ప్రభాతవార్తప్రతినిధి:** ఏకశిలానగరం కడపజిల్లా ఒంటిమిట్టలోని కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో శుక్రవారం సాయంత్రం జరిగే కల్యాణోత్సవానికి తిరుమల వెంకన్న లడ్డూలు అందజేయనున్నారు. 70వేల లడ్డూలను ప్రత్యేకంగా తయారుచేసిన తిరుమల ఆలయ పోటు కార్మికులు వీటిని ప్రత్యేక అట్టబాక్సుల్లో ఉంచి ప్యాకింగ్ చేశారు. తిరుమలలోని శ్రీవారిసేవాసదన్-2లో బుధవారంఉదయం నుండి 300మంది శ్రీవారి సేవకుల సహకారంతో లడ్డూలు ప్యాకింగ్ చేపట్టారు. ఈ లడ్డూలను మూడు విడతలుగా ఒంటిమిట్టకు వాహనాల్లో పంపారు. 11వతేదీ రేపు సాయంత్రం సీతారాముల కల్యాణానికి విచ్చేసే భక్తులకు అందించేందుకు ఈ తిరుమలలడ్డూలు సిద్ధమయ్యాయి. డిప్యూటీ ఇఒ జనరల్ శివప్రసాద్, ఎఇఒ బాలరాజు ఆధ్వర్యంలో రాష్ట్రపండుగగా జరిగే సీతారాముల కల్యాణంలో లడ్డూప్రసాదాలను పంపిణీ చేస్తారు. భక్తులు ఎంతో ప్రీతికరంగా, భక్తితో లడ్డూప్రసాదాలు స్వీకరిస్తారు.

# లోకకల్యాణం కోసమే మహాపాదయాత్ర

## - పెనుగొండక్షేత్ర పీఠాధిపతి ప్రజ్ఞానందసరస్వతి



**తిరుమల,ఏప్రిల్ 9ప్రభాతవార్తప్రతినిధి:** లోకకల్యాణం,హిందూ ధర్మపరిరక్షణకోసం గోవిందుని పదసేవలో తెనాలి నుండి తిరుమలకు మహాపాదయాత్ర చేపట్టామని పెనుగొండ క్షేత్ర పీఠాధిపతి ప్రజ్ఞానందసరస్వతి స్వామి ౹(బాలస్వామి) తెలిపారు. ఇందులో భాగంగానే తిరుమలకుచేరుకుని కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడం జరిగిందన్నారు. తెలుగురాష్ట్రాలు పాడిపంటలతో, రైతులు సంతోషంగా ఉండాలనే ఈ మహాపాదయాత్ర చేపట్టామన్నారు. శ్రీవారి కల్యాణాలు కూడా నిర్వహిస్తున్నామన్నారు. బుధవారం ఉదయం పీఠం ప్రతినిధులతో కలసి స్వామి శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.

# రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి దిశగా అడుగులు

## - ఆర్థికంగా ఎదుగుదలకే పి4 విధానం : రాష్ట్రమంత్రి కొల్లు



**తిరుమల,ఏప్రిల్ 9ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్ని విధాలా సర్వతోముఖాభివృద్ధి చెందేలానే పట్టుదలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రణాళికలతో పనిచేస్తున్నారని, ఇందులో భాగంగానే పి4 విధానం అమలుచేయడం జరుగుతుందని రాష్ట్రమంత్రి కొల్లురవీంద్ర తెలిపారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలనేది ముఖ్యమంత్రి ఆశయమన్నారు. ఇదే లక్ష్యంతో పి4 విధానాన్ని అమలుచేసి ,పేద,మధ్యతరగతి ,ఆర్థికంగా వెనుకబడిన వారిని అభివృద్ధిచేయడమే ఉద్దేశ్యమన్నారు. అనుచరులతో కలసి మంత్రి కొల్లురవీంద్ర బుధవారం ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# అందరికీ మంచి జరగాలి:నేపాల్ జడ్జి



**తిరుమల,ఏప్రిల్ 9ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలకు శుభాలు కలగాలని వేడుకున్నట్లు ప్రముఖులు తెలిపారు. బుధవారం ఉదయం తిరుమలేశుని తెలంగాణ ఎస్సీఎస్టీకమిషన్ ఛైర్మన్ బక్కివెంకటయ్య, ఎంపి కృష్ణప్రసాద్, ఎంఎల్‌సి దువ్వాడ శ్రీనివాస్, నేపాల్ దేశం న్యాయమూర్తులు జస్టిస్ ప్రకాశ్‌మామ్‌సింగ్‌రౌత్, జస్టిస్ హరిప్రసాద్‌ఫయుల్, మరో ముగ్గురు బృందం ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# అద్వితీయంగా సంపూర్ణ రజిత శ్రీమహాలక్ష్మి అమ్మవారి విగ్రహ పునఃప్రతిష్ట వేడుక



**జగ్గయ్యపేట, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని పాతపేట గట్టు సమీపంలో గల ప్రాచీన సంపూర్ణ రజిత శ్రీమహాలక్ష్మి అమ్మవారి విగ్రహ పునఃప్రతిష్ట వేడుక బుధవారం అద్వితీయంగా శోభాయమానమై తేజరిల్లింది. జంతు, పక్షు బలులతో దాదాపు రెండున్నర దశాబ్దాల క్రితం వరకు బడుగుల ఆరాధనలు అందుకున్న కోటమైసమ్మ అమ్మవారు అహింసా మూర్తిగా శ్రీమహాలక్ష్మిగా అవతరించగా భక్తుల కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా, శాంతిమూర్తిగా భక్తుల నీరాజనాలందుకుంటున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో తొలి సంపూర్ణ వెండి దేవాలయంగా రూపుదిద్దుకున్న ఈ ఆలయ ప్రాభవం రాష్ట్రంలోని నలుమూలలా విస్తరించింది. డాక్టర్ ఏపిజె అబ్దుల్‌కలాం అంతర్జాతీయ పురస్కార గ్రహీత, ప్రముఖ తాత్వికులు, బలుసుపాడు శ్రీగురుధామ్ వ్యవస్థాపకులు గెంటేల వెంకటరమణ-వసంతలక్ష్మి గురు దంపతులు అమ్మవారి విగ్రహ, యంత్ర పునఃప్రతిష్టను శాస్త్రోక్తంగా, వేద మంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ కన్నుల పండువగా నిర్వహించారు. ఈసందర్భంగా తాత్వికులు వెంకటరమణ భక్తులకు అనుగ్రహభాషణచేస్తూ సమాజంలోని అందరూ సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరటం ద్వారా అమ్మవారి అనుగ్రహం లభిస్తుందన్నారు. త్రిమూర్తి స్వరూపమైన అమ్మవారు 'ఓం శ్రీమాత్రేనమహః' అనే మంత్రం చేత శుభాలు కలిగిస్తారన్నారు. శ్రీగాయత్రి ఆశ్రమ వ్యవస్థాపకులు, ఆధ్యాత్మికవేత్త చిట్టా లక్ష్మీనరసింహశాస్త్రి అమ్మవారిని అర్చించి భక్తులకు అమ్మవారి వైభవం గురించి అనుగ్రహభాషణచేశారు. అమ్మవారు కష్టాలను కూడా అందించి వాటి నుండి తేలిగ్గా బయటపడే విధంగా అనుగ్రహిస్తుందన్నారు. కాగా ఆలయ అభివృద్ధి కమిటి అధ్యక్షులు అత్తులూరి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి కొండూరి నాగేశ్వరరావు, కమిటి సభ్యుల ఆధ్వర్యంలో పునఃప్రతిష్ట వేడుక అంగరంగ వైభవంగా కొనసాగింది. కార్యక్రమాల్లో స్థానిక ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), ఎన్‌టిఆర్‌జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్, మాజీ ప్రభుత్వవిప్, ఎన్‌టిఆర్‌జిల్లా జనసేన అధ్యక్షులు సామినేని ఉదయభాను, మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, సిఐ పి వెంకటేశ్వర్లు, పట్టణ ఎస్ఐలు జిరాజు, వెంకటేశ్వరరావు, వైఎస్ఆర్‌సిపి నేత వట్టెం మనోహర్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

# 3,800 గ్రామాలలో విన్సెంట్ ఫెర్రర్ 105వ జయంతి వేడుకలు - బత్తలపల్లిలో విన్సెంట్ ఫెర్రర్ సమాధిని సందర్శించిన అన్నే ఫెర్రర్

**అనంతపురం, ఏప్రిల్ 9, (ప్రభాతవార్త బ్యూరో)** ఆర్డిటి వ్యవస్థాపకుడు, ఉమ్మడి అనంతపురం జిల్లా అభ్యున్నతి కోసం అహర్నిశలు పనిచేసిన దివంగత విన్సెంట్ ఫెర్రర్ 105 వ జయంతి వేడుకలు బుధవారం భారీ ఎత్తున జరిగాయి.. ఆర్డిటి కార్యక్రమాలు ఉన్న ఆంధ్ర, తెలంగాణ జిల్లాల్లో దాదాపు 3,800 గ్రామాల్లో విన్సెంట్ ఫెర్రర్ జయంతి వేడుకలను అభిమానులు జరుపుకోవడం విశేషం. ఈ సందర్భంగా విన్సెంట్ ఫెర్రర్ చేసిన అభివృద్ధి ,సేవ కార్యక్రమాలను నెమరు వేసుకున్నారు. ప్రజలచే అట్టడుగు స్థాయి చొరవ అయిన ఖీఇండియా ఫర్ ఇండియాఖీ చొరవలో భాగంగా ప్రజలు తమ సేవా హుండీలను నిర్వహించడం, హుండీలో డబ్బులు వేయడం, మళ్లీ తీయడం, ఆర్‌డిటికి విరాళాలు ఇవ్వడానికి ప్రజలు ఈ సందర్భంగా పెద్ద ఎత్తున కలిసి వచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజు అని ప్రాంతాల్లో 1,60,000 హుండీలను తెరిచినట్లు ఆర్డిటి వర్గాలు తెలిపారు. అనంతపురంలోని ఆర్‌డిటి ప్రధాన క్యాంపస్‌లో జరిగిన వేడుకల్లో, ఆర్‌డిటి ప్రోగ్రామ్ డైరెక్టర్ మోంచో ఫెర్రర్ మాట్లాడుతూ, "మా తండ్రి విసెంట్ ఫెర్రర్ జయంతి సందర్భంగా ఆయనను మేము గుర్తుంచుకుంటాము అన్నారు. ఆయన జీవితం, పని మరియు విలువలు మన దైనందిన జీవితాల్లో, ప్రజల కోసం మేము చేసే పనిలో మాకు మార్గనిర్దేశం చేస్తారన్నారు.



# గర్భిణీలు పౌష్టికాహారం స్వీకరించాలి : ఐసిడిఎస్ సూపర్వైజర్ అరుణశ్రీ



**శంఖవరం , ఏప్రిల్ 09 ( ప్రభాతవార్త ) :**

గర్భిణీలు పౌష్టికాహారం స్వీకరించడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని ఐసిడిఎస్ సూపర్వైజర్ అరుణ శ్రీ పేర్కొన్నారు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ప్రధానమంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం మండల ఆరోగ్య అధికారి డా. ఆర్.వి.వి. సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా వైద్యులు డా. శెట్టిబత్తుల శ్రీ రామ్ రాజీవ్ కుమార్ వచ్చిన గర్భిణీ స్త్రీలకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఆరోగ్య రీత్యా తీసుకోవలసిన జాగ్రత్తలు, సరైన ఆహార అలవాట్లపై అవగాహన కల్పించారు. మొత్తం 32 మంది గర్భిణీ స్త్రీలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వీరిలో 11 మందిని హై రిస్క్ కేటగిరీలో గుర్తించడంతో వారి తగిన చికిత్స కోసం ప్రత్యేక సూచనలు ఇవ్వడం జరిగింది. అనంతరం సూపర్వైజర్ మాట్లాడుతూ 7వ పౌష్టికాహార పక్షోత్సవం నేటి నుండి ఈనెల 22 వరకు నిర్వహించడం జరుగుతుందని , పోషణ పక్వాడా ద్వారా గర్భిణీ స్త్రీలకు సరైన పౌష్ఠిక ఆహారం గురించి అవగాహన కల్పించారు. పీఎచ్సీ సిబ్బంది డాక్టర్ రవి శంకర్, సి హెచ్ ఓ మేరీ మణి, పి హెచ్ ఎన్ కృష్ణకుమారి,హెచ్ వి వెంకటలక్ష్మి, ఎ ఎన్ ఎం లు, ఎం ఎల్ హెచ్ పి లు, ఆశ కార్యకర్తలు మరియు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు

# వృత్తి నైపుణ్య శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి : గర్ల్ చైల్డ్ డెవలప్మెంట్ జిల్లా అధికారి భీమారావు



**అంబాజీపేట , ఏప్రిల్ 09 ( ప్రభాతవార్త ) :**

వృత్తి నైపుణ్య శిక్షణను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా గర్ల్ చైల్డ్ డవలప్మెంట్ అధికారి ఎం.ఎ.కె. భీమారావు అన్నారు. అంబాజీపేట జెడ్పీ హైస్కూల్లో పియం శ్రీ ఆధ్వర్యంలో సమగ్ర శిక్ష ద్వారా ఏర్పాటు చేసిన ఒకేషనల్ కోర్స్లో పదవ తరగతి పరీక్షలతో పాటు ఒకేషనల్ కోర్సు మీద 30 మార్కులకు పరీక్ష నిర్వహించారు.వీరులో టైలరింగ్ లో శిక్షణ తీసుకునేందుకు 43 మంది, ఎలక్ట్రికల్ అండ్ హార్డ్వేర్ శిక్షణ తీసుకునేందుకు 46 మంది హాజరయ్యారు. పదవ తరగతి పరీక్షల అనంతరం లెర్న్ అండ్ ఎర్న్ పద్ధతిలో 12 రోజుల ఇంటర్న్షిప్ కార్యక్రమాన్ని ఇన్చార్జి హెచ్ఎం ఎన్.సత్యనారాయణ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా భీమారావు మాట్లాడుతూ ఇంటర్న్ షిప్ లో భాగంగా ఒకేషనల్ ట్రైనర్స్ జి. తేజస్విని,వై.స్టీఫెన్ ల పర్యవేక్షణలో స్థానికంగా ఉన్న ఎలక్ట్రికల్ రివైండింగ్ షాపులు, టైలరింగ్, ఎంబ్రాయిడరీ షాపులలో విద్యార్థులను పరిచయం చేసి వారి ద్వారా శిక్షణ ఇప్పిస్తున్నామన్నారు.

విద్యార్థులు శిక్షణ తీసుకుంటున్న షాపులను, ప్రాంతాలను ఏఎంకే భీమారావు, వి సత్యనారాయణలు సందర్శించి విద్యార్థులను, ట్రైనర్స్ ను అభినందించారు.వృత్తి విద్యనభ్యసించడం ద్వారా భవిష్యత్తులో రాణించడానికి అవసరమైన నైపుణ్యాన్ని విద్యార్థులు సాధించుకోవచ్చన్నారు.

# రామచంద్రపురం మండలం పామర్రులో మెగా జాబ్ మేళాలు

## - నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోండి : మంత్రి వాసంశెట్టి సుభాష్

**కోనసీమ బ్యూరో**
**( కె. గంగవరం ) , ఏప్రిల్ 09 ( ప్రభాతవార్త ) :**

రామచంద్రపురం నియోజవర్గంలోని పదవ తరగతి, ఇంటర్మీడియట్ చదువుకుని ఖాళీగా ఉంటున్న నిరుద్యోగులకు ఇది ఒక శుభవార్త. నిరుద్యోగ నిర్మూలన కోసం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆశయం మేరకు "సత్యం వాసంశెట్టి ఫౌండేషన్" చైర్మన్ వాసంశెట్టి సత్యం ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదీన ఉదయం 9 గంటల నుంచి స్థానిక వివిఎస్ఎం కళాశాలలో, కె.గంగవరం మండలం పామర్రు జూనియర్ కళాశాలలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని మంత్రి సుభాష్ తెలిపారు. ఈ జాబ్ మేళాలో సుమారు 700 మందికి కాకినాడ, విశాఖపట్నం ప్రాంతాలలో ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఏర్పాటు చేశామన్నారు. కాకినాడ ఏరియాలో పనిచేసే వారికి రూ.12,400 వరకు జీతం, ఉచిత భోజన సదుపాయం, ఈ ఎస్ ఐ, పిఎఫ్ ఉంటాయన్నారు. విశాఖపట్నం ప్రాంతంలో పని చేసే వారికి రూ.15 వేలు నుంచి 18 వేలు వరకు జీతం ఇస్తారని, భోజన వసతి, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం ఉంటాయన్నారు. ఆసక్తి ఉ



న్న నిరుద్యోగులైన యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇంటర్వ్యూకు హాజరయ్యే వారు పదవ తరగతి, ఇంటర్ పాసైన మార్క్ లిస్టు, ఆధార్ కార్డు, పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు రెండు తో హాజరుకావాలని మంత్రి సుభాష్ సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ శ్ వాసంశెట్టి సత్యం తెలిపారు.

# జగజ్జీవన్ రామ్ కి భారత రత్న ప్రకటించాలి



**అమలాపురం , ఏప్రిల్ 09 ( ప్రభాతవార్త ) :**

డా.బాబూ జగజ్జీవన్ రామ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేసన్ ఆధ్వర్యంలో ఎత్తు రోడ్ వద్ద నవుండ్రు వాడపల్లి అధ్యక్షతన భారత మాజీ ఉప ప్రధాని,రాజకీయ ధురందరుడు డా. బాబూ జగజ్జీవన్ రామ్ 117 వ జయంతి ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్,కోనసీమ జె.ఎ.సి చైర్మన్ బండారు రామ్మోహన్ రావు,ఎ.ఐ.సి.సి మెంబర్ యార్లగడ్డ రవీంద్ర మాట్లాడుతూ జగజ్జీవన్ దేశాభివృద్ధికి చేసిన కృషిని కొనియాడారు.ఈ సందర్భంగా బాబు జగజ్జీవన్ రామ్ కి భారత రత్న పురస్కారం ఇవ్వాలని సమావేశం డిమాండ్ చేసారు. అనం తరం ఇటీవల ఆం.ప్ర స్టేట్ ఎస్సీ,ఎస్టీ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ రాష్ట్ర హానరబుల్ ఛైర్మన్ గా నియమితులైన మడికి శ్రీరాములు ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జె.ఎ.సి సభ్యులు మంత్రి ప్రగడ వేణుగోపాల్, రాయుడు శ్రీరామచంద్ర మూర్తి, సంఘ సభ్యులు సబ్రిజిస్ట్రారు రాయి రాంబాబు, మడికి సత్య నారాయణ,కృపావరం,కవి యం. వెంకటేశ్వరరావు,సవరపు నాని బాబు,మంద లక్ష్మణరావు, మసేనురావు,ఆకుమర్తి రమేష్, సవరపు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో ఎమ్మెల్యే నానాజీ పూజలు

**కాకినాడ రూరల్,ఏప్రిల్ 09 ( ప్రభాతవార్త )**

కాకినాడ రూరల్ మండలం తిమ్మాపురం గ్రామంలో వేంచేసి యున్న శ్రీ వేణుగోపాలస్వామి కళ్యాణ మహోత్సవం పురస్కరించుకుని కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు పంతం నానాజీ కుటుంబ సమేతంగా విచ్చేసి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ పెద్దలు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. ఎమ్మెల్యే నానాజీ అరుణ దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. తిమ్మాపురం జనసేన



పార్టీ సీనియర్ నాయకులు మాదారపు తాతాజీ, బత్తుల దొరబాబు, చోడిశెట్టి చక్రధర్, కుర్ర చంటిబాబు, తలాటం దుర్గ బాబు, యేసు సోమేశ్వరరావు, బెజవాడ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి ద్వితీయ వార్షికోత్సవ కళ్యాణం



**కాకినాడ రూరల్ , ఏప్రిల్ 09 ( ప్రభాతవార్త ) :**

రూరల్ మండలం చీడిగ గ్రామంలో కొలువుతీరిన శ్రీ దశావతార వేంకటేశ్వర స్వామి ద్వితీయ వార్షికోత్సవ కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. కాకినాడ రూరల్ నియోజకవర్గం ఎమ్మెల్యే నానాజీ సతీ సమేతంగా ఆలయానికి విచ్చేసి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. చీడిగ మాజీ సర్పంచ్ పితాని అప్పన్న దంపతులు, ఆలయ ధర్మకర్తలు కొప్పిశెట్టి గణేష్ , సిరంగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ : ఎంపీ సానా సతీష్ బాబు

## కాకినాడ రూరల్, పిఠాపురం నియోజకవర్గాలలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అసహనం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , ఏప్రిల్ 09 ( ప్రభాతవార్త ) :**

కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం ప్రజా దర్బార్ వినతుల స్వీకరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. తొలిసారిగా జిల్లా కేంద్రం కాకినాడలో ప్రారంభమైన ఈ దర్బార్ కు ఎంపీ సానా సతీష్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రజలు, టిడిపి కార్యకర్తల నుండి వినతులు స్వీకరించారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు పార్టీ అధిష్టానం నుండి, ప్రజలకు అధికారుల నుంచి సమస్యను పరిష్కారం చేసేందుకు ప్రజా దర్బార్ ఏర్పాటు చేయడం జరిగిందని సానా సతీష్ బాబు అన్నారు. కాకినాడ రూరల్, పిఠాపురం నియోజవర్గంలకు చెందిన నాయకులు టీడీపీ అధినాయకత్వం తీరుపై అసహనం వ్యక్తం చేశారు. తమ సమస్యలకు పరిష్కారం చూపించాలంటూ పట్టు పట్టడంతో పార్టీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ వారిని సముదాయించి ఇకనుండి ప్రతీ బుధవారం జిల్లాలో ఉన్న ఆయా నియోజకవర్గ కేంద్రాల్లో దర్బార్లు నిర్వహించి అక్కడ కార్యకర్తల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. దాంతో వారు



శాంతించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రజాదర్బార్ కార్యక్రమ ప్రాముఖ్యతను అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ వివరించారు. పది నెలల్లో సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రి లోకేష్ ముగ్గురు కలిసి రాష్ట్రానికి అధిక స్థాయిలో నిధులు తీసుకొచ్చి పలు అభివృద్ధి పనులు చేసేందుకు నాంది పలికారన్నారు. ప్రాముఖ్యత ఉన్న సమస్యను ప్రతిపక్ష వైసీపీ వారు కూడా చెప్పినా దాని పరిగణలోకి తీసుకొని అక్కడి కార్యకర్తల సూచన మేరకు పరిష్కారం చేస్తానని చెప్పారు. ముఖ్య అతిథి రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ కుమార్ మాట్లాడుతూ కార్యకర్తల్లో అసహనం ఉందని తెలిసి ఈ ప్రజా దర్బార్ కార్యక్రమం చేపట్టమన్నారు. ప్రతీ బుధవారం నిర్వహించే ప్రజా దర్బార్ కార్యక్రమాలకు తాను హాజరయ్యేలా ప్రయత్నిస్తానన్నారు. కాకినాడ రూరల్, పిఠాపురం నియోజక వర్గంలలో ఉన్న టీడీపీ కార్యకర్తలలో అసహనం ఉందని దాన్ని సమన్వయం చేస్తానన్నారు. తనకు ఎంపీ లాండ్స్ అందాయని ఈ నిధులతో ఎదిగే ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను తయారుచేసి ఇంకా వారిలో నైపుణ్యం పెంచేందుకు వీటిని వినియోగిస్తానని చెప్పారు. ఇంకా కాకినాడతో పాటు హైదరాబాదులో ఉన్న పారిశ్రామిక వేత్తలతో తనకు సంబంధాలు ఉన్నాయని నిరుద్యోగ సమస్య తీర్చి ఉద్యోగ, ఉపాధి కల్పనకు కృషి చేస్తానని సతీష్ చెప్పారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, ఎమ్మెల్యేలు నిమ్మకాయల చినరాజప్ప, జ్యోతుల నెహ్రూ ,మాజీ ఎమ్మెల్యేలు , ఎస్వీఎస్ఎన్ వర్మ ,పిల్లి అనంతలక్ష్మి దంపతులు, ప్రసంగించారు ఈ సమావేశంలో సీనియర్ టీడీపీ నేత, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, ,ఎండి జహీరుద్దీన్ జిలానీ, ఎండి సయ్యద్, వాసిరెడ్డి ఏసుదాసు, నురుకుర్తి వెంకటేశ్వర్లు, పెంకే శ్రీనివాస్ బాబా, చప్పిడి వెంకటేశ్వరరావు, బోళ్ళ కృష్ణ మోహన్, రామదేవు సీతయ్య దొర, వేటుకూరి నాగమణి, మల్లిపూడి వీరు, ఆళ్ల బాలకృష్ణ, గుత్తుల వెంకటరమణ, కొల్లాబత్తుల అప్పారావు, తోట నవీన్, సబ్బతి ఫణీశ్వరరావు, ఉండవెల్లి వీర్రాజు, తదితర నాయకులు, కార్యకర్తలు సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజా దర్బార్ కార్యక్రమానికి ముందు టీడీపీ వ్యవస్థాపకుడు, మాజీ సీఎం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# ఉచిత టైలరింగ్ సెంటర్ ప్రారంభం




**అమలాపురం , ఏప్రిల్ 09 ( ప్రభాతవార్త )**

సరిపల్లి పంచాయతీ తామర చెరువు పేటలో అల్ ఇండియా ఓఎన్జిసి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాజమండ్రి, అసెట్ వారి ఆర్థిక సహాయం తో ఉచిత టైలరింగ్ సెంటర్ ను ఏర్పాటు చేశారు.ఈ టైలరింగ్ సెంటర్లో 30మంది మహిళలకు ఉచితంగా అవకాశం ఉంటుంది. ఈటైలరింగ్ సెంటర్ ను గెద్దం స్వరూప సురేష్ బాబు ఆధ్వర్యం లో చైర్మన్ కొమ్ము సత్య నారాయణ ప్రారంబిచ్చినారు.ఈ కార్యక్రమం లో సెక్రటరీ రవీంద్ర న్వనవత్,సిఇసి సభ్యుడు ఎస్. రాజకుమార్,కాశీ శ్రీనివాసరావు, పొలమూరి బాబులు,గెడ్డం శ్రీనివాసరావు,గెడ్డం గోపాలరావు, నెల్లి బెంరాయ్,చైర్మన్ ధర్మసాల మహిళలు పాల్గొన్నారు.

# రాంగోపాల్ వర్మ పై పిర్యాదు



**రాజమహేంద్రవరం సిటీ , ఏప్రిల్ 09 ( ప్రభాతవార్త ) :**

ఉగ్రవాద చర్యలను ప్రోత్సాహించేలా ప్రముఖ సినీ దర్శకుడు నిర్మాత రాంగోపాల్ వర్మ (ఆర్జీవీ) తీరు ఉందని రాజమహేంద్రవరం 3వ పట్టణ పోలీస్ స్టేషన్ లో రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ వ్యవ స్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ పోలీసులకు పిర్యాదు చేసారు .దీనిపై ఆయన మాట్లాడుతూ రాంగోపాల్ వర్మ మీడియో ద్వారా రామాయణ , మహాభారతాల వ్యంగ్యంగా మాట్లాడుతూ భారతీయుల మనోభావాలను గాయపరిచాయన్నారు. ఇదేవిధంగా ఆంధ్రప్రదేశ్ , తెలంగాణా ప్రాంతాల మధ్య కుట్ర పూరితంగా రెచ్చగొడుతున్నాయని పలు ఆరోపణలు చేశారు. ఆయన వెంట అర్పిసి సెక్యూలర్స్ సర్వశ్రీ డి వి రమణమూర్తి , పెద్యాల కామరాజు, కాసా రాజు , సిమ్మా దుర్గారావు తదితరులు ఉన్నారు.

# జనసేన ఆధ్వర్యంలో గర్భిణీలకు ఆహారం పంపిణీ

**శంఖవరం , ఏప్రిల్ 09 ( ప్రభాతవార్త ) :**

మండల కేంద్రమైన శంకవరంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత అభియాన్ కార్యక్రమంలో వైద్య పరీక్షల నిమిత్తం వచ్చిన గర్భిణీలకు జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు భోజన సదుపాయాన్ని ఏర్పాటు చేశారు. మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షులు తలపంటి బుజ్జి ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి సూర్యకిరణ్ బాబి ప్రారంభించారు ఈ సందర్భంగా బాబి మాట్లాడుతూ మరో బిడ్డకు జన్మనిస్తున్న మాతృమూర్తులను ప్రతి ఒక్కరు గౌరవంతో చూడాలని గర్భిణీలు పోషక విలువలు గల పౌష్టికాహారం నిత్యం స్వీకరించాలని కోరారు. ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరిని ఆదుకోవడంతోపాటు గర్భిణీలకు భోజన సదుపాయం కల్పించిన బుజ్జి



నిఅభినందించారు. బుజ్జి మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో స్థానిక నేతలు సహకారంతో తన వంతు సహాయంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తనకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో డాక్టర్లు సత్యనారాయణ డాక్టర్ రాజీవ్ ప్రోగ్రాం కమిటీ సభ్యులు కరణం సుబ్రహ్మణ్యం శంకవరం మండలం జనసేన పార్టీ అధ్యక్షులు గాబు సుభాష్ , తలపంటి వీరబాబు తలపంటి కృష్ణ జనసేన నాయకులు జనసేన సభ్యులు పాల్గొన్నారు

# పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలి



**అంబాజీపేట , ఏప్రిల్ 09 ( ప్రభాతవార్త ) :**

పోషక విలువలు కలిగిన ఆరోగ్యవంతమైన ఆహారాన్ని తీసుకోవడం వల్ల గర్భిణీలకు తగిన పోషకాలు అందుతాయని పి.హెచ్.సీ వైద్యులు కె.ఎన్.శ్రీనివాసరావు, సూర్యనగేష్ లు అన్నారు. అంబాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి మాతృత్వ సురక్ష వందన (పీఎం ఎస్ఎంఎ) కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. సీజనల్గా లభించే పండ్లు,ఆకు కూరలు, గ్రుడ్లు పాలు తరచూ తీసుకోవాలని సూచించారు. నడక ద్వారా సరియైన వ్యాయామం లభిస్తుందన్నారు. నందంపూడిలో సీహెచ్ఓ బి.అప్పారావు ఆధ్వర్యంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, వడ గాల్పులపై తీసుకోవల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ భూలక్ష్మి, హెచ్వి శాంతకుమారి, ల్యాబ్ టెక్నీషియన్ రవితేజ, ఎఎన్ఎం, ఆశాలు పాల్గొన్నారు.

# ఆదిత్య లో కబడ్డీ పోటీలు ప్రారంభం

**గండేపల్లి , ఏప్రిల్ 09 ( ప్రభాతవార్త ) :**

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య అంతర్ విశ్వవిద్యాలయం పరిధిలో (ఇంట్రామ్యూరల్) కబడ్డీ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ పోటీలు ప్రారంభోత్సవానికి యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సిలర్ డా. ఎమ్ శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. ఎం.శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఈ టోర్నమెంట్ లో పాల్గొనే క్రీడాకారులు స్నేహపూర్వక వాతావరణంలో పోటీలను ఆసక్తి కరంగా విజయవంతగా పూర్తి చేయాలని కోరారు. విద్యార్థులు ప్రతీ ఒక్కరూ ఆటల్లో పాల్గొనుటకు ఆసక్తి చూపాలని ఎదో



ఒక క్రీడలో పాల్గొని శారీరక మానసిక ధృత్వాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు,ఈ కార్యక్రమంలో ప్రో వైస్ ఛాన్సలర్ డా. ఎస్ .రమాశ్రీ , డీన్ ప్రొఫెసర్ వి.సత్యనారాయణ , ఆర్గనైజింగ్ సెక్రటరీ డా. ఎన్. రవి విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆసుపత్రి నిర్లక్ష్యం వలన మృతి చెందాడు

**రాజమహేంద్రవరం సిటీ , ఏప్రిల్ 09 ( ప్రభాతవార్త ) :**

వైద్యులు నిర్లక్ష్యం వలన గుమిసెట్టి సత్యనారాయణ (54) అనే వ్యక్తి చనిపోయాడు అని అతని బంధువులు ఆరోపించారు. ఆలమూరుకు చెందిన సత్యనారాయణ రోడ్డు ప్రమాదంలో రెండు కాళ్ళకు దెబ్బలు తగిలాయి. దీనిపై నగరంలో దానవాయిపేట హీలియస్ హాస్పిటల్లో ఒక కాలుకి శస్త్రచికిత్స చేసినట్లు ఆసుపత్రి వైద్యులు జి.రఘు తెలిపారు. తర్వాత రోగికి గుండె పోటు రావడంతో సత్యనారాయణ మృతి చెందినట్లు వైద్యులు చెప్పారు. దీనిపై వైద్యుల నిర్లక్ష్యం కారణంగా చనిపోయాడని మృతుడి బంధువులు ఆసుపత్రి ఆవరణలో ఆందోళన చేశారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో




కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు



**కొత్తపేట రూరల్ , ఏప్రిల్ 09 ( ప్రభాతవార్త )**

ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చి వాటి పరిష్కారానికి ప్రముఖ పాత్ర పోషించే జర్నలిస్టులు సమాజ సేవా కార్యక్రమాలను చేపట్టడం అభినందనీయమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రశంసించారు. కొత్తపేట ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే సత్యానందరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులంతా కలిసి ప్రజలకు ఉపయోగపడే వైద్య శిబిరాన్ని నిర్వహించి ఉచితంగా మందులను అందించడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆయన సూచించారు. వైద్య శిబిరంలో బీపీ షుగర్ పరీక్షలు, గుండె, దంత, కంటి పరీక్షలు, స్త్రీలకు సంబంధించిన పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో సుమారుగా 500 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో రాజమండ్రి కి చెందిన నారాయణరెడ్డి పివిఆర్ మల్టీస్పెషల్టి మండపేట .శ్రీ భాను తేజస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, రేవతి హాస్పిటల్, డాక్టర్ మోహన్ డయాబెటిస్ హాస్పిటల్, గౌతమి నేత్రాలయం మరియు శ్రీరమా దంత వైద్యశాల, భాస్కర హాస్పిటల్, అమృత చర్మవ్యాధుల హాస్పటల్ వైద్యులు, సిబ్బంది ఉచిత సేవలందించారు. అనంతరం కొత్తపేట ఆర్డిఓ పి. శ్రీకర్ వైద్యులను దుస్సాలువా మెమొంటో లతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రమణ్యం, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బండారు శ్రీనివాసరావు, బిజెపి నాయకులు పాలూరి జయప్రకాశ్ నారాయణ, డి.ఎస్.పి సుంకర మురళీమోహన్, సర్పంచ్ భూసి జయలక్ష్మి భాస్కరరావు, టిడిపి మండల అధ్యక్షులు కంఠం శెట్టి శ్రీనివాసరావు, ధర్నాల రామకృష్ణ, ముత్యాల బాబ్జి, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు నంబూరి వీర వెంకటరెడ్డియ్య , ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు పాల్గొన్నారు.

# మాడ వీధులలో పొన్నవాహన సేవ విహరించిన శ్రీవారు




**కోనసీమ బ్యూరో , ఏప్రిల్ 09 ( ప్రభాతవార్త ) :**

కోనసీమ తిరుమల శ్రీదేవి భూదేవి సమేత శ్రీవేంకటేశ్వర స్వామి వారి కళ్యాణోత్సవాల భాగంగా మూడవ రోజు బుధవారం శ్రీ స్వామివారి పొన్నవాహన మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఇందులో భాగంగా ఉదయం కార్యక్రామములు తెల్లవారుజామున సన్నాయి వాయిద్యాలతో మేలుకొలుపు. గౌతమీ నదీ తీరాన నుంచి తీర్థపు బిందెలతో జలాభిషేకం,విశేషార్చన, నిత్య హెూమములు,నిత్య బలిహారణ,ద్రవిడ వేదపారాయణ, నీరాజన మంత్రపుష్పములు, తీర్థ ప్రసాద వినియోగం, రాత్రి ప్రధాన హెూమములు, దిగ్ దేవతా బలిహారణ, నీరాజన మంత్ర పుష్పములు, తీర్థ ప్రసాద వితరణ,ఉభయ దేవేరులతో శ్రీ స్వామి వారు పొన్న వాహ హనం పై మాడ వీధుల్లో కోలాహాలంగా విహ రించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వివిధ సాంస్కృతి కార్యక్రమాలతో గ్రామో త్సవం





అత్యంత వైభవోపేతంగా నిర్వహిం చారు.ఆలయ డిప్యూటీ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి నల్లం సూర్య చక్రధర రావు భక్తులకు ఎటువంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా ప్రతిష్టమైన



ఏర్పాట్లు చేశారు. కార్యనిర్వహణాధికారి ఆలయంలో అందు బాటులో ఉండటంవల్ల ఆలయ అభివృద్ధికి దోహద పడుతుందని భక్తులు ఆనందం వ్యక్తం చేశారు. గతంలో అధికారులు అందుబాటులో లేకపోవడం వల్ల లోపాలు తెలియ జేయడానికి ఇబ్బందులు ఏర్పడేవని ప్రభాతవార్త ప్రతినిధికి భక్తులు తెలియజేశారు. ఏ దేవాలయాల్లోనైనా భక్తులకు అ సౌకర్యాలు కలిగినప్పుడు తెలియజేయడానికి అధికారులు అందుబాటులో ఉండాలన్నారు. సూపరిం టెండెంట్ లు పులపర్తి రాంబాబు రాపాక శ్రీనివాస్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.



# నేత్రపర్వంగా వెంకన్న కళ్యాణం



**శంఖవరం , ఏప్రిల్ 09 ( ప్రభాతవార్త ) :**

శంఖవరం మండలంలోని నెల్లిపూడి శివారు తిరుపతి అగ్రహారం (బెండపూడి) శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణం అశేష భక్త జన సందోహం మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. వెంకన్న ఆలయంలో ఆలయ అర్చకులు అర్ధానికి రంగనాథ్, మంత్రం రత్నం రామకృష్ణ ఆధ్వర్యంలో వేకువ జాము నుండి స్వామి, అమ్మవార్లను సుంధరంగా అలంక రించిన కళ్యాణ వేదికపై ఆశీనులు గావించి, అంకురార్పణ, అగ్ని ప్రతిష్ఠాపన, అష్టదిక్పాలకుల ఆహ్వానం, ధ్వజారోహణం గావించి, గ్రామంలోని పుర వీధుల్లో గ్రామోత్సవం నిర్వహించారు. రాత్రికి కళ్యాణ వేదికపై నూతన వధూవరులైన స్వామి, అమ్మవార్లను ఆశీనులు గావించి, వేద పండితుల వేద మంత్రోచ్ఛారణలతో విఘ్నేశ్వర పూజ దీక్షాధారణ పుణ్యా వచనం ధ్వజారోహణ సుముహూర్తం కన్యాదానం తలంబ్రాలు వంటి కార్యక్రమాలతో పాటు విశేష పూజలు గావించి, కళ్యాణం శాస్త్రోక్తంగా వైభవంగా నిర్వహించారు. అనంతరం దర్మర్తలు పి అమ్మాజీ, పిజె ప్రసాద్ స్వామి, అమ్మవార్లను దర్శించిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసారు. స్వామివారి కళ్యాణం, దర్శన ఏర్పాట్లను కార్యనిర్వహణాధికారిణి రమణి సారధ్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. స్వామి వారిని దర్శించేందుకు తొండంగి, శంఖవరం, రౌతులపూడి మండలాల నుండి ఆశేష భక్త జనం హాజరుకాగా, వీరిలో అత్యధికులు గిరిజనులు కావడం విశేషం. వీరందరికీ బెండపూడి వెంకన్న సన్నిధిని ఆనుకుని ఉన్న బెండపూడి సాధువు గారి ఆశ్రమంలో ఉదయం నుండి రాత్రి వరకు మహా అన్న సమారాధన గావించారు.

## పాత ఇంటి దొంగ అరెస్టు



**రాజమహేంద్రవరం సిటీ , ఏప్రిల్ 09 ( ప్రభాతవార్త ) :**

ఉండ్రాజవరం పోలీస్ స్టేషన్ పరిధిలో తాళం వేసి ఉన్న ఇళ్లను వరుస దొంగతనాలకు పాల్పడిన పందిరి వెంకటనారాయణ పోలీసులు అరెస్టు చేశారు. దీనిపై జిల్లా పోలీసు కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఎస్పీ తెలిపిన వివరాలు. ఈ నెల 11వ తేదీన గ్రామానికి చెందిన సీపాని విజయలక్ష్మి ఇంట్లో జరిగిన దొంగతనం పై కేసు దర్యాప్తు చేపట్టామన్నారు. పాత నిందితుడు వెంకట నారాయణ నిందితుడుగా గుర్తించి కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. అతని నుండి సుమారు రూ. 53.6 లక్షల విలువైన 630 గ్రాముల బంగారు ఆభరణాలు, 4 కేజీల వెండి వస్తువులు, ఒక లక్ష రూపాయలు నగదు, ఒక శాంసంగ్ టీవీ, మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. వెంకటనారాయణ 2008 నుండి దొంగతనాలు చేస్తున్నాడని గతంలో రావులపాలెం, ఉండ్రాజవరం 57 కేసులు ఉన్నాయని చెప్పారు. నిడదవోలు సిఐ పివిజి. తిలక్, సిబ్బంది ఎస్పీ అభినందించారు.

# నిబద్ధతతో పనిచేసిన వారికి గుర్తింపు

**ప్రత్తిపాడు , ఏప్రిల్ 09 ( ప్రభాతవార్త ) :**

విది నిర్వహణలో నిబద్ధతతో పనిచేసిన వారికి సమాజంలో మరింత గుర్తింపు లభిస్తుందని ఎంపీడీవో ఎం వి ఆర్ కుమార్ బాబు పేర్కొన్నారు.స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్తిపాడు, పోతులూరు కార్యదర్శిలుగా పనిచేసిన శ్రీనివాసరావు మారేడుమిల్లి,గంగాధర్ మారేడు బాక బదిలీ అయ్యారు ఈ సందర్భంగా వారిని దుస్సాలు వాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి కాశీ విశ్వనాథం, ఏపీవో



కుమారస్వామి,పంచాయతీ కార్యదర్శులు వీరబాబు, కామరాజు,లక్ష్మీనారాయణ, పెదబాబు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది మూర్తి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# 270 కేజీల గంజాయి స్వాధీనం..లారీ డ్రైవర్ అరెస్ట్



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , ఏప్రిల్ 09 ( ప్రభాతవార్త ) :**

ఏజెన్సీ ప్రాంతం నుండి 270 కేజీలు గంజాయి తరలిస్తుండగా బొమ్మూరు పోలీసులు పట్టుకున్నారు. వీటి విలువ రూ. 13 లక్షల 50 వేలు ఉంటుందన్నారు. దీనిపై జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ డి. నరసింహ కిషోర్ విలేకరులకు తెలిపిన వివరాలు. గంజాయి తరలిస్తున్నారని సమాచారం రావడంతో దివాన్ చెరువు జాతీయ రహదారి జీరో పాయింట్ సమీపంలో తనిఖీలు చేపట్టగా 270 కేజీల గంజాయి ఒక కంటైనర్ లారీలో ఉన్నట్లు గుర్తించారు. గంజాయి, లారీ సీజ్ చేసి డ్రైవర్‌ను అరెస్టు చేసి విచారించారు. నర్సీపట్నం ఏజెన్సీ ప్రాంతం నుండి హర్యానాకు గంజాయి రవాణా చేస్తున్నారని చెప్పారు. అయితే లారీలో మరో వ్యక్తి ఉన్నాడని అతను పరారీలో ఉన్నాడన్నారు. గంజాయి సుమారుగా విలువ రూ. 13 లక్షల 50 వేలు, కంటైనర్ లారీ రూ. 30 లక్షలు ఉంటుందని చెప్పారు. బొమ్మూరు సిఐ పి. కాశీ విశ్వనాథం పోలీసు సిబ్బందిని ఎస్పీ అభినందనలు.

# గోపాలపురంలో మన బడికి పోదాం

- బడి ఈడు పిల్లల్ని పాఠశాలల్లో చేర్పించాలి
- తెలుగు రైతు రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఆకుల రామకృష్ణ



**రావులపాలెం ,ఏప్రిల్ 09 ( ప్రభాతవార్త )**

బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ కోరారు. రావులపాలెం మండలం గోపాలపురం మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం మన బడికి పోదాం కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా మిత్ర, డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం వంటి పథకాలతో ప్రభుత్వ విద్య ఉన్నత స్థాయిలో నిలబెట్టిందన్నారు. పరిశుభ్రమైన త్రాగునీరు, ప్రతి రోజూ ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రభుత్వ బడి కన్నతల్లి ఒడి నిర్వహణతో ప్రతీ విద్యార్థికి తల్లికి వందనంతో పాటు మూడు జతల యూనిఫాంలు అందజేస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి శ్రీనివాసరాజు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## శ్రీ స్వామివారి అన్నదాన పథకానికి రూ. 5,116 విరాళం



**అమలాపురం , ఏప్రిల్ 09 ( ప్రభాతవార్త ) :**

ప్రముఖ పుణ్యక్షేత్రం స్వయంభు ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవ స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవముల లో భాగంగా నాలుగో రోజు బుధవారం విశేష అర్చన, తులసిపూజ, అమ్మవార్లకు కుంకుమార్చన ఉదయం మరియు సాయంత్రం నిత్య ఉపాసన, బలిహరణ, నీరాజన మంత్రపుష్పములు ఆలయ అర్చకులు వేదపండితులు. ఘనంగా నిర్వహించారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాదాలను సేకరించారు. అనంతరం ర్యాలి చెందిన నాయుడు శ్రీను లక్ష్మి దంపతులు స్వామి వారి అన్నదాన పథకానికి రూ.5,116 వేలు విరాళంగా అందించారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి భాగవతుల వెంకటరమణ మూర్తి అర్చకులు దాతలకు ఆశీర్వచనం చేయించి , శ్రీ స్వామి వారి చిత్రపటం శేష వస్త్రంతో సత్కరించారు.

# మురారి దుర్గమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యేల సతీమణులు మణిమ్మ,వెంకటలక్ష్మి

**గండేపల్లి , ఏప్రిల్ 09 ( ప్రభాతవార్త ) :**

గండేపల్లి మండలం మురారి తోటలో వెలసిన కనకదుర్గమ్మ అమ్మవారిని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సతీమణి జ్యోతుల మణి,రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సతీమణి వెంకటలక్ష్మి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. రంగంపేట మండలం వడిసలేరుకు చెందిన పాల శివరామకృష్ణ జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, రాజనగరం ఎమ్మెల్యే బత్తుల బాలరామకృష్ణ, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ విజయం సాధిస్తే అమ్మవారికి మొక్కులు తీర్చుకుంటానని మొక్కుకుని బుధవారం ఆ మొక్కులు తీర్చుకున్న సందర్భంగా ఎమ్మెల్యేల శ్రీమతులు విచ్చేసారని కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో



జగ్గంపేట,రాజానగరం, కాకినాడ రూరల్ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పద్మశ్రీ, కూడా చైర్మన్ తుమ్మల బాబు, జిల్లా విభిన్న ప్రతిభా వంతుల అధ్యక్షులు మండపాక అప్పన్న దొర, ఉప్పలపాడు సర్పంచ్ అడబాల ఆంజనేయులు, జ్యోతుల సత్యమూర్తి అధిక సంఖ్యలో ఆ నియోజకవర్గాల నాయకులు పాల్గొన్నారు.

# అమ్మవారి ఆలయ నిర్మాణం నిలుపుదల చేయాలి

**అంబాజీపేట , ఏప్రిల్ 09 ( ప్రభాతవార్త ) :**

మండలంలోని వక్కలంక గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ఎనిమిది ఎకరాల చెరువు ఆక్రమణకు గురైందని, దాంతోపాటు చెరువుకు చెందిన స్థలంలో నిర్మిస్తున్న కనకదుర్గ అమ్మవారి ఆలయాన్ని నిలుపుదల చేయాలని వక్కలంక శ్రీ రజక సేవ అభివృద్ధి సంక్షేమ సంఘం డిమాండ్ చేస్తుంది. ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు మాట్లాడుతూ 8 ఎకరాల చెరువులో మూడు ఎకరాలు రజకులకు, ఐదు ఎకరాలు ఫిషర్మెన్ సొసైటీకి గతంలో ప్రభుత్వం కేటాయించిందన్నారు. 50 ఏళ్లుగా చెరువుని ఉపయోగించుకుంటూ పంచాయితీకి పన్ను చెల్లిస్తున్నామన్నారు. గ్రామంలో శెట్టిబలిజి సామాజిక వర్గంనకు కొంతమంది సుమారు ఎకరం చెరువు స్థలాన్ని ఆక్రమించుకుని నివాస గృహాలతో పాటు కమ్యూనిటీ భవనం నిర్మించుకున్నారన్నారు. ఇదిలా ఉండగా రజకులకు సంబంధించిన స్థలములో గతంలో తాత్కాలంగా అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించి, ఇప్పుడు శాశ్వతంగా ఆలయాన్ని నిర్మించే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఆలయం నిర్మించే స్థలంలో అడ్డుగా ఉన్న కొబ్బరి చెట్లను తొలగిస్తున్న సమయంలో రజకుల సంఘం తరపున అడ్డుకున్నామన్నారు. గ్రామ పెద్దల సమక్షంలో ఈనెల 7న చేసిన రాజీ ప్రయత్నాలు బెడిసి కొట్టడంతో బుధవారం ఉదయం సుమారు గం : 8.30 నిలకు శెట్టిబలిజ వర్గీయులు కొంతమంది కొబ్బరి చెట్లను నరికి వేశారన్నారు. దీంతో గ్రామ కార్యదర్శి, ఎంపీడీవోల దృష్టికి రజక సంఘీయుల తీసుకువెళ్లారు. రజకులకు చెందిన స్థలంలో చేపడుతున్న ఆలయ నిర్మాణాన్ని నిలుపుదల చేసి, చెరువు స్థలాన్ని సర్వే చేయాలని,మాకు చెందిన కొబ్బరి చెట్లను నరికిన వారిపై తగిన చర్యలు తీసుకుని, రజకులకు న్యాయం చేయాలని రజక కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గొల్లపల్లి ధర్మారావు, స్థానిక రజక సంఘం అధ్యక్షుడు నేదునూరి కళ్యాణ్, నేదునూరి సూర్య వెంకటరమణ, ముక్కామల ముత్యాలు, సామంతకుర్తి ఈశ్వరరావు, అధికారపు బాబ్జి, కమిడి అబ్బు, నేదునూరి పెద వెంకటేశ్వరరావులు అధికారులను కోరారు.

# సామర్లకోటలో బడి పిలుస్తోంది రా



**సామర్లకోట , ఏప్రిల్ 09 ( ప్రభాతవార్త ) :**

సామర్లకోట పట్టణం స్థానిక బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత తోటకూర సాయి రామకృష్ణ నేతృత్వంలో వినూత్నంగా ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. వేసవి కాలంలో మండుతున్న ఎండను సైతం లెక్క చేయకుండా సహచర ఉపాధ్యాయుల తో పాఠశాల పరిసర ప్రాంత ఇంటింటికి వెళ్లి బడి ఈడు పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ వచ్చే విద్యా సంవత్సరం లో తమ పాఠశాలలో జాయిన్ చేయవల సిందిగా కోరుతున్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం ప్రత్యేక ంగా ఇస్తున్న సదుపాయాలు, నాణ్యమైన విద్య, విశాలమైన తరగతులు ఒత్తిడి లేని విద్యలను దృష్టిలో ఉంచుకొని పిల్లల భవిష్యత్తు కోసం తమ పాఠశాలలో చేర్పించాలని కోరుతూ స్థానిక బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు తోటకూర సాయి రామకృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం నుంచి స్పెషల్ ఎన్రోల్మెంట్ నిర్వహించారు. ఇంటింటా తిరుగుతూ తల్లికి వందనం, ఉచిత యూనిఫాం, ఉచిత పుస్తకాలు, ఎన్.ఎం.ఎం.ఎస్, ట్రిబుల్ ఐటీ వంటి అదనపు సౌకర్యాలు తదితర అంశాలతో కూడిన కరపత్రాలు ద్వారా ప్రచారం చేస్తూ పలువురిని ఆకట్టు కుంటూ ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వి.రాజు,అరుణ తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బత్తుల

**సీతానగరం , ఏప్రిల్ 09 ( ప్రభాతవార్త ) :**

సీతానగరం మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ బుధవారం శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలో ఏళ్ల తరబడి ప్రజలు ఎదురుచూస్తున్న రఘుదేవపురం గ్రామం నుండి ముగ్గళ్ళ గ్రామం వరకు



రూ.3.25 కోట్ల రూపాయలతో సిసి రోడ్డు మరియు సీతానగరం గ్రామం నుండి పురుషోత్తపట్నం గ్రామం వరకు రూ.10.20 కోట్ల రూపాయల నిధులతో సిసి రోడ్ల నిర్మాణాలకు ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి,తెదేపా యువ నాయకుడు పెందుర్తి అభిరామ్,బిజెపి నియోజకవర్గ కన్వీనర్ నీరుకొండ వీరన్న చౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బలరామకృష్ణ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో పూర్తిస్థాయిలో సీతానగరం మండలంలో ఉన్న అన్ని రోడ్ల పునరుద్ధరణకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నా సేనా కోసం నా వంతు కో ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి,



గుర్రాల చలాం,మట్ట వెంకటేశ్వరరావు,కారిచర్ల విజయ శంకర్, ఏపీ ఆర్ చౌదరి,ఆర్ అండ్ బి అధికారులు, ఎంపీడీవో ఎం భారతి, తహసిల్దార్ అంకం శ్రీనివాస్ పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408.
RNI No.64863/96,"Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# పనే జీవితం కాకూడదు!

మన మనసు రోజూ ఒకేలా ఉండదు. ఒక రోజు ఉత్సాహంగా మొదలై పనులన్నీ చకచకా పూర్తి చేస్తే.. మరో రోజు డల్‌గా ప్రారంభమై..దాని ప్రభావం చేసే పనిపై, ఉత్పాదకతపై పడుతుంది. ఇందుకు వ్యక్తిగతంగా, వృత్తిపరంగానే కాదు ఇతర విషయాలూ కారణం కావచ్చు. ఏదేమైనా రోజు ప్రారంభంలోనే మనసు బాగోకపోవడం వల్ల ప్రతికూల ఆలోచనలు ఆవహిస్తాయి. పని పైనా దృష్టి పెట్టలేం. కాబట్టి ఇలాంటప్పుడు మూడ్‌ని తిరిగి సెట్ చేసుకోవాలంటవటేకొన్ని చిట్కాలు పాటించాలంటున్నారు నిపుణులు.



మనసు బాగోకపోయినా.. సమయానికి పని పూర్తి చేయాలని బలవంతంగా డెస్క్‌కే పరిమితమవుతుంటారు చాలామంది.నిజానికి దీనివల్ల పని ముందుకు కదలకపోగా.. మనసుపై మరింత ఒత్తిడి పడుతుంది. ఇలా పైపైన చేసే పని ద్వారా ఆశించిన ఉత్పాదకతనూ పొందలేం. కాబట్టి ఇలాంటప్పుడు పని నుంచి కాస్త విరామం తీసుకొని ప్రకృతితో గడపమంటున్నారునిపుణులు. మనసు బాగోకపోయినప్పుడు పది నిమిషాలు ప్రకృతితో మమేకమైతే ఒత్తిళ్లన్నీ మాయమై..తిరిగి పునరుత్తేజితం కావచ్చని ఓ అధ్యయ నంలో కూడా తేలింది. కాబట్టి మూడ్‌ని తిరిగి సెట్ చేసుకోవడానికి ఈ చిట్కా పాటించవచ్చు. ఒకవేళ పచ్చటి ప్రకృతి తమ చుట్టూ లేతనుకఉంటే.. ఆఫీస్‌లో మీకు నచ్చిన ప్రదేశం అంటూ ఒకటి ఉండే ఉంటుంది. కాబట్టి కాసేపు అక్కడ గడిపినా సమాన ఫలితాన్ని పొందచ్చంటున్నారు నిపుణులు. మీ బాస్ ఒప్పుకుంటే ఆ రోజంతా అక్కడే కూర్చొని పనిచేయచ్చు.

వృత్తిరీత్యా ఇప్పుడు చాలా సమయం కంప్యూటర్, ల్యాప్‌టాప్ ముందు గడపాల్సి వస్తోంది.అయితే దాన్నుంచి వెలువడే బ్లూ లైట్ మన శరీరంలో మెలటోనిన్ అనే హార్మోన్ విడుదలను నియంత్రిస్తుంది. మనల్ని సుఖనిద్రకు ప్రేరేపించే హార్మోన్ ఇది. ఈ హార్మోన్ స్థాయిలు తగ్గడం వల్ల రాత్రుళ్లు సరిగ్గా నిద్ర పోక.. దాని ప్రభావం మరుసటి రోజు పనిపై పడు తుంది. కాబట్టి.. పని వేళల్లో కాకుండా మిగతా సమయాల్లో ఇలాంటి గ్యాడ్జెట్లను పూర్తిగా పక్కన పెట్టమని చెబుతున్నారు నిపుణులు. ఈ క్రమంలో ఇంట్లో వాళ్లతో, స్నేహితులతో సమయం గడపడం.. అభిరుచులపై దృష్టి సారించడం వల్ల మనసు మరింత ఉత్తేజితం అవుతుంది. అలాగే ఖాళీ సమయాల్లో వ్యాయామానికి సమయం కేటాయించినా శరీరంలో హ్యాపీ హార్మోన్ల స్థాయుల్ని పెంచుకోవచ్చు.

ఉదయం ఉత్సాహంగా పని ప్రారంభించినా.. ఉన్నట్లుండి మధ్యలో మూడ్ పాడవడం, పనిపై ఆసక్తి తగ్గిపోవడం..వంటివి మనలో చాలా మందికి అనుభవమే! ఇలాంటప్పుడు ఒక్కోసారి ఇంటికెళ్లిపోవాలనిపిస్తుం టుంది.

కానీ దానివల్ల ఆరోజు మనం పూర్తిచేయాల్సిన పనిలో మధ్యలోనే ఆగిపోతుంది. కాబట్టి ఇలాంటప్పుడు సానుకూల దృక్పథం నింపే వ్యక్తులతో మాట కలపడం మంచిదంటున్నారు నిపుణులు. □

## చెలి చిట్కా

★ పప్పు ధాన్యాలు నిలువవుంచిన పాత్రలకింద తాజా వేప ఆకులు వేస్తే పురుగులు రావు

★. పాలలో పుదినా ఆకులు వేస్తే విరగవు.

# గజానన మహారాజ్



గజానన అది పూనా నగరం. ఆగస్టు 17, 1925వ సంవత్సరం. ' నా ఫకీర్ తాజ్ వెళ్లిపోయాడు' అని బాబా జాన్ అన్నది తన దగ్గర ఉన్న సందర్శకులతో. ఎవరికీ అర్థం కాలేదు. తెల్లవారింది. వార్తాపత్రికలు తాజుద్దీన్ బాబా ఆగస్టు 17న మహా సమాధి చెందారన్న వార్తను ప్రచురించాయి. తాజుద్దీన్ బాబాను బాబా జాన్ ' నా ఖలీఫా' అనేది. షిరిడీలో కూడా అలాగే జరిగింది. 1910 రుషి పంచమి రోజున. ' నా ప్రాణం నన్ను విడచి పోతోంది, నా ఆత్మ శరీరాన్ని విడిచేస్తోంది' అని సాయి పలికి, ఎంతగానే దుఃఖంతో ఉన్నారని కపర్దే కుమారుడు తెలిపాడు. అంటే షేగాంలో గజానన్ మహారాజ్ శరీరాన్ని విసర్జించిన రోజు అది. సాయికి గజానన్‌కి గల అనుబంధం వర్ణనాతీతం. షేగాంలో భాద్రపద చవితినాడు గణపతిని ప్రతి ఇంటా పూజించిరి. మరుసటి దినమున తన వారిని దగ్గరకు పిలిచాడు గజానన్ మహారాజ్ 'చతుర్థి నాడు పార్థివ గణపతిని అర్చించి, పూజించి ఆ మరుసటి దినమున విసర్జన చేసి నిమజ్జనంగావింతురు. ఆ దినము నేడే. అటులనే ఈ పార్థివ దేహమును నేడే విసర్జించుచున్నాను. నేను మిమ్ములను కాపాడి, రక్షించి, ఉద్ధరించుటకు వచ్చితిని. ఈ శరీరము మనము కట్టుకుని వస్త్రమువలె విసర్జింపవలసి ఉన్నది' అని గజానన్ మహారాజ్ పలికారు. ఆయన భక్తులకు ఆయన గణపతి. భక్తులందరూ దుఃఖింపసాగారు. తండ్రిని ఏ కుమారులు వదులుకొందురు. షిరిడీలో ఉన్న సాయి బాబాయే తన ప్రాణం తనను విడిచి పోతోందని విలపించినపుడు, సామాన్య మానవులు ఆ వియోగాన్ని తట్టుకొనగలరా? ఆ సంగతి గజానన్‌కు తెలియని విషయం కాదు. 'నేను వెడలిపోతిని అని అనుకొనకుడు. మీ భక్తి యందు బేధము రానీయకుడు. నన్నెన్నడును మరువకుడు. నేనిచ్చటనే ఉండెదను. మిమ్ములను కాపాడెదను' అన్నారు గజానన్ అక్కడున్న వారితో. 'జై గజానన్' అంటూ ఆయన పాంచభౌతిక శరీరాన్ని విడిచారు. ఆయన భౌతిక శరీరాన్ని మాత్రమే విడిచారు. వారు ఎల్లప్పుడు తన వారిని విడువడు, మరువడు. అయితే ఆయన మనలను ఎట్లు జ్ఞప్తియందు ఉంచుకొనును. నిరంతరం గజానన్ మహారాజుల స్మరణయే సులభమార్గం. □

# పిల్లల ప్రవర్తన గమనించాలి



**ఎస్.బి.సుధాకర్‌రెడ్డి**
**సైకాలజిస్టు**

ప్రశ్న : **నేను ఉగాదికి మా అక్క వద్దకు వెళ్లాను. అక్కడ నాలుగు రోజులు ఉన్నాను. వారు ఒక పెద్ద అపార్ట్‌మెంట్‌లో ఫ్లాట్ కొనుక్కుని కాపురం ఉన్నారు. అపార్ట్‌మెంట్‌లో వందకు పైగా కుటుంబాలు కాపురం ఉన్నారు. అక్కడ పిల్లలు ఆడుకోవడానికి ఖాళీ స్థలం ఉంది. కాబట్టి అక్కడ దాదాపు 20 మంది పిల్లలు ఆడుకుంటుంటారు. అయితే మా అక్క కూతురు ఒక అబ్బాయితో చాలా చనువుగా ఉండటం చూసాను. ఎనిమిదవ తరగతి చదివే అమ్మాయి, ఇంటర్ చదివే అబ్బాయి ప్రవర్తన కొంత అనుమానాస్పదంగా కనిపించింది. ఒకరి మీద ఒకరు పడటం, ఒకరి చేతిలోది ఒకరు లాక్కుని కొంత తిని కొంత తినిపించడం లాంటివి చూసాను. అందరు పిల్లలు ఇళ్లకు వెళ్లిపోయినా వారిద్దరే ఒంటరిగా మాట్లాడుకోవడం గమనించాను. ఒక్కోసారి ఒకరి ఒడిలో ఒకరు పడుకోవడం చూశాను. వారి ప్రవర్తన కొంత అనుమానాస్పదంగా ఉండటంతో మా అక్కకు చెప్పాను. అమ్మాయిని మందలించి జాగ్రత్తలు చెప్పాలని సూచించాను. దానికి మా అక్క స్పందన వేరుగా కనిపించింది. ప్రతి విషయాన్ని భూతద్దంలో చూడకూడదని నాకే హితవు చెప్పే ప్రయత్నం చేసింది. పిల్లలు అన్నాక కలివిడిగా ఉంటారని, సరదాగా ఆడుకుంటారని చెప్పింది. ఆ అబ్బాయిలో కొన్ని ప్రవర్తనాలోపాలు ఉన్న విషయం చెప్పాను. అతనిలో హైపర్ యాక్టివ్‌నెస్, మొండితనం, హింసాప్రవృత్తి ఉన్న విషయం వివరించాను. ఇప్పటి సమాజంలో జరుగుతున్న పరిణామాలను విశ్లేషించాను. టీనేజీ ప్రేమలు, దాడులు, గొడవలను గూర్చి కూడా తెలిపాను. అన్నీ విన్నప్పటికీ మన బంగారం మంచిదయితే ఎవరూ ఏమీ చేయలేరని బదులు చెప్పింది. తన కూతురు నిప్పులాంటిదని, అనవసరంగా ఏవేవో ఊహించుకోవద్దని చెప్పింది. అయితే నా మనసు మాత్రం కీడు శంకిస్తోంది. మా అక్కకు నచ్చచెప్పలేక వచ్చేసాను. నా ఆలోచన తప్పయితే చెప్పండి, సరిదిద్దుకుంటాను.**

**- ఒక సోదరి ,విశాఖపట్నం.**

**జవాబు :** అమ్మా! మీ భావన వాస్తవానికి దగ్గరగా ఉంది. యుక్తవయసులో కోరికలు, వ్యామోహాలు వెంటాడుతుంటాయి అనడంలో ఎలాంటి సందేహం లేదు. అబ్బాయిలు, అమ్మాయిల్లో 10,12 ఏళ్ల వయసులో హార్మోన్లలో మార్పులు వస్తాయి. వ్యక్తిగత విషయాల పట్ల శ్రద్ధతో పాటు శ్రద్ధతో పాటు ఆకర్షణలకు గురయ్యే అవకాశం ఉంది. అయితే అందరి విషయంలో అలా జరగదు. కుటుంబ



నేపథ్యం, సామాజిక విలువలు, ధర్మాలు, సంస్కారాలు, భయం, భక్తి లాంటి అనేక అంశాలు వారి ఆలోచనలను నియంత్రిస్తుంటాయి. కొద్దిశాతం మందిలో విపరీత భావాలధోరణి కనిపిస్తుంది. కొంతమంది హైస్కూల్, ఇంటర్ స్థాయిలోనే ఆకర్షణలకు గురవుతుంటారు. దానిని ప్రేమగా భ్రమిస్తారు. కొంతమంది లైంగిక కోర్కెలు తీర్చుకునే స్థితికి వెళతారు. మోజు తీరాక వ్యామోహం వికటిస్తుంది. దాడులు, హత్యలు, ఆత్మహత్యలు లాంటి సంఘటనలకు దారి తీసే ప్రమాదం ఉంది. టీనేజీ ప్రేమల్లో ఎక్కువ శాతం విఫలం అవుతుంటాయి. కాబట్టి తల్లిదండ్రులు పిల్లల పట్ల శ్రద్ధ చూపాలి. వారి స్నేహాలు, ప్రవర్తనను గమనిస్తుండాలి. పిల్లల సంరక్షణతో పాటు వారి ప్రవర్తన సరిదిద్దాలి. అవసరం వచ్చినపుడు నియంత్రించాలి. మొక్కై వంగనిది మానై వంగునా అన్నట్లు టీనేజ్‌లో సరిదిద్దక పోతే వ్యక్తిగత జీవితం దెబ్బతినే అవకాశం ఉంటుంది. ఇక మీ అక్క కూతురు, ఆమె స్నేహితుని మధ్య సంబంధం కొంత అనుమానించవలసిందే. అయితే కాకిపిల్ల కాకికి ముద్దు అన్నట్లు మీ అక్క ప్రవరిస్తున్నట్లు భావించాలి. ఆఅబ్బాయిలో హైపర్ యాక్టివ్ లక్షణాలు ఉన్నాయంటున్నారు కాబట్టి మరింత జాగ్రత్త అవసరం. అవకాశం, వీలు దొరికినప్పుడు మీ అక్కకు సున్నితంగా మరొక్కసారి వివరించండి. □

**వ్యధ**

# హోమియోపతి వారసత్వాన్ని గౌరవించాలి

**ఏప్రిల్ 10 ప్రపంచ హోమియోపతి దినోత్సవం**

వైద్య ప్రపంచంలో ఏప్రిల్ 10 ఒక ముఖ్యమైన రోజును సూచిస్తుంది. అది హోమియోపతి స్థాపకుడు డా॥ శ్యాముల్ హావెమాన్ పుట్టిన రోజు. ఈ రోజను 'ప్రపంచ హోమియోపతి దినోత్స వంగ్గా జరుపుకుంటారు.డా॥ శ్యా మూల్ దూరదృష్టితో సంపూర్ణ వైద్యం యొక్క మూలస్తంభంగా ఉన్న ఈ చికిత్సా శరీరం స్వ యంగా స్వస్థత పొం దగల సామర్థ్యాన్ని నొక్కిచెప్పింది. డా॥ హానెమాన్ యొక్క అద్భుతమైన పని, తత్వశాస్త్రం హోమియోపతి రంగాన్ని స్ఫూర్తిగా, ప్రభావితం చేస్తూనే ఉంది. ఈ రోజు అతని సహకారాన్ని, ప్రపంచ వ్యా ప్తంగా ఆరోగ్య సంరక్షణపై హోమియోపతి యొక్క గాఢమైన ప్రభావాన్ని గుర్తించడానికి సరైన అవకాశంగా మారింది. 'హోమియోపతి ఆశ, వైద్యం యొక్క లోతైన వాగ్దానాన్ని కలిగించే సౌమ్యమైన,నాన్ ఇన్వాసివ్(దాడి చేయని) విధా నాన్ని వారితో ప్రతిధ్వని తరచుగా సాంప్రదా యక చికిత్సలతో ముడిపడి ఉన్న కఠినమైన దుష్ప్రభావాల నుండి విముక్తి పొందు తుండ్డి వేగవంతమైన జ్ఞాన విస్త రణ యొక్క నేటి వేగ వంతమైన ప్రపంచంలో, బయోకెమిస్ట్రీ జీవన రసాయన శాస్త్రము), పాథాలజీ (వ్యాధులను గూర్చిన విజ్ఞాన శాస్తము) వంటిరంగాలు నిరంతర అభివృద్ధి చెందు తున్నాయి. ఆసక్తికరంగా, డా॥ శ్యామూల్ మానవ శరీరంలో జీవనరసాయన, రోగ లక్ష ణ మార్పుల మధ్య సంక్లిష్ట సంబంధాలను అర్థం చేసుకోవడం యోకక 'ఆర్గానన్ ఆఫ్ హీలింగ్'లో కహనీమూఆన్ శరీరంపై వ్యక్తిగత మందు ప్రభా వాలను సమగ్రం గా తెలుసుకోవడం యొక్క ప్రాముఖ్యతను ఇప్పటికే గ్రహిం చారు. 1819 లోనే, తన పరిశోధనలో 'ఆర్గానన్ ఆఫ్ హీలింగ్'లో, హానీ మాన్ శరీరంపై వ్యక్తిగత మందుల ప్రభావాలను సమగ్రంగా తెలుసు కోవడం యొక్క ప్రాము ఖ్యతను నొక్కి చెప్పాడు. కాంతిపుంజమును మొదట నిశి తంగా పరిశీలించి, పరిశోధన పత్రం చేయాలి. ఈ ముందు చూపు ఆలో చన విధానం హోమియో పతి యొక్క మరింత సూక్ష్మమైన, సమాచార అభ్యాసం కోసం హానె మాన్ యొక్క దృష్టిని నొక్కి చెబుతుంది. ఇది జీవ రసాయన, రోగ లక్షణ ప్రక్రియల మధ్య సంక్లిష్ట పరస్పర చర్యను గుర్తించింది. ఈ వివరణాత్మక అవగాహన యొక్క విలువలను గుర్తించడం ద్వారా హోమియోపతి వైద్యులు ప్రతిరోగి యొక్క ప్రత్యేక అవసరాలను పరిష్కరించే నివారణలను మెరుగ్గా గుర్తించ గలరు, ఎంచుకోవచ్చు, చివరికి మరింత ప్రభావవంతమైన, వ్యక్తి గతీకరించిన సంరక్షణకు దారి తీస్తుంది. పోషకాహారం, హోమియోపతి : ఆరోగ్య సంరక్షణకు ఒక సమగ్ర విధానం :మానవ పోషణ శాస్త్రం అన్ని వయస్సుల సమూహాలు, జనాభాలో వ్యక్తుల ఆరోగ్యాన్ని పోత్సహించడంలో, రక్షించడంలో, నిర్వహించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ముఖ్యంగా పసితనం, బాల్యం, కౌమారదశ, అలాగే గర్భం, చనుబాలివ్వడం వంటి ఎదుగుదల, అభివృద్ధి యొక్క క్లిష్టమైన దశలలో, ఆహారం యొక్క సమృద్ధిని అంచనా వేయడానికి పోషకాహార అవసరాలను అర్థం చేసుకోవడం చాలా కీలకం. **- ద్యాస వర్తూస**



# చీని మార్కెట్ యార్డ్ లో మోసం చేస్తున్న దళారులు



**అనంతపురం మార్కెట్ యార్డులో చీనీ పండ్ల మార్కెట్ ను పరిశీలిస్తున్న అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి, సిపిఐ నాయకులు బృందం**

## - ఎమ్మెల్యే, సిపిఐ బృందం ఆకస్మిక తనిఖీలో దళారుల మోసం బట్టబయలు
## - ఐదుగురు బ్రోకర్ల చేతిలో మార్కెట్ మాయాజాలం

**అనంతపురం ఏప్రిల్ 09,(ప్రభాత వార్త బ్యూరో)** అనంతపురం మార్కెట్ యార్డులో చీనీ రైతులకు దళారులచే జరుగుతున్న మోసం బట్టబయలు అయింది. బుధవారం అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్, జిల్లా కార్యదర్శి సి. జాఫర్, రాష్ట్ర రైతు సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు ఎ. కాటమయ్య, జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి సి. మల్లికార్జున, పండ్లు తోటల సంఘం జిల్లా అధ్యక్షులు అనంత రాముడు మార్కెట్ యార్డ్ ను ఆకస్మికంగా తనిఖీకి వెళ్లిన సందర్భంగా రైతులకు జరుగుతున్న మోసం బృందాన్ని ఆశ్చర్య పరిసింది.మార్కెట్ యార్డ్ ను స్థావరంగా చేసుకొని బ్రోకర్లు అధికారికంగా రైతుల నుండి దోచుకొంటుంన్నారనేది తనిఖీకి బుధవారం వెళ్లిన బృందానికి స్పష్టమైంది. తనిఖీకి వెళ్లిన వారి సమక్షంలో రైతులు తమ గోడును వెళ్లబోసుకున్నారు.కేవలం ఐదు మంది బ్రోకర్ల చేతిలోకి మార్కెట్ యార్డ్ బందీ అయిపోవడం ఏమిటి దుర్మార్గ మని ఎమ్మెల్యే దగ్గుబాటి జగదీష్ మార్కెట్ యార్డ్ అధికారికారులు ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. ఐదు కాకుండా కనీసం 50 మంది వ్యాపారస్తులు పాల్గొనే విధంగా చేయడంతో పాటు ఇక నుండి బహిరంగ వేలం జరిగేటట్లు పాలనా పరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని నాయకులు రైతులకు హామి ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుబాటి రైతుల నుద్దేశించి మాట్లాడుతూ మార్కెట్ యార్డులో జరుగుతున్న పరిణామాలపై గత నెల రోజులుగా తన సిబ్బందితో నిఘా ఉంచినట్లు ఆయన తెలిపారు. కేవలం ఐదు మంది వ్యాపారులు కూడబల్కొని ఈ తతంగానికి వడి గట్టారని విమర్శించారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ మాట్లాడుతూ రైతు అనేక కష్టాలను అదిక మించి పండించిన చీనీ పంటను తక్కువ రేటుతో కొనుగోలు చేయడం ఇతర మార్కెట్ యార్డులో నున్న రేటు ఉన్నప్పటికీ ఇక్కడ మాత్రము రేటు పెంచక పోవడం బ్రోకర్ల వంశమైన అధికారులను వెంటనే సస్పెండ్ చేసి ఇక్కడ జరుగుతున్న మోసం పై విచారణ చేపట్టాలని జగదీష్ డిమాండు చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతు నుండి 4 శాతం కమీషన్ వసూలు చేయాల్సి ఉండగా ఇక్కడ పది శాతం వరకు వసూలు అన్యాయమన్నారు.

సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ మాట్లాడుతూ రైతులకు జరుగుతున్న మోసానికి బాధ్యులను గుర్తించి చర్యలు చేపట్టాలని రైతు పండించే పంటకు గిట్టుబాటు ధర కల్పించాల్సిన మార్కెట్ యార్డ్ అధికారులు దుష్ట చర్యలకు పాల్పడటం అన్యాయ మన్నారు. రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి.మల్లికార్జున మాట్లాడుతూ రైతు సంఘం

ఆధ్వర్యంలో మార్కెట్ యార్డులో జరుగుతున్న మోసాల పై రైతులు నుంచి ఫిర్యాదు తీసుకొని అధికారులు దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని రైతు సంఘం నాయకులు ప్రతి రోజు మార్కెట్ యార్డ్ ను సందర్శించడం జరుగుతుందని రైతు పక్షాన ఎంతటి ఉద్యమానైనా చేస్తుందని మల్లికార్జున హామి ఇచ్చారు.

# మండలపరిషత్ ఇవోఆర్డీలు ఇకపై డిప్యూటీ ఎంపిడిఒలు

**విజయవాడ,ఏప్రిల్9,ప్రభాతవార్తప్రతినిధి:** పంచాయతీరాజ్‌శాఖ పరిధిలోని మండల పరిషత్‌లో ఇప్పటి వరకు ఈవోఆర్డీలుగా వ్యవహరింపబడుతున్న అధికారులు ఇకపై డిప్యూటీ ఎంపీడీవోలుగా వ్యవహరింపబడతారు..ఆ మేరకు వారి క్యాడర్‌ను అప్‌గ్రేడ్ చేసారు.ఇందుకు సంబంధించి జీఓ ఎంఎస్ నెంబర్ 35 బుధవారం విడుదల చేశారు.ఏపీ ముఖ్యమంత్రి ,పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి పవన్ కల్యాణ్ ఎన్నికల సమయంలో ఈవోఆర్డీలుగా ఉన్నవారి క్యాడర్ మార్పు,మండల పరిషత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం చేస్తామని వాగ్దానం చేసారు.తాజా ఉత్తర్వులతో ఆయన వాగ్దానం నేరవేర్చినట్లయింది.జీవోతో రాష్ట్రంలో దశాబ్దాలుగా పదోన్నతులకు నోచుకోని వేలాది మంది ఉద్యోగులకు ఉపశమనం లభించింది. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖను నిర్వహిస్తున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ ఉద్యోగుల సంఘం నేతలు, ఉద్యోగులు ఒక ప్రకటనలో కృతజ్ఞతలు వ్యక్తంచేశారు. ఇంతవరకు ఎంపిడిఓ పోస్టులు భర్తీ డైరెక్ట్ రిక్రూట్మెంట్ ద్వారా చేపట్టేవారని.. దీన్ని నూతన జీఓ ప్రకారం రద్దు చేశారని వారు స్పష్టం చేశారు. ఇక నుండి ఎంపిడిఓలు పదోన్నతుల ద్వారా మాత్రమే వస్తారని చెప్పారు. ఎన్నో ఏళ్లగా పంచాయతీ రాజ్ శాఖ ఉద్యోగులు వేయి కళ్ళతో ఎదురు చూస్తున్న నూతన జీఓ 35 ను విడుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఈ రోజు జీ ఓ విడుదల చేయడం పట్ల హార్షం వ్యక్తం చేస్తున్నారు. ఇంతటి చారిత్రిక నిర్ణయానికి కారకులైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు.. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు.. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ కు గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శశి భూషణ్ కుమార్ ,గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, పంచాయతీ రాజ్ డైరెక్టర్ కృష్ణ తేజ మరియు పవన్ కళ్యాణ్ ఓఎస్డీ వెంకట కృష్ణ లకు పంచాయతీ సంఘ నేతలు మరియు ఉద్యోగలు అభినందనలు తెలిపారు.

# పారంపర్య వైద్యాన్ని ఆధునిక వైద్యంతో సమ్మిళితం చేయాలి

## - అడవిలోని ప్రతి మొక్క ఆయుర్వేద ఔషధమే
## - అంతర్జాతీయ సదస్సులో వక్తల పిలుపు

**తిరుపతి విద్య ఏప్రిల్ 9 ప్రభాత వార్త** పారంపర్య,ఆయుర్వేద వైద్యాన్ని ఆధునిక వైద్యంతో సమ్మిళితం చేయాలని రాయలచెరువు శ్రీ శక్తిపీఠం పీఠాదీశ్వరి శ్రీ రమ్యానంద భారతి స్వామిని పేర్కొన్నారు. ఎస్వీయూ వేదికగా వృక్ష శాస్త్ర విభాగం,పారంపర్య వైద్య మహా సంఘం సంయుక్త ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరగనున్న సాంప్రదాయ వైద్యంపై జరిగే అంతర్జాతీయ సదస్సు ప్రారంభోత్సవం సెనెట్ హాల్లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఆమె మాట్లాడుతూ భారతదేశంలో వృక్షజాతిలోని ఔషధం గుణాలు వెలికి తీసిన ఘనత ప్రాచీన భారతీయులదనని కొనియాడారు. అలాంటి ఔషధాలను ప్రస్తుత వైద్యంలో సమ్మిళితం చేసి ముందుకు తీసుకెళ్లవలసిన బాధ్యత వ్యక్తిపై ఉందన్నారు.వేదిక్ వర్సిటీ వీసీ రాణి సదాశివమూర్తి మాట్లాడుతూ ఆయుర్వేద వైద్య విధానాలు మన దేశం మర్చిపోయినా పాశ్చాత్య దేశాలు వాటిని ఆచరిస్తున్నాయన్నారు. ఆయుర్వేద,మంత్ర శాస్త్రం,యజ్ఞ యాగాలు నిర్వహించే సంబంధిత కుటుంబంలో 12వ తరానికి చెందిన వాడిననీ ఆయన గుర్తు చేసుకున్నారు ఎన్నారై డాక్టర్ కామేశ్వర రావు బద్రీనాథ్ మాట్లాడుతూ ఆధునిక వైద్యం,ప్రాచీన ఆయుర్వేద వైద్యా విధానం అనుసంధానం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.ప్రపంచాన్ని వణికించినకరోనా రోగానికి విరుగుడు కనుగొన్న పారంపర్య వైద్యుడు ఆనందయ్య కృషి అభినందనీయమన్నారు. తితిదే అటవీ శాఖ అధికారి సెల్వం మాట్లాడుతూ దాదాపు 2000 ఏళ్ళ క్రిందట వున్న ఆయుర్వేద సంబంధిత గ్రంథాలు ప్రస్తుతం అందుబాటులో లేవని, అడవుల్లో జీవిస్తున్న గిరిజన తెగలకు ఆ వైద్యం గురించి ఇంకా అవగాహన ఉందన్నారు.అడవిలో ప్రతి మొక్క ఆయుర్వేదానికి ఉపయోగపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో స్టేట్ మెడికల్ బోర్డు అధికారి చంద్రశేఖర్ మాట్లాడుతూ కృత, త్రేతా,ద్వాపర యుగంలో మనుషులు ఆరోగ్యంగా వుండేవారనీ,కలియుగంలో మనిషికి ఆరోగ్యం, ఆయుష్షు రెండు తగ్గిపోవడం విచారకరమని ఇందుకు ప్రధాన కారణం పారిశ్రామీకరణ,హైబ్రిడ్ ఉత్పత్తులను వాడడమేనని విచారం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య రేణు దీక్షిత్,ఎస్వీయూ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ పద్మావతి,ఆచార్య కామాక్షి,విభాగ అధిపతి ఆచార్య నాగలక్ష్మీ దేవమ్మ,పారంపర్య వైద్య సంఘం అధ్యక్షులు వేణుగోపాల్రెడ్డి,పుత్తూరు శల్య వైద్యులు చంద్రశేఖర్,బాలకృష్ణ, ఆచార్య విజయ, అధ్యాపకులు వేణు, అంకన్న,రూపేష్,శివాణి వివిధ రాష్ట్రాలకు చెందిన 400 మంది పారంపర్య వైద్యులు, ఎన్నారైలు పాల్గొన్నారు.

# వక్ఫ్ బోర్డు ఆస్తులు అమ్ముతున్నామన్న ప్రచారం అబద్ధం

## బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్

**విజయవాడ,ఏప్రిల్9,ప్రభాతవార్తప్రతినిధి:** వక్ఫ్ బోర్డు ఆస్తులు అమ్ముతున్నాం అనే ప్రచారం అబద్ధమని ఆ వార్తలను ఖండిస్తున్నామని రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్ తెలిపారు.. వన్ టౌన్ లో గల రాష్ట్ర వక్ఫ్ బోర్డు కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ మాట్లాడుతూ వక్ఫ్ బోర్డు ఆస్తులపై ఏదైనా నిర్ణయం తీసుకోవాలంటే చాలా ఆలోచించి నిర్ణయాలు చేస్తామన్నారు. 69 వేల ఎకరాల పైచిలుక వక్ఫ్ బోర్డు భూములు ఉండగా అందులో 36,000 ఎకరాల భూములు ఆక్రమణలో ఉన్నాయన్నారు. మిగిలిన భూముల నుంచి వచ్చే రెవెన్యూ ద్వారానే వక్ఫ్ బోర్డు ఉద్యోగులకు జీతాలు, పేద ముస్లింలకు సంక్షేమ పథకాలు అమలు చేయాల్సి ఉంటుందన్నారు. ఏ పని చేయాలి అన్నా నిధులు అవసరం ఎంతైనా ఉంటుందన్నారు. ఏపీ వక్ఫ్ బోర్డు స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేయలేదన్నారు. వక్ఫ్ బోర్డు ఆదాయం పెంచేందుకు ఖాళీగా ఉన్న వక్ఫ్ బోర్డు స్థలాల్లో వాణిజ్య కార్య కలాపాలు నిర్వ హించేందుకు ఎక్స్ ప్రెషన్ ఆఫ్ ఇంటరెస్ట్ ఇవ్వ మని వివిధ సంస్థలను కోరామన్నారు. అందుకు చాలా సంస్థలు



ముందుకు రాగా ముఖ్యంగా యూకే, దుబాయ్ దేశాల నుండి వివిధ రకాల వ్యాపారాలు నిర్వహించేందుకు ముందుకు వచ్చారన్నారు. అలా ఐడియాలు ఇచ్చిన సంస్థలు, వాటి పేర్లను రాష్ట్ర ప్రభుత్వానికి పంపితే వారి సూచనలను భట్టి ఆ తర్వాత టెండర్లకు వెళ్లటమా లేదా అనేది రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు వక్ఫ్ బోర్డు ముందుకు వెళ్లతుందన్నారు. ఇది టెండర్ల ప్రక్రియ కాదన్నారు. ఉమ్మడి ఏపీలో వక్ఫ్ బోర్డు కోస్తా అభివృద్ధి గురించి పట్టించుకోలేదన్నారు. గతంలో ముస్లిం లకు వివిధ పథకాలు కావాలి అంటే వక్ఫ్ బోర్డు నుంచి వస్తాయి అనుకునే వాళ్ళమన్నారు.

వక్ఫ్ బోర్డు ఆదాయం ఎలా పెంచాలా అని అధికారులతో సమాలోచనలు చేస్తున్నామన్నారు. వక్ఫ్ బోర్డు ఆస్తులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పటి నుంచి వుండేవన్నారు. ఈ రోజుకి వక్ఫ్ బోర్డు ఆస్తులు, రికార్డులు తెలంగాణ లోనే ఉన్నాయని, 70 శాతం నిధులు అక్కడే ఆగిపోయా య న్నారు. నేను చైర్మన్ అయిన తరువాత తెలం గాణ వక్ఫ్ బోర్డు చైర్మన్ ను కలవటం జరిగిం దన్నారు.

# 'రాజా సాబ్' షూటింగ్ అప్‌డేట్



రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా టాలెంటెడ్ డైరెక్టర్ మారుతి రూపొందిస్తున్న క్రేజీ మూవీ "రాజా సాబ్". ఈ సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌లో నిర్మాత టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు.

ప్రభాస్ ఇప్పటిదాకా చేయని రొమాంటిక్ హారర్ జానర్‌లో "రాజా సాబ్" సినిమాను దర్శకుడు మారుతి రూపొంది స్తుండటంతో ఈ సినిమా మీద అందరిలో క్యూరియాసిటీ ఏర్పడుతోంది. ప్రస్తుతం తిరుపతి, శ్రీకాళహస్తి దర్శనానికి వెళ్లారు దర్శకుడు మారుతి. ఈ సందర్భంగా సోషల్ మీడియా ద్వారా రెబెల్ ఫ్యాన్స్ "రాజా సాబ్" సినిమా అప్డేట్ కోసం రిక్వెస్ట్ చేయగా, సమాధానం ఇస్తూ షూటింగ్ అప్డేట్ చెప్పారు డైరెక్టర్ మారుతి. డైరెక్టర్ మారుతి స్పందిస్తూ "రాజా సాబ్" సినిమా షూటింగ్ చాలా పాజిటివ్ వైబ్స్‌తో చేస్తున్నాం. కొంత టాకీ పార్ట్, సాంగ్స్ షూటింగ్ మాత్రమే మిగిలి ఉంది. వివిధ కంపెనీలు సీజీ వర్క్స్ చేస్తున్నాయి. వాటి నుంచి వచ్చే ఔట్ పుట్ చాలా ఎగ్జైటింగ్‌గా ఉంది. సాంగ్స్ షూటింగ్ కంప్లీట్ అయితే లిరికల్ సాంగ్స్ ఒక్కొక్కటిగా రిలీజ్ చేస్తాం. సినిమా అంటే సమిష్టి కృషి. ఏ ఒక్కరి క్రాఫ్ట్ కాదు. ఎంతో మంది శ్రమ ఇందులో ఇన్వాల్వ్ అయి ఉంటుంది. అందుకే అనుకున్న టైమ్‌కు కొంత ఆలస్యమవుతోంది. సీజీ వర్క్స్ కంప్లీట్ అయితే నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ "రాజా సాబ్" సినిమా విడుదల తేదీని ప్రకటిస్తుంది. ఈ సినిమా కోసం మేము పడిన కష్టాన్ని, మా ప్యాషన్ ను వీలైనంత త్వరగా మీకు చూపించాలని కోరుకుంటున్నాం అని అన్నారు. ప్రెస్టీజియస్ బ్యానర్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ "రాజా సాబ్" సినిమాను భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్‌తో అన్ కాంప్రమైజ్డ్‌గా నిర్మిస్తోంది. "రాజా సాబ్" సినిమాతో ఎవర్ గ్రీన్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వబోతున్నారు డైరెక్టర్ మారుతి. ఈ సినిమా త్వరలో పాన్ ఇండియా స్థాయిలో తెలుగుతో పాటు తమిళ, మలయాళ, కన్నడ, హిందీలో గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి'

టీవీ యాంకర్ టర్న్డ్ హీరో ప్రదీప్ మాచిరాజు మోస్ట్ ఎవైటెడ్ మూవీ అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి. ఈ యూనిక్ లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను యంగ్ ట్యాలంటెడ్ డైరెక్టర్స్ డుయో నితిన్, భరత్ దర్శకత్వం వహిస్తున్నారు. మాంక్స్ మంకీస్ బ్యానర్ నిర్మిస్తున్న ఈ ఎగ్జైటింగ్ ఎంటర్‌టైనర్‌లో దీపికా పిల్లి కథానాయికగా నటిస్తోంది. టీజర్, ట్రైలర్, పాటలు ఇప్పటికే అద్భుతమైన రెస్పాన్స్ అందుకున్నాయి. ఈ సినిమా వేసవిలో వన్ ఆఫ్ ది బిగ్గెస్ట్ ఎట్రాక్షన్‌గా ఏప్రిల్ 11న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా హీరో ప్రదీప్ మాచిరాజు విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.

**ప్రదీప్ యాంకర్‌గా యాక్టర్‌గా ఈ జర్నీ ఎలా అనిపిస్తుంది?**
చాలా లక్కీగా ఫీల్‌అవుతున్నాను. సరైన సమయంలో మంచి అవకాశాలు వచ్చాయి. ప్రేక్షకుల నుంచి మంచి సపోర్టు లభించింది. ఆర్జేగా, టెలివిజన్ యాంకర్‌గా యాక్టర్‌గా ఇన్నోవేటివ్‌గా వర్క్ చేసే అవకాశాలు వచ్చాయి. ఇప్పుడు మంచి కథ చెప్పే ఛాన్స్ కుదిరింది. ఒక్కసారి వెనక్కి తిరిగి చూసుకుంటే ఇప్పుడు నాపై మరింత బాధ్యత పెరిగిందని భావిస్తున్నాను. లక్షల్లో ఒక్కరికి మాత్రమే లభించే అవకాశంగా భావిస్తున్నాను.

**ఈ సినిమాని మీ ఫ్రెండ్స్ అంతా కలిసి నిర్మించడానికి కారణం ఏమిటి?**
ఫస్ట్ సినిమా తర్వాత మరో మంచి కంటెంట్ ఉన్న సినిమాని చేయాలని ప్లాన్ చేశాం. చాలా కథలు విన్నాం. లక్కీగా ఈ కథ దగ్గర ఆగాం. ఈ కథకి ఫౌండేషన్ నుంచి వర్క్ చేసాం. అందుకే కొంచెం టైం పట్టింది. మా ఫ్రెండ్స్ సినిమా అంటే ఇంట్రెస్ట్. సినిమా అంటే పాషన్ ఉన్న వాళ్ళందరూ కలిసి ఈ సినిమాని చేసాం. అందరం కలిసి ఒక ఆపర్చునిటీని క్రియేట్ చేసుకున్నాం.

**అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి ఎలాంటి కథ?**
మా సినిమాలో కథే మంచి ఎంటర్టైన్మెంట్. దీన్ని ఒక చందమామ కథల చూడొచ్చు. అనగనగా ఒక ఊరు. అక్కడ ఓ అమ్మాయి. ఆ ఊరికి వెళ్ళిన ఒక సివిల్ ఇంజనీర్. ఆ ఊర్లో కొన్ని కట్టుబాట్లు ఉంటాయి. ఆ రూల్స్ మధ్య హీరో ఎలా ఇరుక్కున్నాడు? అనేది చాలా ఇంట్రెస్టింగ్‌గా ప్రజెంట్ చేయడం జరిగింది.

**అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి టైటిల్ గురించి?**
ఇది పవన్ కళ్యాణ్ టైటిల్. మా కథ అనుకున్నప్పుడే లక్కీగా ఈ టైటిల్ ని అనుకున్నాం. పవన్ కళ్యాణ్ డెబ్యు సినిమా టైటిల్‌తో ఒక సినిమా చేస్తున్నామంటే మాపై బాధ్యత పెరిగింది. అన్ని జాగ్రత్తలు తీసుకుని ఈ సినిమా చేయడం జరిగింది. టైటిల్ కు తగ్గట్టు చాలా చక్కని అచ్చ తెలుగు సినిమా ఇది. సినిమా చూసిన తర్వాత ఈ టైటిల్ పర్ఫెక్ట్ అని ఆడియన్స్ ఫీల్ అవుతారు. పవన్ కళ్యాణ్ టైటిల్‌తో ఒక సినిమా చేయడం మా అదృష్టం.

**ఇందులో మీ క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది?**
ఇందులో కృష్ణ అనే పాత్రలో కనిపిస్తాను. చాలా స్మార్ట్ క్యారెక్టర్. ఈ సినిమాలో నేను ఎంత చిరాకు పడతానో ఆడియన్స్ అంత ఎంటర్టైన్ అవుతారు. ఆ క్యారెక్టర్ పడే కష్టాలు చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంటాయి. ఆడియన్స్ చాలా ఎంజాయ్ చేస్తారు.

**హీరోయిన్ దీపికా పిల్లి గురించి?**
ఈసినిమా హీరోయిన్ పాత్రకు ఒక తెలుగు అమ్మాయి కావాలి. ఆడిషన్స్, లుక్ టెస్ట్, వర్క్ షాప్ అన్నీ చేసిన తర్వాతే దీపికని హీరోయిన్‌గా తీసుకోవడం జరిగింది. తను చాలా అద్భుతంగా పెర్ఫర్మ్ చేసింది. ఆడియన్స్ డెఫినెట్‌గా సర్ప్రైజ్ అవుతారు.

**రదన్ మ్యూజిక్ గురించి?**
ఈ సినిమాలో మ్యూజిక్‌కి చాలా మంచి స్కోప్ ఉంది. ప్రతి సాంగ్ ఒక డిఫరెంట్ జోనర్‌లో చేయడం జరిగింది. రదన్ బ్యూటీఫుల్ ఆల్బమ్ ఇచ్చారు. ఈ సినిమా మ్యూజిక్ ఆడియన్స్‌కి చాలా అలరిస్తుంది.



హీరో ప్రదీప్ మాచిరాజు

# సింగపూర్‌కు చిరంజీవి దంపతులు

పవన్ కళ్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ సింగపూర్‌లోని ఒక తరగతి గదిలో జరిగిన అగ్నిప్రమాదంలో గాయపడిన సంగతి తెలిసిందే. ఈ విషయం తెలియగానే చిరంజీవి, సురేఖ, పవన్ కళ్యాణ్ సింగపూర్‌కి బయల్దేరారు. శంకర్ ఆరోగ్య పరిస్థితిని సమీక్షించేందుకు, అన్నా లెజినోవాకి భరోసాని, ధైర్యాన్ని ఇస్తూ మద్దతు అందించేందుకు చిరంజీవి, సురేఖ సింగపూర్ బయలుదేరారు. మార్క్ శంకర్‌కు అవసరమైన మెరుగైన వైద్యం అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఆయన ఆరోగ్యంపై అధికారిక సమాచారం త్వరలో వెలువడనుంది.



# 'కన్నప్ప' రిలీజ్ డేట్ పోస్టర్ సూపర్

డైనమిక్ హీరో విష్ణు మంచు డ్రీం ప్రాజెక్టుగా కన్నప్ప సినిమా రాబోతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే కన్నప్పపై అంచనాలు భారీ స్థాయిలో నెలకొన్నాయి. కన్నప్ప నుంచి వచ్చిన పోస్టర్లు టీజర్లు సినిమాపై అంచనాలు పెంచాయి. మరీ ముఖ్యంగా పాటలు అయితే కన్నప్పపై పాజిటివ్ వైబ్ క్రియేట్ చేశాయి. ప్రస్తుతం కన్నప్ప టీం యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌ను మర్యాదపూర్వకంగా కలిసింది. మోహన్ బాబు, విష్ణు, ప్రభుదేవా వంటి వారు యూపీ సీఎంను కలిశారు. కన్నప్ప టీంను యూపీ సీఎం సాదర స్వాగతాలతో ఆహ్వానించారు. యూపీ సీఎం ఆతిథ్యానికి కన్నప్ప టీం ఫిదా అయింది. ప్రముఖ చిత్రకారుడు రమేష్ గొరిజాల గీసిన చిత్రపటాన్ని యూపీ సీఎంకు మోహన్ బాబు బహూకరించారు. అనంతరం కన్నప్ప రిలీజ్ డేట్ పోస్టర్‌ను యూపీ సీఎం ఆదిత్య నాథ్ రిలీజ్ చేసి అభినందించారు.



జూన్ 27న కన్నప్ప చిత్రాన్ని విడుదల చేయబోతున్నారు. అవా ఎంటర్టైన్మెంట్స్, 24 ఫ్రేమ్ ఫ్యాక్టరీ బ్యానర్లపై మోహన్ బాబు కన్నప్ప సినిమా నిర్మించారు. ముఖేష్ కుమార్ సింగ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. ఈ చిత్రంలో మోహన్ బాబు, మోహన్ లాల్, అక్షయ్ కుమార్, ప్రభాస్ వంటి భారీ తారాగణం నటించిన సంగతి తెలిసిందే.

# 'లెనిన్' టైటిల్ గ్లింప్స్ రిలీజ్

తెలుగు సినిమా ఇండస్ట్రీలో పరిచయం అక్కర్లేని ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థలు అన్నపూర్ణ స్టూడియోస్, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్. యంగ్ అండ్ డైనమిక్ అఖిల్ అక్కినేని తాజా సినిమాను నిర్మిస్తున్నాయి. అఖిల్ 6ని అక్కినేని నాగార్జున, నాగ వంశీ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. అక్కినేని అఖిల్ పుట్టినరోజును పురస్కరించుకుని అఖిల్ 6వ చిత్రానికి లెనిన్ అనే పవర్‌ఫుల్ టైటిల్‌ని ప్రకటించారు. మురళీ కిశోర్ అబ్బూరు ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. వినరో భాగ్యము విష్ణు కథ చిత్రంతో దర్శకుడిగా పేరు తెచ్చుకున్నారు మురళీకిశోర్ అబ్బూరు. ఇంటన్స్, యాక్షన్ ప్యాక్డ్ ఎక్స్ పీరియన్స్‌తో రాయలసీమ నేపథ్యంలో రోమాలు నిక్కబొడుచుకునేలా సాగింది లెనిన్ గ్లింప్స్. టైటిల్ గ్లింప్స్ పవర్‌ఫుల్ విజువల్స్‌తో ప్రారంభమయింది. ఆధ్యాత్మిక అంశాలను చొప్పిస్తూ ఆద్యంతం ఆకట్టుకునే ప్రయత్నం చేశారు మేకర్స్. అఖిల్ అక్కినేని.. స్టన్నింగ్ లెనిన్ కేరక్టర్‌కి అద్భుతంగా సూట్ అయ్యారు. ఆయన దట్టమైన మీసం, పొడవాటి జుట్టు, మ్యాచో అవతార్‌కి పక్కాగా సూట్ అయ్యాయి. స్ట్రైకింగ్ స్క్రీన్ ప్రెజెన్స్‌తో ప్రేక్షకుల్ని కట్టిపడేశారు అఖిల్. అఖిల్ సరసన శ్రీలీల నటిస్తున్న విషయం గ్లింప్స్‌లో రివీల్ అయింది. టైటిల్ గ్లింప్స్‌లో మాసివ్ యాక్షన్ మొమెంట్స్, పంచ్ మాత్రమే కాదు పవర్‌ఫుల్ డైలాగు ఆడియన్స్‌ని కట్టిపడేసింది. "పుట్టేటప్పుడు ఊపిరి ఉంటుంది రా, పేరు ఉండదు. పోయేటప్పుడు ఊపిరి ఉండదు, పేరు మాత్రమే ఉంటుంది.







# 'ఓదెల 2' ట్రైలర్ లాంచ్

తమన్నా భాటియా హైలీ యాంటిసిపేటెడ్ మూవీ ఓదెల 2లో నెవర్ బిఫోర్ క్యారెక్టర్‌లో అలరించడానికి సిద్ధంగా వున్నారు. సూపర్ నాచురల్ థ్రిల్లర్ ఓదెల రైల్వే స్టేషన్‌కి సీక్వెల్ ఇది. ఈ చిత్రాన్ని గ్రాండ్ పాన్ ఇండియా స్థాయిలో రూపొందిస్తున్నారు. సంపత్ నంది కథ, స్క్రీన్‌ప్లే, డైలాగ్ రైటర్‌గా మల్టిపుల్ రోల్స్‌లో వర్క్ చేశారు. అలాగే డైరెక్షన్ సూపర్ విజన్‌ని అందిస్తున్నారు. అశోక్ తేజ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్స్ బ్యానర్స్‌పై డి. మధు నిర్మిస్తున్నారు. టీజర్, మిగతా ప్రమోషనల్ కంటెంట్‌కి ఇప్పటికే అద్భుతమైన స్పందన వచ్చింది. ముంబైలో జరిగిన గ్రాండ్ ఈవెంట్‌లో మేకర్స్ థియేట్రికల్ ట్రైలర్‌ను లాంచ్ చేశారు. ఈ ట్రైలర్ పవర్ ఫుల్ వాయిస్‌ఓవర్‌తో ప్రారంభమవుతుంది, ఇది ఓదెల గ్రామంపై పొంచి ఉన్న ముప్పుకు సూచిస్తోంది. ఇది ఒక దుష్ట శక్తి గురించి చెబుతుంది. విధ్వంసక శక్తిని విడుదల చేయడానికి సరైన క్షణం కోసం వేచి ఉంది. చెడు శకునాలు కనిపించడం ప్రారంభించగానే, గ్రామస్తులు భయంతో మునిగిపోతారు, చీకటి నెమ్మదిగా తమ జీవితాలను ఆవరిస్తోందని గ్రహిస్తారు. పెరుగుతున్న ఈ భయం మధ్యలో ఒక నాగ సాధువు వస్తోంది. అచంచలమైన దృఢ సంకల్పంతో ఆమె చెడును ఎదుర్కోవాలని ప్రతిజ్ఞ చేస్తుంది, మంచి, చెడు శక్తుల మధ్య ఒక ఎపిక్ వార్‌ని ప్రామిస్ చేస్తోంది. మేకర్స్ బిగ్ స్టోరీని బిగ్ స్కేల్‌లో ప్రజెంట్ చేశారు. సంపత్ నంది రైటింగ్ ఎక్స్ ట్రార్డినరీగా వుంది, అశోక్ తేజ బిగ్ కాన్వాస్‌పై అద్భుతంగా ప్రజెంట్ చేశారు. కథాంశాన్ని రివిల్ చేయడంతో పాటు, ట్రైలర్ ప్రధాన పాత్రలను కూడా పరిచయం చేస్తుంది. ప్రతి పాత్రకు ప్రాముఖ్యత వుంది. నాగ సాధువుగా తమన్నా భాటియా అద్భుతమైన నటనతో ఆకట్టుకుంది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో హీరోయిన్ తమన్నా మాట్లాడుతూ, ఈ సినిమా నాకు చాలా ప్రత్యేకం. ఇలాంటి సినిమాలు ఒక యాక్టర్‌కి చాలా అరుదుగా వస్తుంటాయి. ఈ సినిమాలో పార్ట్ కావడం ప్రౌడ్‌గా ఫీల్ అవుతున్నాను. సంపత్ నంది ఈ సినిమాలో నా పాత్రని రాసిన విధానం చాలా అద్భుతంగా ఉంటుంది. ఇలాంటి అద్భుతమైనటువంటి కథలో నన్ను పార్ట్ చేసిన సంపత్ నందికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను. వశిష్ట సింహ చాలా అద్భుతమైన నటుడు. ఈ సినిమాల్లో తన పాత్ర టెర్రిఫిక్‌గా ఉంటుంది. గాడ్ వర్సెస్ ఈవిల్ ఫైట్‌ని తన పెర్ఫార్మన్స్‌తో మరో స్థాయికి తీసుకువెళ్లాడు. ఈ సినిమాలో నేను చేసిన శివశక్తి పాత్రకు ఎలాంటి రిఫరెన్స్ లేదు. ఈ సినిమా కోసం నేచర్ కూడా మాకు సపోర్ట్ చేసిందని నమ్ముతున్నాం. ఈ సినిమా నాకు చాలా డిఫరెంట్ జర్నీ. ఈ సినిమా అందరికీ నచ్చుతుందనే నమ్మకం వుంది. మూవీ క్రియేటర్ సంపత్ నంది మాట్లాడుతూ, ఇలాంటి కథ రాయడానికి ట్రూ ఇన్స్పిరేషన్ మై గ్రాండ్ మదర్ అండ్ మై వైఫ్. వాళ్లే నాకు ఇన్స్పిరేషన్. రచ్చ సినిమా నుంచి తమన్నాతో జర్నీ ఉంది. తను అద్భుతమైనటువంటి పెర్ఫార్మర్. ఈ సినిమాలో శివశక్తి పాత్రని మరో స్థాయిలో చేశారు. సినిమా కోసం చాలా హార్డ్ వర్క్ చేశారు. మండుటెండలో చెప్పులు లేకుండా నడిచారు. ఈ సినిమా తర్వాత తమన్నా డిఫరెంట్ రోల్స్ వస్తాయి. ఆమె కోసం పాత్రలు క్రియేట్ అవుతాయి. ప్రేక్షకులకి ఈ సినిమా గ్రేట్ సినిమాటిక్ ఎక్స్పీరియన్స్ ఇవ్వబోతుంది. ఏప్రిల్ 17న థియేటర్స్‌లో సినిమా చూడండి. ఖచ్చితంగా బ్లాస్టింగ్ ఎక్స్ పీరియన్స్ ఉంటుంది అన్నారు. యాక్టర్ వశిష్ట సింహ మాట్లాడుతూ, తమన్నాకి నేను అభిమానిని. తమన్నాతో కలిసి నటిస్తానని ఎప్పుడూ అనుకోలేదు. ఈ సినిమాలో ఆ అవకాశం వచ్చింది. ఇది ఈ సినిమా క్రెడిట్ అంతా సంపత్ నందిగారికి దక్కుతుంది. చాలా పవర్ ఫుల్ మూవీ ఇది. మధుగారు ఈ సినిమాని చాలా బిగ్ స్కేల్లో తీశారు. తమన్నా 20 ఏళ్లుగా అద్భుతం అద్భుతమైన జర్నీ చేస్తున్నారు. ఆమె చాలామందికి ఇన్స్పిరేషన్ అన్నారు. ఆదిత్య భాటియా మాట్లాడుతూ, నాకు కమర్షియల్ సినిమాలమీద చాలా నమ్మకం. ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ చూడగానే చాలా నచ్చింది. చాలా పెద్ద కమర్షియల్ సినిమా అవుతుందనే కాన్ఫిడెన్స్ వచ్చింది. ఈ సినిమా కంప్లీట్ ప్యాకేజ్ లా ఉంటుంది. తమన్నా ఈ సినిమా కోసం చాలా హార్డ్ వర్క్ చేశారు. ఈ సినిమా అదరగొట్టబోతుంది అన్నారు.



నటీనటులు: తమన్నా భాటియా, హెబ్బా పటేల్, వశిష్ట ఎన్ సింహ, యువ, నాగ మహేష్, వంశీ, గగన్ విహారి, సురేందర్ రెడ్డి, భూపాల్, పూజా రెడ్డి.

# 'జాక్' ప్రిరిలీజ్

స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ ప్రస్తుతం బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో జాక్ కొంచెం క్రాక్ అనే చిత్రాన్ని చేశారు. ప్రముఖ నిర్మాత బివిఎస్ఎన్ ప్రసాద్ నేతృత్వంలోని అగ్ర నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర ఈ సినిమాను నిర్మించింది. ఈ సినిమాలో సిద్దు సరసన వైష్ణవి చైతన్య హీరోయిన్‌గా నటించారు. ఈ మూవీ ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతోంది. ఈ క్రమంలో ప్రమోషన్స్‌లో భాగంగా ప్రి రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్టార్ బాయ్ సిద్దు జొన్నలగడ్డ మాట్లాడుతూ, జాక్ ఈవెంట్‌కు వచ్చిన చందూ మొండేటి, కార్తీక్, కళ్యాణ్ శంకర్‌కి థాంక్స్. విరూపాక్ష నన్ను చాలా భయపెట్టింది. చందూ మొండేటి నాకు ఓ సినిమా బ్యాలెన్స్ ఉన్నారు. కళ్యాణ్ శంకర్ నాకు చాలా మంచి ఫ్రెండ్. నాగవంశీ అన్న వచ్చి సపోర్ట్ చేసినందుకు థాంక్స్. టిల్లు స్క్వేర్ తరువాత ఎలాంటి కథ చేయాలని చాలా ఆలోచించాను. అదే మీటర్‌లో ఉండాలి కానీ.. సేమ్ స్టోరీలా ఉండొద్దని అనుకున్నాను. ఆ టైంలోనే జాక్ కథను విన్నాను. టిల్లు స్క్వేర్ తరువాత ఇదే పర్ఫెక్ట్ సినిమా అని నాకు అనిపించింది. మా సినిమా కోసం అచ్చు, సురేష్ బొబ్బిలి పాటలు చక్కగా ఇచ్చారు. జాక్ చిత్రం రెండు వందల శాతం అందరికీ నచ్చుతుంది అన్నారు. చందూ మొండేటి మాట్లాడుతూ, బొమ్మరిల్లు భాస్కర్‌ని నా కెరీర్ ప్రారంభంలో చూశాను. స్క్రిప్ట్ డిస్కషన్ నడుస్తుంటే బొమ్మరిల్లు భాస్కర్‌ని చూస్తుండేవాడిని. ఆయన అప్పట్లో సివిక్ కారుని కొన్నారు. ఆ కారుని చూసే నేను కూడా అదే కొన్నాను. సిద్దు అంటే మా ఇంట్లో వారందరికీ చాలా ఇష్టం. సిద్దుతో సినిమా ఎప్పుడు చేస్తావ్ అని ఇంట్లో వాళ్లు అడుగుతుంటారు. వైష్ణవి మరింత ముందుకు వెళ్లాలి. జాక్ ట్రైలర్ అద్భుతంగా ఉంది అన్నారు. కార్తిక్ దండు మాట్లాడుతూ, ప్రసాద్, బాపీ నన్ను 2019 నుంచి లాక్ చేశారు. ఇది నాకు హోం బ్యానర్ లాంటిది. నాకు విరూపాక్షతో అవకాశం ఇచ్చిన ప్రసాద్‌కి థాంక్స్. బొమ్మరిల్లు భాస్కర్ గురించి మాట్లాడే అర్హత నాకు లేదు. బొమ్మరిల్లు, పరుగు, ఆరెంజ్ లాంటి గొప్ప చిత్రాలను తీశారు. ఆయన రైటింగ్ నాకు చాలా ఇష్టం. సిద్దు సినిమా అంటే అందరూ మినిమం గ్యారెంటీ అని ఫిక్స్ అయ్యారు. ఆ ఇమేజ్ రావడం అంత సులభం





కాదు. జాక్ చిత్రానికి ఆల్ ది బెస్ట్ అని అన్నారు. కళ్యాణ్ శంకర్ మాట్లాడుతూ, నేను కాలేజ్‌లో ఉన్నప్పుడు బొమ్మరిల్లు భాస్కర్ చూశాను. పరుగు, ఆరెంజ్ ఇలా బొమ్మరిల్లు భాస్కర్ గొప్ప చిత్రాల్ని తీశారు. బొమ్మరిల్లు భాస్కర్‌కి ఓ సిగ్నేచర్ ఉంటుంది. మా సిద్దుని టిల్లు గాడిలానే చూశారు. కానీ దాని కంటే వంద రెట్లు ఎక్కువగా ఉంటుంది. జాక్‌తో అది మరింతగా ఉంటుంది. వైష్ణవికి ఈ చిత్రం మరింత సక్సెస్ తెచ్చి పెట్టాలి. జాక్ చిత్రాన్ని అందరూ చూసి సక్సెస్ చేయండి అని అన్నారు.

# మంచు కుటుంబంలో మళ్లీ ప్రకంపనలు



గేటు తెరవకపోవడంతో జల్‌పల్లిలోని మంచు మోహన్‌బాబు ఫాంహౌస్ నివాసం ముందు బుధవారం బైఠాయించిన మంచు మనోజ్

## ఈ సారి కారు దొంతనంపై రచ్చకెక్కిన వివాదాలు

## ఇంట్లోకి రానివ్వకపోవడంతో గేటు ముందు మనోజ్ బైఠాయింపు

## సోదరుడు విష్ణుపై పహాడీషరీఫ్ పిఎస్‌లో ఫిర్యాదు

**హైదరాబాద్ (సరూర్‌నగర్), ఏప్రిల్ 9 ప్రభాతవార్త:** సినీ నటుడు మోహన్‌బాబు కుటుంబంలో చెలరేగిన వివాదాల ప్రకంపనలు ఇప్పట్లో ఆగే సూచనలు కనబడడం లేదు. తాజాగా కారు విషయమై మంచు ఫ్యామిలీలో రగడ మొదలైంది. నార్సింగ్ పోలీస్ స్టేషన్‌లో కారు చోరీ సంబంధించిన మనోజ్ డ్రైవర్ ఫిర్యాదు చేయగా ఏకంగా మనోజ్ పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధి కిందకు వచ్చే మంచు టౌన్‌షిప్‌లోని మోహన్‌బాబు నివాసం ముందు బైఠాయించి ఆందోళన చేయడం కలకలం రేపింది. ఊహించని విధంగా మనోజ్ తన తండ్రి మోహన్‌బాబుకు సంబంధించిన జల్‌పల్లి ఫాంహౌస్ నివాసానికి రాగా అక్కడ గేటు తెరవకపోవడంతో ఆగ్రహించిన ఆయన అక్కడే బైఠాయించారు. భారీ సంఖ్యలో మోహరించిన పహాడీషరీఫ్ పోలీసులు అక్కడి పరిస్థితిని సమీక్షించారు. తన సోదరుడు మంచు విష్ణు జల్‌పల్లిలోని నివాసంలోకి పెద్ద సంఖ్యలో అనుచరులతో వచ్చి తమకు సంబంధించిన కార్లను టోయింగ్ వాహనంతో ఎత్తుకెళ్లి రోడ్లపై వదిలేశారని అంతే కాకుండా తమ వస్తువులను, సామాగ్రిని ధ్వంసం చేశాడని ఆరోపించారు. తన కారును సైతం దొంగిలించి విష్ణు తన ఇంటికి తీసుకెళ్లాడని మనోజ్ ఆరోపించారు. ఆస్తుల కోసం గొడవ కాదని ఆత్మగౌరవ సమస్య అవుతున్నదని మనోజ్ ఆవేదన వ్యక్తం చేశారు. గత కొన్ని నెలలుగా గొడవలు జరిగి తాను అన్యాయానికి గురవుతున్నా పోలీసులు పట్టించుకోవడం లేదని మనోజ్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తన వద్ద ఎన్నో సాక్ష్యాలు ఉన్నాయని ఆయన పేర్కొంటున్నారు. అయితే తాజాగా జరిగిన పరిణామాలపై పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్‌లో మనోజ్ ఫిర్యాదు చేశారు.



బుధవారం ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య

# ఫీజు బకాయిలను వెంటనే చెల్లించాలి

## లేదంటే ప్రభుత్వాన్ని స్తంభింపచేస్తాం: ఆర్.కృష్ణయ్య హెచ్చరిక

**హైదరాబాద్ (సైఫాబాద్), ఏప్రిల్ 9 ప్రభాతవార్త:** ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నప్పటికి ప్రభుత్వం ఇంత వరకు 14 లక్షల ఎస్సీ,ఎస్టీ,బిసి విద్యార్థుల ఫీజుల బకాయిలను చెల్లించకపోవడం దారుణమని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య అగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే ఫీజుల బకాయిలు చెల్లించకపోతే రాష్ట్రం అగ్నిగుండంగా మారుతుందని, అసెంబ్లీని ముట్టడిస్తామని, ప్రభుత్వాన్ని స్తంభింపజేస్తామని హెచ్చరించారు. బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర బిసిసంక్షేమ సంఘం కార్యనిర్వాహక అధ్యక్షుడు నీల వెంకటేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఒక వైపు వార్షిక పరీక్షలు దగ్గర పడుతున్నాయని, మరొక వైపుకళాశాల యాజమాన్యాలు విద్యార్థులకు హాల్ టిక్కెట్లు ఇవ్వడంలేదని, విద్యార్థులు పరీక్షలు రాస్తామా? లేదా? అనే సందిగ్ధంలో పడి తీవ్ర మనస్తాపానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో బిసిసంఘం నాయకులుసి. రాజేందర్‌ముదిరాజ్, రాందేవ్, మణి కంఠ, కట్టె లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో అన్నను మట్టు పెట్టిన తమ్ముడు

**వాజేడు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** మద్యం మత్తులో అన్నను మట్టుపెట్టిన తమ్ముడు సంఘటన ములుగుజిల్లా వాజేడు మండలం కొత్తటేకులగూడెం గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శనివారం రాత్రి వాసం బుల్లబ్బాయి తన అన్న వాసం విజయబాబు(30)తో ఘర్షణ పడి పదునైన ఆయుధంతో దాడి చేయగా నుదుటిపైన, ఎడమవైపు కన్నుపై మూడు చోట్ల పొడవుగా గాయాలు కావడంతో తీవ్ర రక్త స్రావం జరిగి ఆపస్మారక స్థితిలోకి వెళ్ళగా కుటుంబ సభ్యులు 108కికాల్ చేయగా వారు వచ్చి పరీక్షించగా అప్పటికే మరణించినట్లు నిర్ధారించి వెళ్లిపోయారు. మృతుని చిన్న తమ్ముడు వాసం రాజేంద్రప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వెంకటాపురం సిఐ బండారుకుమార్, పేరూరు ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.



విజయబాబు(ఫైల్)

**హత్య కేసులో బిగ్ ట్విస్ట్:** మంగళవారం రాత్రి టేకులగూడెంలో జరిగిన హత్య కేసులో బుధవారం సాయంత్రం పెద్ద ట్విస్ట్ జరిగింది. మృతుడని తమ బంధువులు చంపారని భూతగాదాల వల్లనే చంపారని ఆరోపించిన కొద్ది గంటలలో తర్వాత తన చిన్నన్న వాసం పుల్లబ్బాయి తన పెద్దన్న వాసం విజయబాబుని హత్య చేసినట్లు వాసం రాజేంద్రప్రసాద్ పేరూరు పోలీస్ స్టేషన్‌కివెళ్లిఫిర్యాదు చేశాడు.

**24 గంటల్లోనే హత్య కేసును ఛేదించిన పోలీసులు:** హత్య జరిగిన 24 గంటల్లోనే పేరూరు పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి కేసును చేదించారు. వెంకటాపురం సిఐ బండారు కుమార్, పేరూరు ఎస్సై కృష్ణ ప్రసాద్ తమ సిబ్బందితో అన్ని కోణాల్లో దర్యాప్తు చేసి కేసును చేదించారు. మృతుడు విజయ్ బాబు సౌమ్యుడిగా పేరు ఉండడంతో శత్రువులు ఉండరని గ్రహించిన పోలీసులు అనుమానం రాకుండా గ్రామంలో అన్ని కోణాలలో పరిశీలించి హత్యచేసిన వాసం బుల్లబ్బాయిని అరెస్ట్ చేశారు.

# విద్యార్థులు శాస్త్రీయంగా ఆలోచించాలి

## ఘనంగా ఎన్‌ఎస్‌యుఐ ఆవిర్భావ వేడుకలు



బుధవారం గాంధీభవన్‌లో జరిగిన ఎన్‌ఎస్‌యుఐ ఆవిర్భావ వేడుకల దృశ్యం

**హైదరాబాద్ ఏప్రిల్ 9,ప్రభాతవార్త:** విద్యార్థులు లౌకిక భావాలు అలవర్చుకొని శాస్త్రీయంగా ఆలోచించాలని అలౌకిక అంశాల పునాదులపై దేశాన్ని నిర్మించలేమని డిసిసి అధ్యక్షులు రోహిన్ రెడ్డి అన్నారు.తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఎన్‌ఎస్‌యుఐ 55వ ఆవిర్భావ దినోత్సవం బుధవారం గాంధీభవన్‌లో ఘనంగా వేడుకలు జరిగాయి. గాంధీభవన్‌లో డిసిసి అధ్యక్షులు రోహిన్‌రెడ్డి ఎన్‌ఎస్‌యుఐ జెండా ఎగరవేశారు. అనంతరం కేక్‌కట్ చేయడం జరిగింది. ఎన్‌ఎస్‌యుఐ రాష్ట్ర కమిటీ రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడగా సుమారు వెయ్యిమందికిపైగా రక్తం దానంచేశారు. ఈరక్తదానం శిబిరంలో నేషనల్ లీగల్ కమిటీ మెంబర్ అక్బర్ మరియు రాష్ట్ర నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నేషనల్ కోఆర్డినేటర్ రాష్ట్ర ఇంచార్జ్ ఫిరోజ్ ఖాన్ జాతీయ లీగల్ సెల్ మెంబర్ అక్బర్‌రాష్ట్ర ఉపాధ్యక్షుడు రితేష్ రావు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రచనా రెడ్డి, శ్రీరామ్ యాదవ్, వర్ధన్ రాష్ట్ర నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి రాష్ట్ర కార్యదర్శి కరుణాకర్, రాకేష్ మరియు జాయింట్ సెక్రెటరీ సుమన్, ఎన్‌ఎస్‌ఐ రాష్ట్ర జిల్లా నాయకులు అందరూ కలిసి ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం జరిగింది. దేశంలో మత చాందస భావాలు పెరిగిపోతున్నాయని రోహిన్‌రెడ్డి అన్నారు.

# భూ కుంభకోణాల వెనుక ఉన్నది బిఆర్ఎస్, కాంగ్రెస్ పెద్దలే

## ఆదిలాబాద్ శాసనసభ్యులు పాయల్ శంకర్



**హైదరాబాద్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:** భూకుంభకోణాల వెనుక ఉన్నవి బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల పెద్దలేనని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ట్విట్టర్‌లో మాట్లాడుతూ, బిజెపి కాంగ్రెస్ కలిసి హైదరాబాద్‌లో భూకుంభకోణాలపై నిజాలు బయటపెడతానని చెప్పారు.కానీ వాస్తవానికి ఆ కుంభకోణాల వెనుక ఉన్నది వాళ్లే అన్నారు. తమపై ఉన్న అవినీతి ఆరోపణల నుంచి దృష్టి మళ్లించేందుకే కెటిఆర్ బిజెపిని బద్నాం చేసేలా మాట్లాడుతున్నారని అన్నారు. ఎక్కడ వాళ్ల మధ్య ఉన్న అవినీతి, కుంభకోణాల వ్యవహారాల్లో సంబంధాలన్నీ బయటపడతాయేమోననే భయంతో ఆ ఆరోపణల నుంచి తప్పించుకునేందుకే కెటిఆర్ మాట్లాడారని అన్నారు. గతంలో పిసిసి చీఫ్‌గా ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి, బిఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతిపై ఆగ్రహంగా మాట్లాడారు. కానీ ఇప్పుడు మాత్రం ఏ మాట్లాడటం లేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో రూ. లక్ష కోట్ల అవినీతి జరిగిందని, అధికారంలోకి వచ్చాక ఆ డబ్బు రికవరీ చేస్తామన్నారు. రాష్ట్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం జరిగిన అవినీతి, స్కాంల విషయంలో ఏ కేసు రిజిస్టర్ కాలేదు. ఏ నాయకుడు అరెస్ట్ కాలేదన్నారు. బిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వంతో మిలాఖత్ అయి గతంలో జరిగిన అవినీతి బయటపడకుండా రాజీపడుతున్నారు. ధరణి పోర్టల్ ద్వారా బిఆర్ఎస్ నేతలు లక్షల ఎకరాల ప్రభుత్వ భూములు, రైతుల భూములను తమ పేర్లకు మార్చుకున్నారని రేవంత్‌రెడ్డితో పాటు ఇతర కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అవినీతి బయటపెడతామని చెప్పినా ఒక్క ఎకరం కూడా తిరిగి ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీలు కలిసి రాజకీయాలు చేస్తూ బిజెపిపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయన్నారు. హెచ్‌సియు భూముల విషయంలోనూ ఇదే కుతంత్రం జరిగిందన్నారు. గతంలో బిఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాలు విలువైన భూములను అమ్ముతున్నాయి. భారతీయ జనతా పార్టీ బిఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతిపై గళమెత్తిందన్నారు. రాష్ట్ర ప్రజల ఆస్తులను తాకట్టుపెట్టి రాష్ట్రాన్ని అంధకారంలో నెడుతున్న బిఆర్ఎస్ ప్రభుత్వ తప్పుడు విధానాలను ఎండగట్టిందన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో భూముల అమ్మకాలపై కూడా పోరాటం చేస్తుందన్నారు. హెచ్‌సియు భూములను ఈరోజు కాపాడగలిగామంటే అది విద్యార్థులు, మేధావులు, తెలంగాణ ప్రజల అండతోనే. కాంగ్రెస్ ప్రభుత్వ దోపిడీకి వ్యతిరేకంగా బిజెపి నిక్కచ్చిగా పోరాటం చేస్తున్నదని అన్నారు. రాహుల్ గాంధీ, సోనియా గాంధీవంటి వారు అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్నవారే. ఇప్పుడు వారిని రక్షించేందుకు రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఎంఐఎంను గెలిపించేందుకు కాంగ్రెస్ మజ్లిస్ చేతులు కలిపాయని అన్నారు. తెలంగాణ ప్రజలు బిజెపిని అధికారంలోకి తీసుకొచ్చేందుకు ఆలోచిస్తున్నారని, కాంగ్రెస్‌కు ఇచ్చిన 60 నెలల సమయంలో 15 నెలల పాలన పూర్తయింది. ప్రజలకు మేలు చేయాలని భావించాలి. కాని బిజెపిని అడ్డుకోవాలని ప్రయత్నిస్తే అది మీమూర్ఖత్వమే. తెలంగాణలో రానున్న రోజుల్లో బిజెపి అధికా రంలోకి వస్తుందని సర్వేలు చెబుతు న్నాయన్నారు.

# ఇప్పటికే తెలంగాణలో అడుగుపెట్టాం,నిన్న సాగనంపడమే మిగిలింది

## సిఎం రేవంత్ వ్యాఖ్యలకు బిజెపి ఎంపీ రఘునందన్‌రావు కౌంటర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్9:** తెలంగాణలో బిజెపిని అడుగుపెట్టనివ్వనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బిజెపి ఎంపి రఘునందన్‌రావు స్పందించారు. ఇప్పటికే తామంతెలంగాణలో అడుగుపెట్టామని, ఇక మిగిలింది తమరిని సాగనంపడమేనని అన్నారు. హైదరాబాద్‌లో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఇప్పటికే ఎనిమిది ఎంపి స్థానాలో, ఎనిమిది అసెంబ్లీ స్థానాలలో పాగా వేశామన్నారు. ఎంపి ఎన్నికలలో రేవంత్ స్వంత జిల్లా మహబూబ్‌నగర్ సీటును, రేవంత్ ఇన్ ఛార్జిగా వ్యవహరించిన చేవేళ్ల స్థానాన్ని, గతంలో రేవంత్ ప్రాతినిధ్యం వహించిన మల్కాజ్‌గిరి లోక్ సభ సీటు కూడా బిజెపి కైవసం చేసుకుందని గుర్తు చేశారు. స్థానిక బిఆర్ఎస్‌తోనే, అప్పటి ముఖ్య మంత్రి కెసిఆర్‌ను కామారెడ్డిలో సాగనంపింది తామేనన్నారు. ఇక తెలంగాణకు కాంగ్రెస్‌పార్టీ తరుపున రేవంత్‌ఆఖరి ముఖ్యమంత్రిగా మిగిలిపోనున్నారనిఅన్నారు.వచ్చేఎన్నికలలో అధికారం లోకి వచ్చేది తామేనని జోస్యం చెప్పారు.

# అఖిల భారత పోలీస్ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో ఏడు పతకాలు సాధించిన పోలీసులు

**హైదరాబాద్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో ఇటీవల జరిగిన అఖిల భారత పోలీసు స్పోర్ట్స్ షూటింగ్ ఛాంపియన్ షిప్‌లో రాష్ట్ర పోలీసు విభాగం ఏడు పతకాలు సాధించింది. ఇందులో వ్యక్తిగత విభాగంలో ఒక రజత పతకం, టీం ఈవెంట్ మహిళల విభాగంలో మూడు రజత పతకాలు, టీం ఈవెంట్ పురు షుల విభాగంలో మూడు కాంస్య పతకాలు రాష్ట్ర పోలీసు క్రీడాకారులు సాధించారు. కాగా అఖిల భారత పోలీసు స్పోర్ట్స్ షూటింగ్ ఛాంపియన్ షిప్‌లో పతకాలు సాధించిన పోలీసు క్రీడాకారులను డిజిపి జితేందర్ బుధవారం నాడు తన ఛాంబర్‌లో ప్రత్యేకంగా అభినందించారు. వారిని ప్రత్యేకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్రీడల విభాగం ఐజి రమేష్‌తో పాటు డిఎస్‌పి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# బెట్టింగ్ యాప్‌ల కేసుల విచారణపై సమావేశమైన సిట్ బృందం

## దర్యాప్తు వేగవంతం చేసేందుకు ఎస్ఓపి ఏర్పాటు

**హైదరాబాద్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన బెట్టింగ్ యాప్‌ల కేసుల విచారణకు సర్కారు ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) బుధవారం భేటీ అయ్యింది. ఐజి రమేష్ రెడ్డి నేతృత్వంలోని అధికారుల బృందం డిజిపి కార్యాలయంలో భేటీ అవగా ఈ సందర్భంగా బెట్టింగ్‌యాప్‌ల కేసుల వి చారణకు సంబంధించి అనేక నిర్ణయాలు తీసుకుంది. బెట్టింగ్ యాప్‌ల కేసుల విచారణ వేగంగా సాగేందుకు స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసిజర్ (ఎస్ఓపి)ని ఏర్పాటు చేయాలని సిట్ నిర్ణయించింది. త్వరలో ఇది ఏర్పాటు కానుంది. బెట్టింగ్ యాప్‌లకు సంబంధించిన కేసులు ప్రస్తుతం హైదరాబాద్‌తో పాటు సైబరాబాద్‌లో నమోదవడం తెలిసిందే. ఈ కేసుల్లో సినీ ప్రముఖులతో పాటు టివి నటులు, సెలబ్రటీలు, యూట్యూబర్లు, సోషల్ మీడియా ఇన్ఫ్లూయంజర్లు వుండడంవిదితమే. ఇందులో కొందరిని పోలీసులు ఇప్పటికే విచారణ చేయగా మలి దఫా విచారణకు సిద్ధమవుతున్న తరుణంలో సర్కారు సిట్‌ను ఏర్పాటు చేసింది. కాగా ఈ కేసుల విచారణకు కావాలసిన న్యాయ సహాయం అందించేందుకు న్యాయ నిపుణులను సిట్ ప్రత్యేకంగా నియమించుకోవాలని భావిస్తోంది. చట్టపరంగాఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, బల హీనపడకుండా వుండేందుకు సిట్ ఈ నిర్ణయం తీసుకుందని తెలిసింది.

# 12వ తేదీ వరకు బిజెపి వ్యవస్థాపక దినోత్సవాలు: కాసం వెంకటేశ్వర్లు



**హైదరాబాద్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 12 వరకు పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు తెలిపారు. ఏప్రిల్ 10, 11, 12 తేదీల్లో గావ్‌ఛలో - బస్తీఛలో కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నామన్నారు. ఈ మూడు రోజుల్లో రాష్ట్రంలోని అన్ని గ్రామాలు, బస్తీల్లో మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి, బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె. లక్ష్మణ్, పార్లమెంట్ సభ్యులు, శాసన సభ్యులు, ఎమ్మెల్సీలు, రాష్ట్ర స్థాయి పదాధికారులు, మాజీ ఎంపిలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు భాగస్వాములవుతారని తెలిపారు. ప్రతి గ్రామంలో పార్టీ పరంగా ఐదు ముఖ్యమైన కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. గ్రామాలు, బస్తీల సందర్శన, హాస్పిటల్, దేవాలయం/పాఠశాల వంటి ప్రదేశాల్లో స్వచ్ఛ భారత్ కార్యక్రమం, బూత్ కమిటీ సభ్యులతో సమావేశం, కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారులలో కనీసం 10 మందిని కలవడం, పార్టీ జెండాలతో ఊరేగింపు కార్యక్రమాలు చేపడతామన్నారు. అదేవిధంగా గ్రామంలో చిన్న స్థాయి సభ నిర్వహించి ఈ కార్యక్రమాల ద్వారా గ్రామాల్లో ప్రజా సమస్యలను తెలుసుకుంటామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై భవిష్యత్తులో పెద్ద స్థాయిలో ఉద్యమాలను చేపట్టేలా సన్నాహాలు జరుగుతాయని, ఈ కార్యక్ర మాలను విజయవంతం చేసేలా ప్రజలందరూ సహకరించాలన్నారు. అదేవిధంగా రాష్ట్ర నాయకులందరూ తప్పనిసరిగా హాజరు కావాలని జాతీయస్థాయి నుంచి ఆదేశాలు వచ్చాయన్నారు.

# సిఎం వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరం: కేంద్రమంత్రి బండి సంజయ్

**హైదరాబాద్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:** బ్రిటీషర్ల కంటే బిజెపి ప్రమాదకరమంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరంగా ఉన్నాయంటూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ అన్నారు. జాతీయవాద సిద్ధాంతాలు, నిలువెల్లా దేశభక్తిని పుణికిపుచ్చుకున్న పార్టీ భారతీయ జనతా పార్టీని దేశాన్ని దోచుకున్న బ్రిటీషర్లతో పోల్చడం సిగ్గు చేటు అంటూ మండిపడ్డారు. అవకాశవాద రాజకీయాలకు, అవినీతి పాలనకు నిలువెత్తు రూపం కాంగ్రెస్ పార్టీ. కరోనా కంటే ప్రమాదకరమైన పార్టీ కాంగ్రెస్ అన్నారు. తెలంగాణలో బిజెపిని అధికారంలోకి రానివ్వకుండా అడ్డుకుంటామంటూ రేవంత్ రెడ్డి పగటి కలలు కంటున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అంతరించిపోతున్న జాతిలాంటిదన్నారు. బిఆర్ఎస్ 10 ఏళ్ల పాలనలో ఎంతటి ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుందో 15 నెలల కాంగ్రెస్ పాలనలో అంతకు రెట్టింపు వ్యతిరేకతను మూటగట్టుకున్న విషయాన్ని రేవంత్ రెడ్డి మర్చిపోయారా? అంటూ ప్రశ్నించారు. తన సొంతజిల్లా మహబూబ్‌నగర్‌లో కాంగ్రెస్‌ను గెలిపించలేకపోయారని, సిట్టింగ్ సీటైన మల్కాజ్‌గిరి స్థానాన్ని కూడా నిలబెట్టుకోలేకపోయారన్నారు. అక్కడ సైతం బిజెపి గెలిచింది. స్వయంగా పోటీ చేసిన కామారెడ్డిలో బిజెపి చేతిలో ఓడిపోయి మూడో స్థానానికి పడిపోయారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ ఓడిపోయారన్నారు. ఎంపి ఎన్నికల ఫలితాలు, ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలను పరిశీలిస్తే 50 శాతానికిపైగా ప్రాతినిధ్యం బిజెపి కలిగి ఉందనే విషయాన్ని విస్మరించవద్దన్నారు. హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పోటీ చేసే అభ్యర్థులే కరవయ్యారు. దిక్కులేక హైదరాబాద్‌ను మజ్లిస్ చేతిలో పెట్టేందుకు సిద్ధమైన మీరు బిజెపికంచుకోటైన గుజరాత్‌కు వెళ్లి తెలంగాణలో బిజెపి అడ్డుకునే శక్తిఉందనడం ఈ శతాబ్దపు పెద్దజోక్ అన్నారు. కాంగ్రెస్‌కు అంటిన బురదను తుడుచుకోలేని వారు దేశం మొత్తాన్ని క్లీన్ చేస్తాననడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రిజర్వేషన్ల ముసుగులో మతవిద్వేషాలు రెచ్చగొట్టేది, మత రాజకీయాలు చేసేది కాంగ్రెస్, మజ్లిస్ పార్టీలేనన్న సంగతి తెలంగాణ ప్రజలకు బాగా తెలుసునని అన్నారు. మీరెన్ని డ్రామా లాడినా తెలంగాణలో అధికారం రావడం పక్కా. మిగిలిన కర్నాటక,హిమాచల్‌ప్రదేశ్ అధికారం కోల్పోకుండా చూసుకుంటే బెటర్ అన్నారు.

# వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి రావడం ఖాయం

## వక్ఫ్‌బోర్డు పేరిట బడా నేతలు, ముతావల్లీలు ఆస్తులను కబ్జాచేస్తే చట్ట పరంగా చర్యలు: మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్



**హైదరాబాద్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:** వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి రావడం ఖాయం మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. వక్ఫ్ బోర్డు పేరిట బడా నేతలు, మతావల్లీలు ఆస్తులను కబ్జా చేశారో వారిపైన చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. తెలంగాణ టైగర్ ఆలే నరేంద్ర వర్థంతి సందర్భంగా ఆయన స్మృతికి నివాళులర్పిస్తున్నాం అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ దేశం, ధర్మం, డెవలప్‌మెంట్ అంశాలతో పరిపాలన అందిస్తున్నామన్నారు. దేశంలో అత్యధిక కుటుంబాలు జీవిస్తున్నది ఎంఎస్‌ఎంఈ సెక్టార్‌పై ఆధారపడే ఈ రంగమే జిడిపిలో ప్రధానపాత్ర పోషిస్తుంది. దేశ ఆర్థిక వ్యవస్థకు మెన్నుముక లాంటిది ఎంఎస్‌ఎంఈ సెక్టార్ అన్నారు. ఎంఎస్‌ఎంఈ రంగంలో భాగంగా ఎలాంటి పూచీకత్తు లేకుండా ముద్ర లోన్లను ప్రవేశపెట్టారన్నారు. దేశంలో మోడీ ప్రభుత్వంలో 52 కోట్ల మంది చిన్న పారిశ్రామికవేత్తలకు రూ. 32 లక్షల కోట్లు సెబీ బ్యాంకు ద్వారా రుణాలు మంజూరు చేయడంతో కోట్లాది మంది ఉపాధి పొందడంతో పాటు మరికొంత మందికి ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదిగారన్నారు. ఈ రుణాల్లో 55 మేర ఓబిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు లబ్ధి చేకూరిందన్నారు. కాంగ్రెస్ పార్టీ 71 సంవత్సరాల పాలనలో ముస్లింలను ఓటు బ్యాంకుగానే చూసిందని, మోడీ మాత్రం శక్తీకరణ చేస్తున్నారన్నారు. ముద్రలోన్ల ద్వారా 2231 మైనారిటీ వర్గాలు లబ్ధి పొందాయి. వక్ఫ్ సవరణ బిల్లుతో ముస్లిం వర్గాల్లో విశ్వాసాన్ని పెంపొందించారు. ప్రతిపక్షాలు పార్లమెంటులో విఘాతం కలిగించేందుకు యత్నించినా, పస్మందా వర్గాలు, ముస్లిం మహిళలు మోదీకి మద్దతు పలికి నీరాజనం పలికారన్నారు.

# దేశవ్యాప్తంగా కులగణ చేపట్టాలి

## ప్రధాని, ఆర్ఎస్ఎస్ కులగణకు వ్యతిరేకం: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ

**హైదరాబాద్,ఏప్రిల్ 9,ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని , దీనిపై పార్లమెంటులో బిల్లు తేవాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరిగిన సిడబ్ల్యుసి సమావేశంలో మాట్లాడుతూ ఇందుకు సంబంధించిన బిల్లు పార్లమెంటులో ప్రవేశపెడితే వెంటనే తమ ఆమోదం తెలిపుతామని చెప్పారు. తెలంగాణలో కులగణనతో విప్లవాత్మక అడుగు వేశామని మేం దేశంలోకి అధికారంలోకి వచ్చాక కులగణన చేసి అణగారిన వర్గాలకు సమాన అవకాశాలు లభించేలా నిర్ణయాలు తీసుకొంటామని చెప్పారు. దేశ జనాబాలో 90శాతం మంది జనాభాకు సరైన ప్రాతినిధ్యంలేదని ఆవేదన చెందారు. సామాజికంగా ఆర్థికంగా బలవంతులు కొంత మంది మాత్రమే అణగారినకులాల అవకాశాలను ఇతరులు లాగేసుకుంటున్నారని రాహుల్ అన్నారు. కులగణనతో దేశంలో దళితులు, గిరిజనులు, ఒబిసి సంఖ్య తేలుతుందని అప్పుడే సహజవనరులు వారికి దక్కుతాయని అన్నారు. తెలంగాణలో కులగణ చేసిన కొద్ది నెలల ముందు దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని ప్రధానిమంత్రి నరేంద్ర మోదీని పార్లమెంటులో అడిగాను. గిరిజనులు, దళితులు, వెనుకబడిన తరగతుల వారికి దక్కాల్సిన నిజమైన వాటా దక్కుతోందా అనేది తెలుసుకోవాలని అనుకుంటున్నట్టు చెప్పారు. ప్రధాని, ఆర్ఎస్ఎస్ చాలా స్పష్టంగా కులగణనను వ్యతిరేకిస్తున్నాయని అన్నారు.

మైనారిటీలకు దక్కుతున్న వాటా ఎంతో వెల్లడించేందుకు వారికి ఎంతమాత్రం ఇష్టం లేకపోవడమే ఇందుకు కారణం అని తెలిపారు. పార్లమెంటులో వారికి చాలా స్పష్టంగా కూడా చెప్పాను. కులగణన బిల్లు పార్లమెంటులో ప్రవేశపెడితే ఇప్పటికిప్పుడు తామంతా ఆమోదించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలియజేశాను అని రాహుల్ అన్నారు.

# రూ.6.50లక్షల విలువైన గంజాయి పట్టివేత

**హైదరాబాద్, ఏప్రిల్ 9,ప్రభాతవార్త :** ఎక్సైజ్ ఎస్‌టిఎఫ్ టీమ్‌లు నగరంలో నాలుగు ప్రాంతాల్లో దాడులు నిర్వహించి రూ.6.50లక్షల విలువ చేసే 12.78 కేజీల గంజాయిని పట్టుకున్నారు. ముసారాంబాగ్ ప్రాంతంలోని పీవీఆర్ సినిమా కాంప్లెక్స్, మెట్రోపేట్ స్టేషన్ సమీపంలో ఏపీ నుంచి గంజాయిని తీసుక వస్తున్నారనే సమాచారం మేరకు హైదరాబాద్ ఎన్ ఫోర్స్ మెంట్ టీమ్ సీఐ చంద్రశేఖర్‌గౌడ్ సిబ్బంది కలిసి దాడులు నిర్వహించారు. విశాఖ గాజువాక ప్రాంతం నుంచి షేక్ సాహెబ్‌ఖాన్ అనే వ్యక్తి 9.012 కేజీల గంజాయిని తీసుకు వచ్చాడు.నగరంలో నివాసం ఉంటూ పలు ప్రాంతాల్లో గంజాయి అమ్మకాలను జరుపుతున్న మహ్మమద్ అలీకి గంజాయి అందిస్తున్న సమయంలో ఇద్దరిని ఎన్‌ఫోర్స్‌మెంట్ టీం సభ్యులు అరెస్టు చేసి నిందితుల వద్ద ఉన్న 9.012 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అంతే కాకుండా వారి వద్ద ఉన్న రెండు సెల్ ఫోన్లను కూడ స్వాధీనం చేసుకున్నారు.గాజువాకకు చెందిన ఈ ఇద్దరు వ్యక్తులు ఒకరి గంజాయిని తీసుక వస్తే.. మరోక అమ్మకాలు జరుపుతుంటారు. గంజాయిని అరకులో తక్కువ ధరలకు తీసుకవచ్చి హైదరాబాద్ ఎక్కువ ధరల కు అమ్మకాలు జరిపి సొమ్ము చేసుకుంటున్నారు.పట్టుబడిన ఇద్దరు నిందితులను, గంజాయిని మల్కకపేట్ ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించారు.అమీర్‌పేట్‌లో గుంటూరు జిల్లా బాపట్ల ప్రాంతానికి చెందిన చుక్కా ఆనంద్‌బాబు గంజాయి అమ్మకాలు జరుపుతుండగా ఎస్ జి ఎఫ్ సి టీమ్ సీఐ వెంకట్, ఎస్సై శివ సిబ్బంది కలిసి పట్టుకున్నారు. నిందితుడిని, గంజాయిని అమీర్‌పేట్ ఎక్సైజ్‌స్టేషన్‌లో అప్పగించారు. సికింద్రాబాద్‌రూరల్ జీఆర్‌పీ షేర్‌లింగంపల్లి ప్రాంతంలో గంజాయి అమ్మకాలు జరుగు తున్నాయనే సమాచారం మేరకు ఏపీ రంగారెడ్డి ఎన్ ఫోర్స్ టీమ్ 1.06 గంజాయిని కనిమర్ల సాయి ప్రవీణ్ వ్యక్తి వద స్వాధీనం చేసుకొని అరెస్ట్ చేశారు. ఇదే టీమ్ మరో 1.113 కేజీల గంజాయిని అదిల్ పాషా స్వాధీనం చేసుకు న్నారు.వీరిద్దరు మహారాష్ట్ర నుంచి గంజాయిని దిగుమతి చేసుకొని హైదరాబాద్‌లో అమ్మకాలు జరుపుతారని అసిస్టెంట్ కమిషనర్ ఆర్.కిషన్ తెలిపారు.

# ఉన్నత విద్యామండలి ముట్టడికి యత్నించిన వర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్

## అక్రమ అరెస్టులు సరికాదు: టిజియుసిటిఏ జేఏసీ

**హైదరాబాద్, ఏప్రిల్ 9,ప్రభాతవార్త :** సమస్యల పరిష్కారంలో భాగంగా ఉన్నత విద్యామండలి ముట్టడి కార్యక్రమానికి వస్తున్న రాష్ట్రంలోని 12 యూనివర్శిటీల్లో పని చేస్తున్న తెలంగాణ స్టేట్ యూనివర్శిటీస్ కాంట్రాక్టు టీచర్స్‌ను (టిజియుసిటిఏ జేఏసీ)ఎక్కడిక్కడే అక్రమంగా అరెస్టులు చేయడం సరికాదని జేఏసీ నాయకులు పరుశురామ్,ధర్మతేజ,ఉపేందర్‌లు ఒక ప్రకటనలో ఖండించారు.ఉద్యోగ భద్రత కల్పించకుండా జీవో నెం 21 తీసుకు రావడాన్ని తాము ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించమన్నారు. ప్రజాపాలనలో సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రిన్సిపాళ్ళను,అసిస్టెంట్ ప్రొఫెసర్లను అరెస్టు చేయడం దుర్మార్గమని వారు దుయ్యబట్టారు.ప్రశ్నించే గొంతుకలు ఉండాలని చెప్పిన సిఎం రేవంత్ రెడ్డి తమ డిమాండ్ల నెరవేర్చాలని కోరితే ఇటువంటి అరెస్టులకు పాల్పడటం మంచిది కాదని వారు హితవు పలికారు.గత ప్రభుత్వంలో జూనియర్ లెక్చరర్‌లను, డిగ్రి లెక్చరర్‌లను రెగ్యులర్ చేసిందని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఇతర రాష్ట్రాలలో యూనివర్శిటీల్లో కాంట్రాక్టు అధ్యాపకుల సర్వీస్‌ను రెగ్యులరైజ్ చేసినప్పుడు అడ్డురాని నిబంధనలు మన రాష్ట్రంలోనే ఎందుకు వస్తున్నాయని వారు ప్రశ్నిస్తున్నారు. సిఎం రేవంత్ రెడ్డిని కావాలనే కొందరు తప్పుదారి పట్టిస్తున్నారని వారు ఆరోపించారు. ప్రజాస్వామ్యంగా నిరసన తెలియజేసేందుకు వచ్చిన తమను ఈ విధంగా అక్రమ అరెస్టులు చేయడం సరికాదన్నారు. ఎన్ని నిర్బంధాలు చేసినా మా ఉద్యమం ఆగదన్నారు.

# ప్రతిష్టాత్మక అవార్డు రేసులో శ్రేయస్



**న్యూఢిల్లీ:** ప్లేయర్ ఆఫ్ ద మంత్ (మార్చి, 2025) నామినీస్ పేర్లను ఐసీసీ ప్రకటించింది. పురుషుల విభాగానికి సంబంధించి ఈ అవార్డు రేసులో జేకబ్ డఫీ (న్యూజిలాండ్), రచిన్ రవీంద్ర (న్యూజిలాండ్) శ్రేయస్ అయ్యర్ (భారత్) ఉన్నారు. అలాగే మహిళల విభాగంలో ఈ అవార్డు కోసం చేతన ప్రసాద్ (యూఎస్ఏ), జార్జియా వాల్ (ఆస్ట్రేలియా), అన్నాబెల్ సదర్ ల్యాండ్ (ఆస్ట్రేలియా) పోటీ పడుతున్నారు. న్యూజిలాండ్ పేసర్ జేకబ్ డఫీ మార్చిలో పాకిస్తాన్‌తో జరిగిన 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో విశేషంగా రాణించాడు. రెండు 4 వికెట్ల ప్రదర్శనలు సహా 13 వికెట్లు తీసి లీడింగ్ వికెట్ టేకర్‌గా నిలిచాడు. కివీస్ స్పిన్ బౌలింగ్ ఆల్ రౌండర్ రచిన్ రవీంద్ర ఛాంపియన్స్ ట్రోఫీలో 3 వన్డేలు ఆడి 50.33 సగటున 151 పరుగులు చేశాడు.
అలాగే 4.66 ఎకానమీ రేట్‌తో 3 వికెట్లు తీశాడు. ఈ టోర్నీ సెమీఫైనల్లో దక్షిణాఫ్రికాపై 108 పరుగులు చేశాడు. ఇక శ్రేయస్ ఆ నెలలో ఆడిన 3 మ్యాచ్‌ల్లో 57.33 సగటుతో 172 పరుగులు చేశాడు. న్యూజిలాండ్‌తో జరిగిన గ్రూప్ మ్యాచ్‌లో 79 పరుగులు చేసిన అతడు, సెమీస్‌లో ఆసీస్‌పై 45, ఫైనల్లో న్యూజిలాండ్‌పై 48 పరుగులు చేశాడు.



### ఐసిసి మహిళ వన్డే వరల్డ్ కప్ క్వాలిఫయర్‌లో..

## ఐర్లాండ్‌పై పాక్ విజయం

**న్యూఢిల్లీ:** ఐసీసీ మహిళల వన్డే వరల్డ్ కప్ క్వాలిఫయర్–2025 టోర్నమెంట్‌కు పాకిస్థాన్ ఆతిథ్యం ఇస్తోంది. ఇందులో భాగంగా ఈ మ్యాచ్‌లు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ రోజు రెండు మ్యాచ్‌లు జరగ్గా, తొలి మ్యాచ్‌లో ఐర్లాండ్‌పై పాకిస్థాన్, వెస్టిండీస్‌పై స్కాట్లాండ్ విజయాలు సాధించాయి. ఐర్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ 49 ఓవర్లలో 217 పరుగులకు ఆలౌట్ అయింది. అనంతరం ఛేదనలో చేతులెత్తేసిన ఐర్లాండ్ 44 ఓవర్లలో 179 పరుగులకే కుప్పకూలింది. ఫలితంగా పాకిస్థాన్ 38 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఇక రెండో మ్యాచ్‌లో పటిష్టమైన వెస్టిండీస్‌పై స్కాట్లాండ్ సంచలన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన స్కాట్లాండ్ 45 ఓవర్లలో 244 పరుగులకు ఆలౌట్ కాగా, వెస్టిండీస్ 46.2 ఓవర్లలో 233 పరుగులకు ఆలౌట్ అయి లక్ష్యానికి 12 పరుగుల దూరంలో నిలిచిపోయింది. కెప్టెన్ హేలీ మాథ్యూస్ అజేయ శతకంతో (114 పరుగులు) వీరోచితంగా పోరాడినప్పటికీ విండీస్ గెలుపు సాధించలేకపోయింది. గత వరల్డ్ కప్‌లో (2022) సెమీస్ వరకూ చేరిన వెస్టిండీస్ ఈసారి వరల్డ్ కప్‌కు (2025) నేరుగా అర్హత సాధించలేకపోగా, క్వాలిఫయర్స్‌లోనూ పరాభవాన్ని ఎదుర్కొంది.

# ‘ఐపిఎల్’లో ఫాస్టెస్ట్ సెంచరీ



### టాప్ 5లో అగ్రస్థానంలో క్రిస్ గేల్

**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) అంటే బ్యాటర్లు ఆధిపత్యం చెలాయించే టీ20 క్రికెట్ అనేది తెలిసిందే. ప్రతి సంవత్సరం అనేక రికార్డులు నమోదవుతుంటాయి. కొన్ని బద్దలవుతుంటాయి. ఈ క్రమంలో అత్యంత వేగవంతమైన సెంచరీల గురించి మాట్లాడితే, ఐపీఎల్ చరిత్రలో చాలానే ఫాస్టెస్ట్ సెంచరీలు నమోదయ్యాయి. ఇందులో అగ్రస్థానంలో నిలిచిన పేరు యూనివర్సల్ బాస్ క్రిస్ గేల్ దే కావడం విశేషం. గేల్ కేవలం 30 బంతుల్లో ఫాస్టెస్ట్ సెంచరీ నమోదు చేశాడు. గేల్ తర్వాత ట్రావిస్ హెడ్, విల్ జాక్స్ వంటి ప్లేయర్లు కూడా ఈ లిస్ట్‌లో చోటు దక్కించుకున్నారు. 2013లో పూణే వారియర్స్ పై రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరపున ఆడిన సమయంలో క్రిస్ గేల్ 30 బంతుల్లో సెంచరీ చేసిన సెంచరీ ఇప్పటికీ ఐపీఎల్ చరిత్రలో అత్యంత వేగవంతమైన సెంచరీగా నిలిచింది. ఈ ఇన్నింగ్స్ అత్యంత వేగవంతమైనది మాత్రమే కాదు, టీ20 క్రికెట్ చరిత్రలో అత్యంత చిరస్మరణీయమైన ఇన్నింగ్స్‌లలో ఒకటిగా నిలిచింది. ఆ మ్యాచ్‌లో గేల్ 175 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఇది కూడా ఓ రికార్డు. ఇక గేల్ తర్వాత, యూసుఫ్ పఠాన్ పేరు నిలిచింది. పఠాన్ 2010లో రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడుతున్నప్పుడు ముంబై ఇండియన్స్‌పై 37 బంతుల్లో సెంచరీ చేశాడు. పఠాన్ చేసిన ఈ సెంచరీ భారత బ్యాట్స్‌మన్ చేసిన వేగవంతమైన సెంచరీలో మొదటి కావడం విశేషం. అలాగే 2013లో కింగ్స్ 11 పంజాబ్ తరపున ఆడిన డేవిడ్ మిల్లర్ 38 బంతుల్లో సెంచరీ చేయగా, 2024ల సన్ రైజర్స్ హైదరాబాద్ ప్లేయర్ ట్రావిస్ హెడ్, రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరుపై 39 బంతుల్లో ఫాస్ట్ సెంచరీలు చేశారు, ఈ జాబితాలో తాజాగా (2025) జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ ప్లేయర్ ప్రియాంష్ ఆర్యచెన్నై సూపర్ కింగ్స్‌పై కేవలం 39 బంతుల్లో తన సెంచరీని పూర్తి చేశాడు. దీంతో ఐపీఎల్‌లో అత్యంత వేగవంతమైన సెంచరీ చేసిన రెండవ భారతీయుడిగా ప్రియాంష్ రికార్డులకెక్కాడు.



# వరల్డ్ కప్ టోర్నీలో భారత్ షూటర్లు

# సురుచి, విజయ్‌లకు స్వర్ణం

### నిరాశపరచిన మనూ భాకర్

**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ షూటింగ్ క్రీడా సమాఖ్య (ఐఎస్ఎస్ఎఫ్) ప్రపంచ కప్ టోర్నమెంట్‌లో భారత్ షూటర్లు అదరగొట్టారు. రెండు స్వర్ణ పతకాలతో సత్తా చూపించారు. దీంతో ఈ టోర్నీలో భారత్ ఖాతాలో 4 స్వర్ణాలు, 1 రజతం, 1 కాంస్యంతో కలిపి మొత్తం 6 పతకాలతో అగ్రస్థానంలో ఉంది. అర్జెంటీనాలో జరిగిన మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో 18 ఏళ్ల అమ్మాయి సురుచి ఇందర్‌సింగ్, పురుషుల 25 మీటర్ల ర్యాపిడ్ ఫైర్ పిస్టల్ ఈవెంట్‌లో విజయ్‌వీర్ సిద్ధూ పసిడి పతకాలను సొంతం చేసుకున్నారు. ఎనిమిది మంది షూటర్ల మధ్య ఎలిమినేషన్ పద్ధతిలో జరిగిన ఫైనల్లో సురుచి 244.6 పాయింట్లు స్కోరు చేసి అగ్ర స్థానాన్ని దక్కించుకుంది. సురుచి ధాటికి చైనా ద్వయం కియన్ వె 241.9 పాయింట్లతో రజత పతకానికి పరిమితం కాగా, డబుల్ ఒలింపిక్ మెడలిస్ట్ జియాంగ్ రాన్‌జిన్ 221 పాయింట్లతో కాంస్య పతకంతో సరిపెట్టుకుంది. 41 మంది షూటర్లు పోటీపడ్డ క్వాలిఫయింగ్‌లోనూ సురుచి తన ఆధిపత్యం చాటుకుంది. సురుచి 583 పాయింట్లు స్కోర్ చేసి టాప్ ర్యాంక్‌లో నిలిచింది. ఇక భారత్ స్టార్ షూటర్, పారిస్ ఒలింపిక్స్‌లో డబుల్ మెడలిస్ట్ మనూ భాకర్ నిరాశపరచింది.
మనూ 574 పాయింట్లు స్కోరు చేసి 13వ స్థానంతో సంతృప్తి పడి ఫైనల్‌కు అర్హత సాధించడంలో విఫలమైంది. భారత్‌కే చెందిన మరో షూటర్ సయం 572 పాయింట్లతో 17వ స్థానంలో నిలిచింది. ఆరుగురు షూటర్ల మధ్య ఎలిమినేషన్ పద్ధతిలో జరిగిన పురుషుల 25 మీటర్ల ర్యాపిడ్ ఫైర్ పిస్టల్ ఈవెంట్ ఫైనల్లో విజయ్‌వీర్ సిద్ధూ 29 పాయింట్లు స్కోరు చేసి విజేతగా నిలిచాడు. ప్రపంచ కప్ చరిత్రలో 22 ఏళ్ల విజయ్‌వీర్ వ్యక్తిగత విభాగంలో పసిడి పతకం గెలవడం ఇదే తొలిసారి. కాగా ఇటలీకి చెందిన రికియార్డో మజెట్టి 28 పాయింట్లతో రజత పతకాన్ని నెగ్గగా, చైనాకు చెందిన యాంగ్ యుహావో 23 పాయింట్లతో కాంస్య పతకం కైవసం చేసుకున్నాడు. 24 మంది షూటర్లు పోటీపడ్డ క్వాలిఫయింగ్ ఈవెంట్‌లో విజయ్‌వీర్ 579 పాయింట్లు సాధించి మూడో స్థానంలో నిలిచ ఫైనల్‌కు అర్హత సాధించాడు. కాగా భారత్‌కే చెందిన గుర్‌ప్రీత్ సింగ్ 575 పాయింట్లతో 10వ స్థానంలో, అనీశ్ 570 పాయింట్లతో 13వ స్థానంలో నిలిచారు.

# బిల్లీ జీన్ కింగ్ కప్ టోర్నీలో భారత్‌కు నిరాశ

### గెలిచి ఓడిన రష్మిక.. సహజ, అంకిత-ప్రార్థన జోడీ ఓటమి



**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక బిల్లీ జీన్ కింగ్ కప్2025 ఆసియా ఓసియానియా గ్రూప్–1 మహిళల టీమ్ టెన్నిస్ టోర్నమెంట్‌లో భాగంగా సొంతగడ్డపై భారత్‌కు శుభారంభం లభించ లేదు. పుణేలో ప్రారంభమైన ఈ టోర్నీలో భారత్ తమ తొలి లీగ్ మ్యాచ్‌లో పరాజయం పాలైంది. న్యూజిలాండ్ జట్టుతోజరిగిన తొలి మ్యాచ్‌లో భారత్ 1–2తో ఓటమిని చవిచూసింది. న్యూజిలాండ్ జట్టులో ప్రపంచ 245వ ర్యాంకర్ లులు సన్ సింగిల్స్ మ్యాచ్‌తో పాటు, డబుల్స్‌లోనూ బరిలోకి దిగి తమ జట్టును విజయతీరాలకు చేర్చింది. ఇక తొలి మ్యాచ్‌లో హైదరాబాద్ అమ్మాయి, ప్రపంచ 345వ ర్యాంకర్ భమిడిపాటి శ్రీవల్లి రష్మిక 6–1, 6–1తో న్యూజిలాండ్‌కు చెందిన ఐశిదాస్‌పై అలవోకగా గెలిచింది. దాంతో భారత్ 1–0 ఆధిక్యంలోకి వెళ్లింది. కేవలం 57 నిముషాల్లో ముగిసిన ఈ మ్యాచ్‌లో రష్మిక కేవలం రెండు గేమ్‌లు కోల్పోయింది. ఆరు ఏస్‌లు సంధించిన రష్మిక నాలుగు డబుల్ ఫాల్ట్‌లు కూడా చేసింది. తొలి సర్వ్‌లో 20 పాయింట్లు నెగ్గిన రష్మిక రెండో సర్వ్‌లో తొమ్మిది పాయింట్లు సాధించింది. తన సర్వీస్‌ను ఒక్కసారి కూడా చేజార్చుకోని రష్మిక ప్రత్యర్థి సర్వీస్‌ను ఐదుసార్లు బ్రేక్ చేసింది. రెండో మ్యాచ్‌లో గెలిస్తే భారత్ 2–0తో విజయాన్ని ఖాయం చేసుకునేది కానీ న్యూజిలాండ్ స్టార్ ప్లేయర్ లులు సన్ 6–3, 6–3తో భారత్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న హైదరాబాద్ అమ్మాయి యామలపల్లి సహజను ఓడించింది. దాంతో స్కోరు 1–1తో సమమైంది. 73 నిముషాలు పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో సహజ తన సర్వీస్‌ను మూడుసార్లు చేజార్చుకుంది. ఆరు ఏస్‌లు సంధించిన లులు సన్ రెండు డబుల్ ఫాల్ట్‌లు చేసింది. స్కోరు 1–1తో సమం కావడంతో చివరిదైన డబుల్స్ మ్యాచ్ కీలకంగా మారింది. సింగిల్స్‌లో భారత నవంబర్ వన్ అంకిత రైనా, డబుల్స్‌లో భారత్ నవంబర్ వన్ ప్రార్థన తొంబారె జత కట్టి ఈ మ్యాచ్‌లో బరిలోకి దిగారు. అయినప్పటికీ భారత్‌కు ఓటమి తప్పలేదు. 83 నిముషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో అంకిత-ప్రార్థన ద్వయం 3–6, 4–6తో లులు సన్-మోనిక్యూ బ్యారీ జోడీ చేతిలో ఓడిపోవడంతో న్యూజిలాండ్ 2–1తో విజయాన్ని అందుకుంది.


# రెపోరేటు 0.25% తగ్గించిన ఆర్‌బిఐ

## వాణిజ్యం

**ముంబై, ఏప్రిల్ 9:** గృహ రుణ వినియోగదారులకు రిజర్వ్‌బ్యాంకుఆఫ్ ఇండియా మరోమారు గుడ్‌న్యూస్‌చెప్పింది. రెపోరేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించింది. అంతేకాకుండా ఆర్‌బిఐ తన వైఖరిని సైతం ‘తటస్థం’ నుంచి ‘సర్దుబాటు’ ధోరణికి మార్చింది. దీంతో భవిష్యత్‌లో మరిన్ని కోతలు ఉండే అవకాశం ఉందని సంకేతాలు ఇచ్చింది. ఆర్‌బిఐ తాజా నిర్ణయంతో ఎన్నాళ్లగానో ఇఎంఐ భారం మోస్తున్న గృహరుణ వినియోగదారులకు మరోమారు ఊరట కలిగిందనే చెప్పాలి. ఎవరైతే ఫ్లోటింగ్ రేట్‌పై గృహ రుణాన్ని తీసుకొని ఉంటారో వారికి ఇఎంఐ తగ్గనుంది.

### తగ్గనున్న గృహ ఇఎంఐ భారం..

ముఖ్యంగా 2019 అక్టోబరు 1 తర్వాత జారీ చేసిన గృహ రుణాలన్నీ ఫ్లోటింగ్ రేటుతో జారీ అయినవే. కాబట్టి ఆ మేర బ్యాంకులు వడ్డీరేట్లను సవరిస్తాయి. పాత వినియోగదారులకే కాదు, కొత్తగా రుణాలు తీసుకునేవారు తక్కువ వడ్డీకే రుణాలు పొందొచ్చు. పైగా ఎక్కువ మొత్తం రుణం పొందేందుకు అవకాశం ఉంటుందని బ్యాంకింగ్ నిపుణులు చెబుతున్నారు. ఆర్‌బిఐ రెండు దఫాల్లో ఇప్పటి వరకు 50 బేసిస్ పాయింట్లు తగ్గించింది. దీంతో ఆ మేర ఇఎంఐ తగ్గుతుంది. ఉదాహరణకు 20యేళ్ల కాలవ్యవధికి రూ.50లక్షల రుణం తీసుకుంటే, ఇంతకుముందు 9శాతం వడ్డీ అనుకుంటే, నెలకు రూ.44,986 చెల్లించాల్సి వచ్చేది. ఆర్‌బిఐ రెండు దఫాల్లో



తీసుకున్న నిర్ణయంవల్ల ఆ మొత్తం రూ.43,391 కు తగ్గనుంది. అంటే దాదాపు నెలకు రూ.1600 వరకు ఆదా అవుతుంది. దీర్ఘకాలంలో మొత్తంగా రూ.4.70 లక్షల మేర ఆదా అవుతుంది. ఆర్‌బిఐ తాజా నిర్ణయంతో వడ్డీ రేట్లు తగ్గి గృహ విక్రయాలు పుంజుకుంటాయని రియల్ ఎస్టేట్ సమాఖ్యలు క్రెడాయ్, నరెడ్కో ఆశాభావం వ్యక్తం చేశాయి. ఆర్‌బిఐ తాజా నిర్ణయంపై హర్షాతిరేకం వ్యక్తం చేశాయి. వృద్ధికి ఊతమిచ్చేందుకు తీసుకున్న ఈ నిర్ణయం రియల్ ఎస్టేట్ రంగానికి కూడా దన్నుగా నిలుస్తుందని పేర్కొంటున్నాయి.



**ముంబై, ఏప్రిల్ 9:** దేశ బ్యాంకింగ్ నియంత్రణ సంస్థ, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్బీఐ ఎంపిసి వరుసగా రెండవసారి రెపో రేటును 0.25 శాతం తగ్గించింది. ఆ తర్వాత రెపోరేటు 6.25 శాతం నుంచి 6 శాతానికి తగ్గింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలతో ఇబ్బంది పడుతున్న సమ యంలో ఆర్‌బిఐ నుండి ఈ నిర్ణయం వచ్చింది. దీని తర్వాత ప్రపంచంలో ద్రవ్యోల్బణం, మాంద్యం పెరిగే అవకాశం పెరిగింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మాంద్యంలోకి వెళ్లే అవకాశాన్ని పరిగణనలోకి తీసుకుంటే, ఆర్‌బిఐ తీసుకున్న ఈ నిర్ణయం చాలా మెరుగైనదిగా ఉంది. ఆర్బీఐ ఎంపీసీలోని మెజారిటీ సభ్యులు 0.25 శాతం కోతను సిఫార్సు చేశారు. ఆ తర్వాత రెపో రేటును ఇంత తగ్గించాలని నిర్ణయం తీసుకున్నారు. ప్రత్యేకత ఏమిటంటే ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వరుసగా రెండోసారి ఆర్‌బిఐ పాలసీ రేటును తగ్గించారు. ఫిబ్రవరి నెలలో జరిగిన పాలసీ సమావేశంలో కూడా వడ్డీ రేట్లను 0.25 శాతం తగ్గించారు. ఈ తగ్గింపు దాదాపు 5 సంవత్సరాల తర్వాత అంటే 56 నెలల తర్వాత కనిపించింది. ఈ తగ్గింపు తర్వాత సామాన్య ప్రజలకు పెద్ద ఉపశమనం లభిస్తుందని భావిస్తు న్నారు. బ్యాంకింగ్ రంగంలో గృహ రుణాలు, కారు రుణాలు, రిటైల్ రుణాల ఖర్చు తగ్గుతుంది. దీని నుండి రియల్ రంగం ఎంతో ప్రయోజనం పొందుతారు. గత కొన్ని నెలలుగా మాంద్యం ఎదుర్కొంటున్న ఈ రంగంలో ఇళ్లకు డిమాండ్ పెరగవచ్చు. మార్చి నెల ద్రవ్యో ల్బణ గణాంకాలు వెల్లడికానప్పటికీ, ఫిబ్రవరి నెలలో దేశ ద్రవ్యోల్బ ణం 4 శాతం కంటే తక్కువగా ఉంది. గణాంకాలను పరిశీలిస్తే, దేశ రిటైల్ ద్రవ్యోల్బ ణం 3.6 శాతంగా ఉంది. ఇది 7 నెలల్లో కనిష్ట స్థాయికి చేరుకుంది. దీనికి ప్రధాన కారణం ఆహార ద్రవ్యోల్బణం తగ్గడమేనని చెబుతున్నారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఏప్రిల్ నెలలో కూడా రిటైల్ ద్రవ్యోల్బణం 4 శాతం కంటే తక్కువగా ఉండవచ్చు. రాబోయే రోజుల్లో ఈ సమస్య తప్పదు. దానికి ఒక కారణం ఉంది. ఈసారి వేడి తీవ్రంగా ఉంటుందని వాతావరణ శాఖ అంచనా.

### ట్రంప్ నిర్ణయాలతో అమెరికా సెల్ఫ్‌గోల్: రఘురామ్ రాజన్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 9:** ట్రంప్ నిర్ణయాలతో అమెరికా సెల్ఫ్‌గోల్ చేసుకొందని ప్రముఖ ఆర్థిక వేత్త, ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ అభిప్రాయ పడ్డారు. ప్రస్తుతం అమెరికాచైనా మధ్య తీవ్రస్థాయిలో జరుగుతున్న వాణిజ్యయుద్ధం భారత్‌కు మంచి అవకాశాలు సృష్టిస్తుందని పేర్కొన్నారు. అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలు తలపడి నప్పుడు వాణిజ్యంలో కొంత అస్థిరత ఉంటుందని చెప్పారు. ఈ సమయంలో భారత్ సరైన నిర్ణయాలు తీసుకొంటే లబ్ధిపొందుతుందన్నారు. ఆయన మాట్లాడుతూ, ఈ వ్యాఖ్యలు చేశారు.
ఈ సమయంలో భారత్ చురుగ్గా వ్యవహరించి పెట్టుబడులు పెరిగేలా.. ఎగుమతులకు ప్రోత్సాహం లభించేలా అమెరికాతో వాణిజ్య చర్చలు జరపాలన్నారు. ట్రంప్ నిర్ణయాలు స్వల్పకాలానికి అమెరికాకు సెల్ఫ్‌గోల్‌లా పనిచేస్తాయని రాజన్ హెచ్చరించారు. ఆ దేశంలో నిరుద్యోగిత, ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టి ఫెడ్ వడ్డీరేట్లు తగ్గించేందుకు సౌకర్యవంతంగా ఉన్న సమయంలో సొంత ఆర్థికవ్యవస్థనే ఆయన పట్టాలు తప్పిస్తున్నారన్నారు. అమెరికాకు ఎగుమతులు చేయడంపై ఆధారపడిన వియత్నాం వంటి దేశాలు ఈ నిర్ణయాలతో తీవ్రంగా ఇబ్బంది పడుతున్నాయని చెప్పారు. వీటితో పోలిస్తే భారత్‌పై టారిఫ్‌ల ప్రభావం పరిమితిగా ఉంటుందని చెప్పారు. మన జీడీపీతో పోలిస్తే ఎగుమతులు తక్కువగా ఉండటమే ఇందుకు కారణమని రాజన్ అభిప్రాయపడ్డారు. మన వృద్ధిరేటు పైనా పెద్దగా ప్రతికూల ప్రభావం ఉండదన్నారు. భారత్ ఇప్పుడు ఒక్క అమెరికాపైనే కాకుండా, టారిఫ్‌ల విధానాన్నే పూర్తిగా సరళీకరించాల్సిన సమయం ఆసన్నమైందని చెప్పారు. భారత్ ఇప్పుడు ఆర్థిక రక్షణాత్మక వైఖరి నుంచి దూరంగా జరిగి వాణిజ్య, పెట్టుబడుల వాతావరణాన్ని సంస్కరించాల్సిన అవసరం ఉందని రాజన్ అభిప్రాయపడ్డారు. తూర్పు, ఉత్తర దేశాలతోపాటు ఆర్సీఈపీ, ఆసియాన్ వంటి గ్రూపులు, చైనా, జపాన్ వంటి దేశాలతో వాణిజ్య సంబంధాలు బలోపేతం చేసుకోవాలన్నారు.



బీజింగ్‌తో న్యూఢిల్లీ వాణిజ్య లోటు ఉన్నా బ్యాలెన్స్‌గా వ్యవహరించి నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ట్రంప్ టారిఫ్‌ల దెబ్బను తప్పించుకోవడానికి చైనా నుంచి వెళ్లిపోవాలని నిర్ణయించుకొన్న కంపెనీలకు భారత్ ఓ ఆకర్షణీయమైన ప్రదేశమని రాజన్ వెల్లడించారు. మనం సరైన నిర్ణయాలు తీసుకొంటే అమెరికా తక్కువ టారిఫ్‌లు విధించిన దేశాల్లో భారత్ ఉండటం, దేశీయంగా ఉన్న బలమైన మార్కెట్ వంటి భారీగా పెట్టుబడులను తీసుకొచ్చే అవకాశం ఉంది. ఈ క్రమంలో ప్రభుత్వం పెట్టుబడులను ఆకర్షించే నిర్ణయాలు తీసుకోవడంతో పాటు పన్ను చట్టాలను మరింత సరళీకరించాలి.

### గోల్డ్ లోన్స్‌పై త్వరలో ఆర్‌బిఐ మార్గదర్శకాలు..

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 9:** బంగారం తాకట్టు పెట్టి తీసుకునే రుణాలకు సంబంధించి నిబంధనలు కఠినతరం కానున్నాయి. దీనికి సంబంధించి మార్గదర్శకాలు జారీ చేస్తామని రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ప్రకటించింది. దీంతో ముత్తూట్ ఫైనాన్స్, ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ వంటి రుణ జారీ సంస్థల షేర్లు భారీగా క్షీణించాయి. బంగారు ఆభరణాలు తాకట్టు పెట్టి రుణాలు తీసుకోవడం ఇటీవల విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో వీటిని అడ్డుకొనేందుకు ఆర్‌భిఐ చర్యలకు సిద్ధమవుతోందని కొన్ని రోజుల క్రితమే వార్తలు వచ్చాయి. దీనిపై ఆర్‌బిఐ తాజాగా స్పందించింది. వివిధ రకాల నియంత్రణ సంస్థలు అనుసరి స్తున్న మార్గదర్శకాలను సమన్వయం చేయడంతో పాటు, సాధ్యమైనంత వరకు రిస్క్ తగ్గించేందుకు త్వరలో సమగ్ర నిబంధనలతో మార్గదర్శకాలు జారీ చేస్తామని పేర్కొంది. ఎంపిసి సమావేశ వివరాల వెల్లడి సందర్భంగా ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా ఈ వ్యాఖ్యలు చేశారు. ఆర్‌బిఐ ప్రకటనతో ముత్తూట్ ఫైనాన్స్ షేర్లు 10శాతం మేర పతనమయ్యాయి. బిఎస్ఇలో ఆ కంపెనీ షేర్లు రూ.2063కు చేరాయి. ఐఐఎఫ్ఎల్ షేర్లు కూడా 8శాతం మేర క్షీణించాయి. మణప్పురం షేర్లు 3శాతం, చోళమండలం షేర్లు 4.7శాతం మేర పడ్డాయి.






Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.